సాక్షి 24|7

కృష్ణాజిల్లా

శనివారం 19-8-2017

- దుర్గగుడి ఉద్యోగాల భర్తీ కేసులో మరో కోణం
- సూత్రధారులకు రక్షణగా అధికార పార్టీ కీలక నేత
- నిందితులపై చర్యలకు పోలీసుల వెనకడుగు



కేసు.. తుస్సు!

దుర్గగుడిలో పర్మనెంట్ ఉద్యోగాల భర్తీ పేరిట జరిగిన అక్రమాలకు సంబంధించిన కేసు కొత్త మలుపు తిరిగింది. ఈ వ్యవహారంలో సూత్రధారులైన ఆలయ ఉన్నతాధికారులకు అధికార పార్టీకి చెందిన జిల్లా కీలక నేత అభయహస్తం అందించారు. అంతే ఆధారాలతో ఉన్నతాధికారుల బాగోతం బయటపడినా వారిపై చర్యలకు పోలీసులు వెనకాడుతున్నారు. ఇదే అదనుగా కేసును తుస్సు మనిపించేందుకు పోలీసులపై ఆలయ అధికారులు ఎదురు దాడికి దిగుతున్నారు.

13లో

అభయమేదమ్మా... | సెంటర్‌స్ప్రెడ్‌లో..



జయ జానకి నాయక..

వైభవంగా వేడుక

- 'జయ జానకి నాయక' సినిమా విజయోత్సవం శుక్రవారం సాయంత్రం హంసలదీవి సాగరతీరంలో అభిమానుల కేరింతల మధ్య వైభవంగా జరిగింది. హీరో బెల్లకొండ సాయిశ్రీనివాస్, హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్, నటుడు జగపతిబాబు, దర్శకుడు బోయపాటి శ్రీను ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

- సెంటర్‌స్ప్రెడ్‌లో..

'బార్' పంతం.. మహిళ జాగృతం!

- ఓ మహిళా ప్రజాప్రతినిధి తన పేరుతో ఇళ్ల మధ్య బార్ ఏర్పాటుకు ఉపక్రమించారు. స్థానిక దళిత మహిళలు ఏకమై బార్ వద్దంటూ 48 రోజులుగా ఆందోళనచేస్తున్నారు. దీంతో అధికార పార్టీనేతలకు పంతం పెరిగింది. బార్ కొనసాగించేందుకు పలు రకాలుగా ప్రయత్నిస్తున్నారు.

9లో

అదనంగా భూసేకరణకు సన్నాహాలు..

- గన్నవరం విమానాశ్రయం విస్తరణలో భాగంగా రైతుల నుంచి మరో 200 ఎకరాల భూములను సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. అల్లాపురం, దావాజిగూడెం, బుద్ధవరం గ్రామాల మధ్య భూ సేకరణకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.

16లో



దళితులను కించపరిస్తే

ఉప్పెనలా ఉద్యమిస్తాం



కైకలూరులో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



కలిదిండిలో నారాయణరెడ్డి వ్యాఖ్యలకు నిరసనగా అంబేడ్కర్ విగ్రహానికి దళితులు నివాళి



అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

- మంత్రి ఆదినారాయణరెడ్డి వ్యాఖ్యలపై దళితులు ఆగ్రహం
- మంత్రినిబర్తరఫ్‌చేసి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్
- అంబేడ్కర్ విగ్రహాలకు క్షీరాభిషేకాలు

కై కలూరు : దళిత జాతిని అవమానిస్తూ మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలపై శుక్రవారం కైకలూరు నియోజకవర్గంలో దళితులు భగ్గుమన్నారు. దళితులను కించపరిస్తే ఉప్పెనలా ఉద్యమిస్తామని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రధాన కేంద్రమైన కైకలూరులోని తాలూకా సెంటర్ వద్ద వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేరుగు విక్టర్ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం విక్టర్ మాట్లాడుతూ టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులకు అడుగడుగునా అవమానాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. నారాయణరెడ్డిని భర్తరఫ్ చేసి, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సాధు కొండయ్య మాట్లాడుతూ దళితులను దగా చేస్తున్న నాయకులను ప్రోత్సహిస్తున్న సీఎం చంద్రబాబును దళిత, గిరిజన, బలహీన వర్గాల ప్రజలు వ్యతిరేకించాలన్నారు. జిల్లా సేవాదళ్ కార్యదర్శి సోమల శ్యామ్‌సుందర్ మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ తరపున గెలిచి, టీడీపీలో చేరిన మంత్రి నారాయణరెడ్డికి ఆ పదవిలో కొనసాగే అర్హత లేదని విమర్శించారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి దండే రవిప్రకాష్, నాయకులు ఈదా పండుబాబు, కోనాల జయరాజు, పిల్లనగ్రోవి రఫయేలు, మద్దా ఏసురత్నం, వరిగంజి రాజారత్నం, ఎరిచర్ల శేఖర్ బాబు, మేరుగు తంబిరాజు, అందుగుల శేషగిరి రావు కొరపాటి పరుశు రాముడు పాల్గొన్నారు.

దళిత సత్తా ఏంటో చూపిస్తాం..

మంత్రి నారాయణరెడ్డికి దళిత సత్తా ఏంటో చూపిస్తామని కలిదిండి మండల వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు శావా రాజ్‌కుమార్ (దాసు) అన్నారు. ఆయన ఆధ్వర్యంలో కలిదిండి సెంటర్‌లో అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం క్షీరాభిషేకం జరిగింది. దళితులను అవమానించి ఆదినారాయణరెడ్డిని మంత్రి పదవి నుంచి భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర పార్టీ యూత్ నాయకుడు అబ్రహం లింకన్ మాట్లాడుతూ చంద్రబాబు పాలనలో దళితులకు ఎటువంటి గౌరవముందో ఈ సంఘటన రుజువు చేస్తోందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు నీలపాల వెంకటేశ్వరరావు, నాయకులు పంతగాని విజయ్‌బాబు, కందుల వెంకటేశ్వరరావు, యాళ్ల జీవరత్నం, యలవర్తి శ్రీనివాసరావు, నేతల మెకాయేలు, బొడ్డు దావీదు పాల్గొన్నారు.

టీడీపీకి ఎస్సీల చేతిలో పరాభవం తప్పదు

ముదినేపల్లి రూరల్ : టీడీపీ నేతలు, మంత్రులకు భవిష్యత్‌లో ఎస్సీల చేతిలో రాజకీయ పరాభవం తప్పదని వైఎస్సార్ సీపీ ఎస్సీ నేతలు హెచ్చరించారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డి ఎస్సీలను కించపరుస్తూ ఇటీవల చేసిన వ్యాఖ్యలకు నిరసనగా స్థానిక బస్టాండ్ ఎదురుగా అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం క్షీరాభిషేకం చేశారు. పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నిమ్మగడ్డ భిక్షాలు మాట్లాడుతూ ఎస్సీలపై సాక్షాత్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేయడంతో మంత్రులు, నేతలు అదే బాటన నడుస్తున్నారని విమర్శించారు. రాష్ట్ర చరిత్రలో మాయని మచ్చగా మిగిలిన కారంచేడు ఘటనకు కారణమైన టీడీపీని తదుపరి ఎన్నికల్లో ఎస్సీలు శంకరగిరి మాన్యాలు పట్టించారని గుర్తుచేశారు. ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో చరిత్ర పునరావృతం అవుతుందని పేర్కొన్నారు. అనుచిత వ్యాఖ్యలకు మంత్రి ఆదినారాయణరెడ్డి బహిరంగ క్షమాపణ చెప్పాలని, లేకుంటే రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీల నిరసనోద్యమాలు వెల్లువెత్తుతాయని హెచ్చరించారు. పార్టీ కార్మిక విభాగం జిల్లా కార్యదర్శి దాసరి శ్రీనివాసరావు, చేవూరు సర్పంచి బల్లవరపు హరిబాబు, నేతలు గొరుముచ్చు సామియేలు,నేతల రాజేష్,సాలెం అబ్రహం, అబ్దుల్ జానీ పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో పీఆర్‌టీయూ కీలకపాత్ర

రాష్ట్ర అధ్యక్షులు కమలాకరరావు



సభ్యత్వ రశీదు అందిస్తున్న కమలాకరరావు, నాయకులు

కోరుకొల్లు (కైకలూరు) : ఉపాధ్యాయుల న్యాయమైన కోర్కెల పరిష్కారానికి పీఆర్‌టీయూ అత్యంత కీలకంగా వ్యవహరిస్తోందని సంఘ రాష్ట్ర అధ్యక్షుడు మత్తి కమలాకరరావు అన్నారు. కలిదిండి మండలం సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ.ఎస్.ఎన్.బెనర్జీ, రామారావు ఆధ్వర్యంలో సంఘ సభత్వ నమోదుల కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా పదో తరగతి ఫలితాల్లో మంచి గ్రేడ్లు సాధించి హైస్కూల్ హెచ్‌ఎంలను ఘనంగా సత్కరించారు. అనంతరం కమలాకరరావు మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు రూల్స్ సాధించడం వల్ల ఉపాధ్యాయులు ఎంఈవో, డైట్ లెక్చరర్లు, డీఈవోలుగా పదోన్నతలు పొందే అవకాశం కలిగిందన్నారు. సంఘ అభివృద్ధికి అందరూ కృషి చేయాలని కోరారు. పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు డి.శ్రీను, సంఘ రాష్ట్ర కౌన్సిలర్ జి.రామాంజనేయులు, మండల గౌరవాధ్యక్షుడు డి.వి.నాగేశ్వరరావు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మా భూముల్లో పర్యాటక కేంద్రం వద్దు

కలెక్టర్‌కు రాళ్లకుంట దళితుల వినతి



వివరాలు వెల్లడిస్తున్న నల్లకుంట పేదలు

విజయవాడ రూరల్ (మైలవరం) : రాళ్లకుంట భూముల్లో పర్యాటక కేంద్రం ఏర్పాటు ఆలోచన విరమించుకోవాలని గొల్లపూడి శివారు నలకుంటలోని దళిత కుటుంబాలు జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశాయి. శుక్రవారం నల్లకుంట గ్రామానికి చెందిన దళితులు విలేకరులతో మాట్లాడారు. 1952వ సంవత్సరంలో అప్పటి ప్రభుత్వం రాళ్లకుంటలోని 6ఎకరాల 35 సెంట్ల భూములను పేదలు సాగు చేసుకొని ఫలసాయం అనుభవించే పద్ధతిలో అప్పగించిందన్నారు. ఆది ఆంధ్ర ఫీల్డ్ లేబర్ కోఆపరేటీవ్ సొసైటీ పేర 1992లో రిజిస్టర్ చేసి అనుభవిస్తున్నామని అన్నారు. ఆ భూమిని ఇళ్ల స్థలాలుగా ఇవ్వాలని ప్రస్తుత రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరావు సిఫార్సుతో నాలుగేళ్ల కిందట రెవెన్యూ అధికారులను కలిశామన్నారు. ఆయన తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని, అనుభవదారుల పేర్లను రెవెన్యూ రికార్డుల్లో నమోదు చేయాలని అధికారులకు సూచించారని పేర్కొన్నారు. ఈ పరిస్థితుల్లో కొందరు అధికార పార్టీ నాయకులు రాళ్లకుంటలోని పేదల భూములను పర్యాటక కేంద్రానికి బదలాయించాలనే కుటిల ప్రయత్నం చేసి అధికారులకు తప్పుడు సమాచారం ఇచ్చారని వారు ఆరోపించారు.

కొంతమందికే కోడిగుడ్డు

మోపిదేవి (అవనిగడ్డ) : పౌష్టికాహారం పేరుతో విద్యార్థులకు వారానికి మూడు రోజులు అందించాల్సిన కోడిగుడ్లు కాంట్రాక్టర్ దయాదాక్షిణ్యంపైనే ఆధారపడాల్సి వస్తోందని విద్యార్థులు విచారం వ్యక్తంచేశారు. మధ్యాహ్న భోజనం సమయంలో వారానికి మూడు రోజులు సోమ, బుధ, శుక్రవారాల్లో కోడి గుడ్డు అందివ్వాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఆగస్టు ఒకటి నుంచి అమలు చేస్తుండగా మండలంలో ప్రభుత్వ ఆదేశాలు అమలవడం లేదని విద్యార్థులు వాపోయారు. మండల పరిధిలో 43 పాఠశాలల్లో 3,138 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. కాంట్రాక్టర్ శ్రీకాకుళం జిల్లా వాసి కావడంతో కృష్ణాజిల్లాకు సబ్ కాంట్రాక్టర్ ద్వారా కోడిగుడ్లు సరఫరా చేస్తున్నట్లు తెలిసింది. ఈ సబ్ కాంట్రాక్టర్ కోడిగుడ్లు సరఫరా సక్రమంగా చేయలేకపోవడంతో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా గుడ్లు అందించడం లేదని ఆరోపిస్తున్నారు. కొంతమంది విద్యార్థులకు గుడ్లువేసి మరికొంతమందికి ఇవ్వకపోవడంతో వారు అవమానంగా ఫీలవుతూ కొన్ని పాఠశాలల్లో వాదనకు దిగుతున్నారని తెలిసింది. ఈ విషయమై ఎంఈవో రాజకుమార్‌ను వివరణ కోరగా సరఫరాలో అంతరాయం ఏర్పడటం వల్ల ఈ వారంలో సరిపడినంత గుడ్లు అందించలేకపోయామని, వచ్చే వారం నుంచి ప్రభుత్వం ఆదేశించిన విధంగా గుడ్లు సరఫరా చేస్తామని తెలిపినట్లు ఆయన వివరించారు.

సమాజానికి మార్గదర్శకులుగా ఎదగండి : ఎస్పీ

అవనిగడ్డ : త్వరలో ఉపాధ్యాయులుగా మారనున్న మీరంతా ఉత్తమ భావిభారత పౌరులను తీర్చిదిద్దడం ద్వారా సమాజానికి మార్గదర్శకులుగా ఎదగాలని జిల్లా ఎస్పీ సర్వశ్రేష్ట త్రిపాఠి పేర్కొన్నారు. స్థానిక ప్రగతి కోచింగ్ సెంటర్‌లో శుక్రవారం డీఎస్సీ అభ్యర్థులకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రతీ వ్యక్తి శక్తివంతుడేనని, కష్టపడే విధానం, తనలోని శక్తియుక్తులను ఉపయోగించుకునే విధానం వల్లలే విజయవంతులవుతున్నారని చెప్పారు. సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో గౌరవప్రదమైనదని, రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఇక్కడ శిక్షణ పొందుతున్న 5వేల మంది ఉపాధ్యాయ పోస్టులు సాధించేలా కష్టపడాలన్నారు. మొక్కుబడిగా కాకుండా క్రమశిక్షణతో కష్టపడి చదివితే విజయాన్ని అందుకోవచ్చన్నారు. ముందు మీ నుంచే మార్పు రావాలని, తరువాత సమాజాన్ని మార్చాలని మహాత్మా గాంధీ చెప్పిన మాటను ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. సౌకర్యాల కోసం పోవద్దని, కలలను సాకారం చేసుకోవడానికి కష్టపడాలన్నారు. చెడుమార్గంలో వెళ్లొద్దని, సమాజానికి కీడుచేసే ఏ తప్పు చేసినా తెలుసుకునే టెక్నాలజీ వచ్చేసిందని చెప్పారు. సమాజానికి కీడుచేసే పనులు చేపడితే వారి జీవితం అక్కడితో ముగిసినట్టేనని చెప్పారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలని, ఎన్నో ఆశలు పెట్టుకున్న మీ తల్లిదండ్రుల నమ్మకాన్ని మీరు చేసే చిన్నపొరపాటు ద్వారా వమ్ము చేయవద్దని చెప్పారు.



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న ఎస్పీ

సీసీ కెమేరాలను ప్రారంభించిన ఎస్పీ

ప్రగతి విద్యా సంస్థల సౌజన్యంలో అవనిగడ్డ పట్టణంలో పలుచోట్ల ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను ఎస్పీ త్రిపాఠి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజానికి చెడుచేసేవారిపై ఈ కెమెరాలు ఎప్పుడూ నిఘా పెడతాయని, నేరం చేసిన వారు వీటి నుంచి తప్పించుకోలేరన్నారు. ప్రధాన కూడలితో పాటు ప్రగతిలో మొత్తం 40 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు. తొలుత ప్రసంగించిన డీఎస్పీ ఖాదర్‌బాషా, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ డీఎస్పీ హరిరాజేంద్రబాబు రోడ్డు ప్రమాదాల వల్ల తీసుకోవాల్సి జాగ్రత్తలు, అనర్థాలను వివరించారు. ప్రగతి విద్యాసంస్థల వ్యవస్థాపకులు సనకా పూర్ణచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీఐ ఎంవీవీఎస్ఎన్ మూర్తి పాల్గొన్నారు.



ముచ్చింతాల వద్ద నడివాగు ఉధృతి



ముచ్చింతాల వద్ద నీటమునిగిన పంట పొలాలు

కుండపోత

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు..

నీట మునిగిన పొలాలు



నీట మునిగిన పత్తి పొలాలు



అనిగండ్లపాడు వద్ద ఉధృతంగా ప్రవహిస్తున్న దూళ్లవాగు

పెనుగంచిప్రోలు: బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు కుండ పోత వర్షం కురిసింది. దీంతో మండలంలో పలువాగులు పోటెత్తాయి. ముచ్చింతాల వద్ద నడివాగు చప్టాపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. వాగు పొంగడంతో చుట్టూ ఉన్న పంట పొలాలు నీట మునిగాయి. ఎస్సీల శ్మశానవాటిక మొత్తం వర్షపు నీటితో నిండిపోయింది. అనిగండ్లపాడు వద్ద దూళ్లవాగు, గండివాగు, లింగగూడెం వద్ద గండి వాగుకు భారీగా వరద నీరు వచ్చి చేరింది. వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. పత్తి, మిర్చి పొలాల్లో వర్షపు నీరు భారీగా చేరింది. ఈవర్షం పంటలకు చాలా మేలు చేస్తుందని రైతులు అంటున్నారు. చెరువుల్లోకి కొద్దిగా వర్షపు నీరు వచ్చి చేరింది. ఉదయం ఆగకుండా రెండు గంటల పాటు కురిసిన భారీ వర్షానికి రోడ్లు మొత్తం జలమయమయ్యాయి. పెనుగంచిప్రోలు పోలీస్‌స్టేషన్ వద్ద పసుమర్తి చంద్రకాంతం ఇంటి గోడ కూలింది. ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

కాలువలో పడి యువకుడి మృతి



కోనేరుసెంటర్ (మచిలీపట్నం) : ప్రమాదవశాత్తు కాలువలో పడి ఓ యువకుడు మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న బందరు రూరల్ పోలీసులు సంఘట నాస్థలానికి చేరుకుని మృతుడి వివరాలు సేకరించారు. ఎస్ఐ శ్రీనివాస్ కథనం మేరకు.. గూడురు మండలం గంగ్రం గ్రామానికి చెందిన కోన నారాయణరావు(24) ద్విచక్ర వాహనాల సీట్లు కుడుతుంటారు. గురువారం మధ్యాహ్నం బైక్‌పై మచిలీపట్నం వచ్చారు. రాత్రి ఇంటికి చేరలేదు. ఇంటి నుంచి వెళ్లిన నారాయణరావు మరుసటి రోజు తిరిగి రావడం సాధారణం కావడంతో కుటుంబసభ్యులు ఆరా తీయలేదు. అయితే నారాయణరావు మృతదేహం శుక్రవారం ఉదయం చిట్టిపాలెం వంతెన సమీపంలోని కాలువలో బయటపడింది. పెడనకు చెందిన కొంత మంది నారాయణరావు మృతదేహాన్ని గుర్తుపట్టి విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపారు. కుటుంబసభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని బందరు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కుటుంబసభ్యుల నుంచి వివరాలు తీసుకుని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని బందరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. మృతుడి సోదరుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. నారాయణరావు ప్రమాదవశాత్తు కాలువలో పడి చనిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు.

ముగ్గురు సారా విక్రేతలు అరెస్టు

విస్సన్నపేట (తిరువూరు) : ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ విస్సన్నపేట శాఖ పరిధిలో గురువారం రాత్రి నిర్వహించిన దాడుల్లో ముగ్గురు సారా విక్రేతలను అరెస్టు చేసి, వారి నుంచి 32 లీటర్లు సారా స్వాధీనం చేసుకున్నామని ఎక్సైజ్ సీఐ సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. మండలంలోని నరసాపురం గ్రామానికి చెందిన కఠారి భూపతమ్మ వద్ద 2 లీటర్లు, చాట్రాయి మండలం మర్లపాలెం గ్రామంలో గుర్రం వీరవెంకటేశ్వరరావు వద్ద 25 లీటర్లు, తాటిశెట్టి మారేశ్వరరావు వద్ద 5 లీటర్ల చొప్పున స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నిందితులను రిమాండ్‌కు పంపినట్లు పేర్కొన్నారు.

ఆయిల్ మిల్లులో సీజ్ చేసిన పామాయిల్ శాంపిళ్ల సేకరణ



స్టాక్ రిజిస్టర్లను పరిశీలించి వివరాలు నమోదు చేసుకుంటున్న అధికారులు

నందిగామ :

స్థానిక పాత బైపాస్ రోడ్డులోని ఆర్టీఏ కార్యాలయం వెనుక ఉన్న శ్రీనివాస డాల్ అండ్ గ్రౌండ్ నట్ ఆయిల్ మిల్లులోని దాదాపు రూ.1.50 లక్షల విలువచేసే 2,500 కిలోల పామాయిల్‌ను ఫుడ్ కంట్రోల్ అధికారులు సీజ్ చేశారు. నాణ్యత పరిశీలన నిమిత్తం శాంపిళ్లను సేకరించారు. ఈ నెల 10న స్థానిక తహసీల్దార్ ఆయిల్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆ సమయంలో అక్కడ నెలకొన్న అపరిశుభ్ర వాతావరణాన్ని గమనించి క్యాన్లు మురికిగా ఉండటాన్ని గుర్తించారు. నాణ్యత విషయంలోనూ అనుమానంతో 150 డబ్బాల పామాయిల్‌ను సీజ్ చేసి ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు బృందం శుక్రవారం ఆయిల్ మిల్లులో తనిఖీలు చేపట్టారు. తహసీల్దార్ సీజ్ చేసిన డబ్బాల నుంచి శాంపిళ్లు సేకరించి సీజ్‌ను కొనసాగించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. డెప్యూటీ తహసీల్దార్ అబ్దుల్ దరియా, పలువురు ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

కంకిపాడు మార్కెట్ యార్డులో ఏర్పాటుకు డిమాండ్

అందుబాటులో లేని మినుము కొనుగోలు కేంద్రం

కంకిపాడు : మినుము కొనుగోలు కేంద్రం అందుబాటులో లేక రైతులు అవస్థలు పడుతున్నారు. పామర్రులోని కొనుగోలు కేంద్రానికి మినిమును తరలించటంలో రవాణా చార్జీల భారం అధికమవుతుందని రైతులు వాపోతున్నారు. కంకిపాడు మార్కెట్ యార్డు కార్యాలయంలో మినుము కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేస్తే తమకు ప్రయోజనకరంగా ఉంటుందని రైతులు అభిప్రాయపడుతున్నారు. మినుము కొనుగోళ్లకు గానూ ప్రభుత్వం పామర్రు మార్కెట్‌యార్డులో కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసింది. నిబంధనలకు లోబడి ప్రభుత్వం మినుము రైతుల నుంచి కొనుగోలు చేస్తుంది.



కంకిపాడు మార్కెట్‌యార్డు కార్యాలయం

రవాణా చార్జీల భారం

తమ వద్ద ఉన్న మినుము పంటను పామర్రు కొనుగోలు కేంద్రానికి తరలించి విక్రయించటానికి రైతులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. రవాణా చార్జీల భారం అధికమవుతుందని కంకిపాడు పరిసర గ్రామాల ప్రజలు వాపోతున్నారు. 10 క్వింటాళ్ల మినుములు (50 కిలోలు మూటలు 20) కాటా వేసి, వ్యానులో పామర్రు తరలించేందుకు, ఎగుమతి, దిగుమతి చార్జీలు రూ 4500 నుంచి రూ 5 వేలు వరకూ ఖర్చులు అవుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. పామర్రు కొనుగోలు కేంద్రానికి పంటను తీసుకెళ్లటం అంటేనే రవాణా ఖర్చులకు భయపడాల్సి వస్తుందని వాపోతున్నారు. ఈ ఖర్చులు కేవలం కంకిపాడు పరిసర గ్రామాలకు చెందిన రైతులకు చెందినది మాత్రమే. అదే పశ్చిమకృష్ణా, గన్నవరం, బాపులపాడు ప్రాంతాలకు చెందిన రైతాంగానికి అయితే ఈ వ్యయం మరింత అధికం అవుతుంది.

కంకిపాడు మార్కెట్‌యార్డు అనుకూలం

మినుము కొనుగోలుకేంద్రం ఏర్పాటుకు కంకిపాడు మార్కెట్‌యార్డు కూడా అనుకూలమే. ఏటా యార్డులో ధాన్యం కొనుగోలు కేంద్రం, ఇటీవల ప్రతిష్టాత్మకంగా పసుపు కొనుగోలు కేంద్రం కూడా నిర్వహించారు. ప్రత్యేకంగా షెడ్లు, ఇక్కడి పరిసరాల్లో ముఠా కార్మికులు, కూలీలు అందుబాటులో ఉంటారు. ఎగుమతి, దిగుమతి, మినుములను శుభ్రం చేసేందుకు సమస్య ఉండదు. యార్డు ప్రాంగణం సువిశాలంగా ఉండటంతో రైతులు తాము తీసుకొచ్చిన పంటను కాటాలు వేసుకుని కొనుగోలు కేంద్రంలో విక్రయించుకునేందుకు సదుపాయంగా ఉంటుంది. దీనికితోడు మినుము ఎక్కువగా పండే కంకిపాడు, తోట్లవల్లూరు, ఉయ్యూరు, ఉంగుటూరు, గన్నవరం, పరిసర ప్రాంతాల రైతులు యార్డుకు చేరుకోవటానికి రహదారి మార్గం ఉంది. రైతులు స్థానికంగా కొనుగోలు కేంద్రం ఏర్పాటుచేస్తే రవాణా భారం తగ్గుతుందని, వసతులు ఉంటాయని భావిస్తున్నారు.

రవాణా చార్జీలు భరించలేం



మాది గొడవర్రు. మా ఊరు నుంచి 10 క్వింటాలు పామర్రు తీసుకెళ్లటానికి రూ 5 వేలు వరకూ ఖర్చు అవుతుంది. ఆ ఖర్చులు కంటే ఇక్కడే వ్యాపారులకు అమ్ముకోవటం నయం అనిపిస్తుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాల మాదిరిగా మినుము కేంద్రాలను కూడా అందుబాటులో ఉంచితే రైతులకు ఉపయోగంగా ఉంటుంది.

యలమంచిలి నాగేశ్వరరావు,
రైతు, గొడవర్రు

కంకిపాడు సౌకర్యంగా ఉంటుంది



కంకిపాడు మార్కెట్ యార్డులో అన్ని రకాల సౌకర్యాలు ఉన్నాయి. పంటను కాటా వేసుకోవటానికి అనువైన స్థలం ఉంది. కూలీలు, ముఠా సమస్య ఉండదు. రైతాంగానికి అందుబాటులో ఉంటుంది. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలి.

ఆళ్ల శ్రీనివాసరెడ్డి, రైతు,
చలివేంద్రపాలెం

రిపోర్టర్ల ఫోన్ నెంబర్లు : కైకలూరు : జి.శ్యామలరాజు - 9010855504 ;
ముదినేపల్లి రూరల్ : జి. రామ్మోహనరావు -9705580373 ; మండవల్లి : బీవీ వీరాంజనేయులు - 9010855536



మీ కోసం

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ పేరు	బుకింగ్ తేదీ	సరఫరా తేదీ
సారథి	18-08-17	23-08-17
శ్రీనివాస	18-08-17	23-08-17
కనకదుర్గ	18-08-17	23-08-17
శ్రీవాణి	18-08-17	23-08-17
శ్రీనివాసా (ముదినేపల్లి)	18-08-17	23-08-17
శివశివాణి	18-08-17	23-08-17

ఈ రోజు


విద్యుత్ బిల్లుల వసూలు

ముదినేపల్లి రూరల్ : మండలంలోని శ్రీహరిపురంలో ఉదయం 9గంటలనుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ మన్సూర్ తెలిపారు.
కైకలూరు : మండలంలోని కొల్లేటికోట, పందిరిపల్లిగూడెం, గోపవరం గ్రామాల్లో ఉదయం నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ శ్రీనివాసరావు చెప్పారు.
మండవల్లి: మండలంలోని లింగాల పంచాయతీ కార్యాలయం వద్ద ఉదయం తొమ్మిదిగంటల నుంచి విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చని బిల్ కలెక్టర్ ఎస్.వి. సురేష్ తెలిపారు.

వీఐపీ డైరీ

ముదినేపల్లి రూరల్ : ఎంపీడీవో కె.మణికుమార్ కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉంటారు. తహసీల్దార్ ఎం.సూర్యారావు గురజ,చినపాలపర్రు గ్రామాల్లో జరిగే రెవెన్యూ గ్రామసభల్లో పాల్గొంటారు.
మండవల్లి: తహసీల్దార్ పి. మధుసూదనరావు, ఎంపీడీవో వి.పూర్ణచంద్రరావు కార్యాలయాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటారు.
కైకలూరు : ఎమ్మెల్యే, రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ కైకలూరు నియోజకవర్గంలో జరుగనున్న వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు.

వెండితెర తెలుగు/హిందీ



కైకలూరు :
వెంకటరమణ : ఆనందోబ్రహ్మ
విజయలక్ష్మి : జయజానకి నాయక
మాగంటి : ఓ రాజు ఓ మంత్రి
ముదినేపల్లి:
పూర్ణిమా థియేటర్ : లై

'పల్లెనిద్ర' ఫలితమిచ్చేనా?

- గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన
- సంక్షేమ పథకాల అమలుపై సమీక్ష
- గ్రామాల అభివృద్ధికి సలహాలు,సూచనలు
- గతంలో అర్ధంతరంగా ఆపేసిన వైనం

ముదినేపల్లి రూరల్ : అధికార యంత్రాంగం పల్లెబాట పట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.దీంతో కలెక్టర్ అన్ని స్థాయిల్లోని అధికారులు పల్లెల్లో పర్యటించి వారంలో ఒకరోజు ఏదో ఒక గ్రామంలో నిద్ర చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు నియోజకవర్గంలో పల్లెనిద్రకు అధికారులు గురువారం శ్రీకారం చుట్టారు.పల్లెల్లో పేదల సంక్షేమాన్ని కాంక్షిస్తూ ప్రభుత్వం అందించే పథకాలు సక్రమంగా అమలు జరుగుతున్నదీ,లేనిదీ స్వయంగా తెలుసుకునేందుకు కార్యక్రమం ఉపయోగపడుతుందని భావిస్తున్నారు.

అభివృద్ధికి సూచనలు

గ్రామాల్లో పర్యటించే అధికారులు పథకాల అమలు తీరు క్షుణ్ణంగా పరిశీలించి అభివృద్ధికి సూచనలు, సలహాలు ఇవ్వాల్సి ఉంది. పల్లెనిద్రలో భాగంగా ప్రజలతో సమావేశాలు నిర్వహిస్తూ మమేకం కావాలి. సామాజిక పింఛనుదారులు, తెల్ల రేషన్ కార్డుదారులు, డ్వాక్రాగ్రూపులు, ఉపాధిహామీ పథకం కూలీలతో సమావేశాలు నిర్వహించాలి. ప్రభుత్వ ప్రయోజనాలు పొందడంలో వీరికి ఎదురవుతున్న సమస్యలు



అధికారుల పల్లె నిద్ర

గుర్తించి పరిష్కారానికి చొరవ చూపాలి.రక్షిత నీటి పథకాలు, అంగన్‌వాడీలు, పాఠశాలల నిర్వహణ పరిశీలించి తగిన సూచనలు ఇవ్వాలి. దీనివల్ల గ్రామాభివృద్ధితో పాటు, స్థానిక అధికారుల పనితీరు మెరుగుపడే అవకాశం ఉందని భావిస్తున్నారు.

మొక్కుబడి కారాదు

ఇతర కార్యక్రమాల బాటలోనే పల్లెనిద్ర మొక్కుబడి కారాదని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. గతంలో ఇదే కార్యక్రమాన్ని 2012లో అమలు చేసి అర్ధాంతరంగా నిలిపివేసిన వైనాన్ని గుర్తుకు తెస్తున్నారు.

వాస్తవాలు తెలుస్తాయి



పల్లెనిద్రతో క్షేత్రస్థాయిలో ప్రజా సమస్యలను వాస్తవంగా తెలుసుకునే అవకాశం ఉంది.సమర్థవంతంగా పనిచేసే అధికారులకు ప్రజల్లో మంచి గుర్తింపు రావడంతో పాటు సమస్యలు సత్వరమే పరిష్కరించే అవకాశం ఉంటుంది.

-కె.విద్యాసాగర్, వ్యవసాయాధికారి

ఆర్థిక సమస్యలెలా?

పల్లె నిద్రచేసే అధికారులను ఎక్కువగా ఆర్థికపరమైన సమస్యలే చుట్టుముట్టే ప్రమాదముంది.గ్రామాల్లో రక్షితనీటి సరఫరా పథకాలు ప్రజలకు పరిశుభ్రమైన తాగునీరందించలేక పోతున్నాయి.వీటిని గాడిలో పెట్టేందుకు భారీ ఎత్తున నిధులు కావాలి.అధికారపార్టీ నేతల వైఖరివల్ల ప్రతిపక్ష పార్టీలకు చెందిన అర్హులైన వారికి సామాజిక పింఛన్లు రావడం లేదు. పల్లెనిద్రలో అధికారుల ముంగిట మొరపెట్టుకునే అవకాశాలున్నాయి. పలు పాఠశాలలు, అంగన్ వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు, భవనాలు లేవు. ఈసమస్యలు గుర్తించినా పరిష్కరించేందుకు నిధులు కావాలి.ఇలాంటి సమస్యలు పరిష్కరించకుండా తిరిగి పల్లెనిద్ర చేయడం అధికారులకు కత్తిమీద సాములాంటిదే.

రుణాలు పారదర్శకంగా ఇవ్వాలి

మండవల్లి : వివిధ కార్పొరేషన్ల ద్వారా లబ్ధిదారులకు రుణాలు ఇచ్చే బ్యాంకర్లు పారదర్శకంగా వ్యవహరించాలని ఎంపీపీ సాకా జసింత సూచించారు. మండలంలోని ఎంపీడీవో కార్యాలయంలో రుణాలకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండవల్లి ఇండియన్ బ్యాంక్ మేనేజర్, లింగాల, పుట్లచెరువు, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్లు కిషోర్ పట్నాయక్, జయరాం, సతీష్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. ఎంపీడీవో వి.పూర్ణచంద్రరావు పరిస్థితిని సమీక్షించారు. 460 మంది ఇంటర్వ్యూలకు హాజరయినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈవోపీఆర్డీ ఎస్.ఎస్. నగేష్, సెలక్షన్ కమిటీ సభ్యులు ముళ్ళపూడి సత్తిబాబు, ఉచ్చుల నిర్మల, జాజుల సూర్యకుమారి, చింతాడ శ్రీనివాసరావు, కోఆప్షన్ సభ్యుడు షేక్ఇస్మాయిల్ పాల్గొన్నారు. ఉనికిలి ఎస్‌బీఐ, కైకలూరు, రుద్రపాక కేడీసీసీ బ్యాంకులు, కైకలూరు ఆంధ్రబ్యాంక్ పరిధిలో లబ్ధిదారులకు శనివారం ఉదయం 10 గంటలకు ఇంటర్వ్యూలు జరుగుతాయని ఎంపీడీవో తెలిపారు.



ఇంటర్వ్యూల్లో పాల్గొన్న ఎంపీపీ జసింత,అధికారులు

సమస్యల పరిష్కారానికే సదస్సులు



ముదినేపల్లిరూరల్ : భూసమస్యల పరిష్కారానికే రెవెన్యూ గ్రామసభలు నిర్వహిస్తున్నామని తహసీల్దార్ ఎం.సూర్యారావు అన్నారు. రైతు సేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెనుమల్లి, సంకర్షణపురం గ్రామాల్లో రెవెన్యూ సభలు శుక్రవారం జరిగాయి.ఒకే సర్వే నంబర్లో పలువురు రైతులకు భూములుంటే వీటికి సబ్ డివిజన్లు చేయించుకునేందుకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.పలు సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రైతుల నుంచి వచ్చిన అర్జీలు సభల్లో స్వీకరించారు. సర్పంచులు పంతగాని నాగేశ్వరరావు, సంకుల హైమావతి, ఆర్ఐ రాజశేఖర్, వీఆర్వోలు, సిబ్బంది సభల్లో పాల్గొన్నారు.

కైకలూరు జలమయం

కైకలూరు : ఉత్తర బంగాళఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం కారణంగా కురుస్తున్న వర్షాలకు కైకలూరు జలమయమయ్యింది. డ్రైయిన్లు అస్తవ్యస్తంగా మారడంతో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయింది. తాలూకా సెంటర్ నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో పెద్ద ఎత్తున నీరు నిలిచింది. అదే విధంగా ప్రభుత్వాస్పత్రి ఆవరణలో చేరిన నీటితో రోగులు ఇబ్బందులు పడ్డారు. ఆర్టీసీ బస్టాండు, హైస్కూల్ గ్రౌండ్, రైల్వేస్టేషన్ రోడ్డు, టౌన్ హాల్‌లో నీరు చేరింది. పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిపై కైకలూరులో అనేక సెంటర్లలో గుంతలు పడ్డాయి. వాటిలో నీరు చేరడంతో వాహనదారులు గమనించక ప్రమాదాలకు గురయ్యారు.



కైకలూరు జాతీయ రహదారి నుంచి రైల్వేస్టేషన్‌కు వెళ్లే దారిలో చేరిన వర్షపు నీరు

ప్రమాదంలో వృద్ధుడికి గాయాలు

మండవల్లి : రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడికి గాయాలైన ఘటన శుక్రవారం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం స్థానిక దొండ ఛార్లెస్ రోడ్డుపై వెళుతుండగా గుడివాడ వైపునకు వెళుతున్న మోటార్‌బైక్ ఢీకొంది. దీంతో తలకు బలమైన గాయాలు తగిలాయి. చికిత్స నిమిత్తం గుడివాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఎస్ఐ ఎ.మణికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక చేరడంలో ఏమైనా ఇబ్బందులున్నా మరియు సాక్షి దినపత్రికకు బదులుగా ఇతర దినపత్రికలు ఏమైనా వస్తున్న యెడల క్రింది ఫోన్ నెంబరుకు సంప్రదించగలరు.
Cell: 96424 04848
Toll Free : 1800 270 1083 (7am to 8pm)

చల్లని దీవెనలు అందించమ్మా..


కైకలూరు శ్యామలాంబ అమ్మవారి దేవస్థానం వద్ద బారులు తీరిన భక్తులు


సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో జరిగిన పూజల్లో పాల్గొన్న మహిళలు

● చివరి శుక్రవారం పోటెత్తిన భక్తులు

కైకలూరు : శ్రావణమాస చివరి శుక్రవారం నియోజకవర్గ దేవాలయాల్లో భక్తులు పోటెత్తారు. ఉదయం, సాయంత్రం భక్తులు అమ్మ దర్శనాలకు బారులు తీరారు. కై కలూరు శ్యామలాంబ అమ్మవారి దేవస్థానంలో అమ్మవారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ జంపన రామలింగరాజు, మేనేజరు శింగనపల్లి శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించారు. వర హాపట్నంకు చెందిన పువ్వుల పురుషోత్తం బృందం ఆలపించిన భజన పాటలు ఆకట్టుకున్నాయి.

శాకంబరీదేవీగా అమ్మవారు..

శాకంబరీదేవీ అలంకరణలో వాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ కన్యకా పరమేశ్వరీ ఆర్య వైశ్య సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారి దేవాలయం వద్ద ప్రత్యేక పూజలు జరిగాయి. సంఘం అధ్యక్షుడు కొలిపాకుల వెంకటేశ్వరరావు (జూనియర్), ప్రధాన కార్యదర్శి భాస్కర వెంకటేశ్వరరావు, కోశాధికారి జవ్వాజి కృష్ణ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఘనంగా శ్రావణ శుక్రవారం వేడుకలు

మండవల్లి : మండలంలోని పలు ఆలయాల్లో శ్రావణ శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసంలో ఆఖరి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో ఆలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. స్థానిక భ్రమరాంబ మల్లేశ్వరస్వామి ఆలయంలో అమ్మవారిని రాజరాజేశ్వరిదేవిగా అలంకరించారు. ఆలయ మేనేజర్ సి.హెచ్.శేషగిరి రావు, చైర్మన్ బండి రంగారావు పాల్గొన్నారు.స్థానిక కనకదుర్గాదేవి ఆలయంలో విశేష పూజలు జరిపారు. ఆలయ గౌరవ అధ్యక్షుడు మట్లపూడి నారాయణరావు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


మండవల్లిలోని మల్లేశ్వరస్వామి ఆలయంలో పూజలు

వ్రతాలకు పోటెత్తిన మహిళలు

ముదినేపల్లి రూరల్ : జిల్లాలో ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం–చేవూరుపాలెం సెంటర్లోని సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం జరిగిన సామూహిక వరలక్ష్మీ వ్రతాలకు మహిళలు పోటెత్తారు. శ్రావణమాసం చివరి శుక్రవారం కావడంతో జిల్లాలోని నలుమూలల నుంచి వచ్చిన భక్తులతో ఆలయావరణ కిటకిటలాడింది.ఆలయ అన్నదాన షెడ్డులో ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సర్వాంగ సుందరంగా అలంకరించి వేదపారాయణబ్రహ్మ కోటశివశంకర శర్మ, ప్రముఖ యాజ్ఞీకుడు గూడూరు రామకృష్ణ శర్మ ఆలయప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్ర శర్మ, అర్చకుడు రుద్రపాక బాల గంగాధర్‌తిలక్ ఆధ్వర్యంలో పూజలు చేసి వ్రతాలు నిర్వహించారు.అన్నదాన షెడ్డు వ్రతాలు చేసే మహిళలతో కిటకిటలాడిపోయింది.ఆలయ అధికారుల అంచనాకు మించి వ్రతాలకు మహిళలు ముందుకొచ్చారు. సుమారు 400మంది మహిళలు వ్రతాల్లో పాల్గొనగా వీరందరికీ ముదినేపల్లికి చెందిన సమరసతా ఫౌండేషన్ నిర్వాహకులు లక్ష్మీదేవి రూపులు పంపిణీ చేశారు. ఆలయచైర్మన్ పరసా విశ్వేశ్వరరావు వ్రతాలను స్వయంగా పర్యవేక్షించగా పాలక వర్గ సభ్యులు చలసాని గోపాలకృష్ణ, పసుపులేటి ప్రభావతి, మీగడ శ్రీనివాసరావు, రెడ్డి నాగరాజు, కమ్మిలి విశ్వేశ్వరరావు, చేబోయిన సత్యనారాయణ, కాకరాడ బాయమ్మ, సానె వెంకటనారాయణ పర్యవేక్షించారు. వ్రతాల సందర్భంగా స్వామి వారి పుట్టలోపాలు పోసేందుకు, దర్శించుకునేందుకు భక్తులు గంటలతరబడి వేచి ఉండాల్సి వచ్చింది.

ఘనంగా లక్ష కుంకుమార్చన

మండవల్లి : మండవల్లి మల్లేశ్వరస్వామి ఆలయంలో లక్ష కుంకుమార్చన పూజలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆలయచైర్మన్ బండి రంగారావు, మేనేజర్ సి.హెచ్.శేషగిరిరావు పర్యవేక్షణలో పూజలు జరిగాయి. ఆలయ అర్చకులు గూడూరు శ్రీనివాసరావుశర్మ, నాగవెంకటశాస్త్రి, స్వస్తి వాచకులు ద్వాదశి కామేశ్వరరావు, ఫణికుమార్‌శర్మ, హరిరవికుమార్ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు .

విద్యతోనే బంగారు భవిష్యత్


విద్యార్థులతో మాట్లాడుతున్న అధికారులు

ముదినేపల్లి రూరల్ : బంగారు భవిష్యత్ విద్యతోనే సాధ్యపడుతుందని డ్వామా పీడీ, మండల ప్రత్యేకాధికారి బి.రాజగోపాలరావు అన్నారు.స్థానిక బీసీ బాలుర వసతి గృహంలో ప్రత్యేకాధికారి గురువారం రాత్రి పల్లెనిద్ర చేసి శుక్రవారం ఉదయం విద్యార్థులతో సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల స్థాయిలోనే విద్యలో ప్రతిభ చూపితే ఉన్నత విద్యను సులభంగా అభ్యసించవచ్చన్నారు. ఇందుకోసం హాస్టల్ విద్యార్థులకు ప్రభుత్వం అనేక సౌకర్యాలు కల్పిస్తోందన్నారు. గుడివాడ డీఎల్పీవో విక్టర్ మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో విద్యలో రాణించలేని వారికి భవిష్యత్ లేదన్నారు. అధికారులు హాస్టల్ పనితీరు గురించి వార్డెన్ సురేష్ బాబును వివరాలడిగి తెలుసుకున్నారు. హాస్టల్లోని బియ్యం,నిత్యావసర వస్తువుల నాణ్యతను పరిశీలించి మెనూ సక్రమంగా అమలు చేయాలని వార్డెన్‌కు సూచించారు. ఎంపీడీవో కె.మణికుమార్, ఈవో జనార్దనరావు, శేషగిరిరావు పాల్గొన్నారు.

రుణాలకు 22నుంచి ఇంటర్వ్యూలు

ముదినేపల్లి రూరల్ : వివిధ ప్రభుత్వ కార్పొరేషన్ల సబ్సిడీ రుణాలకు లబ్ధిదారులను ఎంపికచేసేందుకు 22నుంచి 25 వరకు మండలంలోని దరఖాస్తు దారులకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తామని ఎంపీడీవో కె.మణికుమార్ శుక్రవారం తెలిపారు. 22 ఉదయం10గంటల నుంచి అల్లూరు, బొమ్మినంపాడు, ములకలపల్లి, ఈడేపల్లి, కొరగుంటపాలెం గ్రామాలకు చెందిన వారికి మధ్యాహ్నం 2గంటలనుంచి వైవాక, చిగురుకోట, చినకామనపూడి గ్రామాల వారికి జరుగుతాయన్నారు. 23వతేదీఉదయం 10గంటలనుంచి పెదగొన్నూరు, ఊటుకూరు, వణుదుర్రు, దేవపూడి, ప్రొద్దువాక, మధ్యాహ్నం2గంటలనుంచి చేవూరు, కాకరవాడ, కోమర్రు, సింగరాయపాలెం, శ్రీహరిపురం, వాడవల్లి, వి.రావిగుంట, వడాలి గ్రామాల వారికి నిర్వహిస్తామన్నారు. 24వతేదీ ఉదయం 10గంటలనుంచి చినపాలపర్రు, పెదపాలపర్రు, దాకరం, కోడూరు, ముదినేపల్లి, పెదకామనపూడి, పేరూరు, పెయ్యేరు, గురజ, పెనుమల్లి, సంకర్షణపురం గ్రామాల వారికి ఇంటర్వ్యూలు జరుపుతామని చెప్పారు. అభ్యర్థులు రెండు సెట్ల ఆన్‌లైన్ దరఖాస్తులు, ఒరిజినల్ రేషన్, ఆధార్ కార్డులు, కులధ్రువీకరణ, విద్యార్హత ధ్రువపత్రాలు వెంట తెచ్చుకోవాలన్నారు.

ఈపోస్‌లోనే ఎరువులు విక్రయించాలి



మండవల్లి : ఈపోస్ మిషన్ ద్వారానే ఎరువులు విక్రయించాలని మండవల్లి సబ్‌డివిజన్ ఏడీఏ ఐ.విజయభాను అన్నారు. శుక్రవారం స్థానిక నాగసుబ్రహ్మణ్యేశ్వరస్వామి కల్యాణ మండపంలో మండవల్లి, ముదినేపల్లి మండలాల ఎరువుల షాపు డీలర్లు, పీఏసీఎస్ కార్యదర్శులకు సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎరువులు అధిక ధరలకు అమ్మకూడదన్నారు. రైతుల ఆధార్ నంబరులో ఎరువుల అమ్మకం జరగాలని వివరించారు. ప్రతి డీలరు ఎరువు షాపులో తనిఖీలు జరుపుతామన్నారు. ముదినేపల్లి ఏవో కె.విద్యాసాగర్ మాట్లాడుతూ ట్రాక్ చలానా లేకుండా ఎరువులు దించుకోవద్దని చెప్పారు. ఏఈవో బి.దుర్గానాగేశ్వరరావు, ఎంపీఈవోలు రాజు, వర్మ పాల్గొన్నారు.

ఆదినారాయణరెడ్డి నోరు అదుపులో పెట్టుకో

వైఎస్సార్ సీసీ జిల్లా కార్యదర్శి నోబుల్



కైకలూరు : దళిత జాతిని అవమానిస్తున్న మంత్రి ఆదినారాయణరెడ్డి నోటిని అదుపులో పెట్టుకోకపోతే తగిన రీతిలో బుద్ధిచెబుతామని వైఎస్సార్ సీపీ జిల్లా కార్యదర్శి బొడ్డు నోబుల్ హెచ్చరించారు. కై కలూరులో ఆయన శుక్రవారం మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలు మారాలని చెప్పిన మంత్రి నారాయణరెడ్డి ముందుగా ఆయన ఎందుకు పార్టీ మారారో చెప్పాలని ప్రశ్నించారు. ఎస్సీలు శుభ్రంగా ఉండరని చెప్పిన మంత్రి దళితవాడలకు వస్తే ఇక్కడ యువతీ,యువకులు ఎంత హుందాగా ఉంటున్నారో కనిపిస్తుందన్నారు. తెలుగుదేశం పార్టీలో దళితులను ఎంతగా అవమానిస్తున్నా ఆ పార్టీలో దళిత నాయకులు మాట్లాడకపోవడం చాలా దురదృష్టకరమన్నారు. సీఎం చంద్రబాబు ఏకంగా దళితుడుగా పుట్టాలని ఎవరు కోరుకుంటారని బహిరంగంగా విమర్శించిన విషయాన్ని దళితులు మర్చిపోలేదన్నారు. దళితులందరూ మంత్రి మాటలను ఖండిచాలన్నారు.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, బహిరంగ ప్రకటనలు మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక మరియు సాక్షి టీవీలో ఇవ్వదలుచుకుంటే సంప్రదించండి.
9951602985

భవిష్యం



మేషం: కొత్త విషయాలు తెలుసుకుంటారు. ప్రతిభ వెలుగులోకి వస్తుంది. ఉద్యోగలాభం. కార్యసిద్ధి. ఇంటాబయటా అనుకూలం. వ్యాపారాలలో లాభాలు. ఉద్యోగులకు నూతనోత్సాహం.

వృషభం: కొన్ని కార్యక్రమాలను వాయిదా వేస్తారు. ఆకస్మిక ప్రయాణాలు. కుటుంబ సమస్యలు. అనారోగ్యం. దైవదర్శనాలు. వృత్తి, వ్యాపారాలలో కొద్దిపాటి గందరగోళం.

మిథునం: చిన్ననాటి మిత్రుల కలయిక. విందువినోదాలు. కార్యసిద్ధి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు. వ్యాపారాలు మరింత పుంజుకుంటాయి. ఉద్యోగులకు హోదాలు.

కర్కాటకం: పనుల్లో జాప్యం. ఆర్థిక లావాదేవీలలో నిరుత్సాహం. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు. బంధువులతో మాటపట్టింపులు. వ్యాపార, ఉద్యోగాలలో ఒడిదుడుకులు.

సింహం: కొత్త వ్యక్తుల పరిచయం. శుభవార్తలు. ఆర్థికాభివృద్ధి. కుటుంబంలో శుభకార్యాలు. ఆకస్మిక ధనలాభం. వ్యాపారాలు లాభసాటిగా ఉంటాయి. ఉద్యోగులకు పదోన్నతి సూచనలు.

కన్య: ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఆలయాలు సందర్శిస్తారు. సంఘంలో ఆదరణ. వ్యవహారాలలో పురోగతి. వ్యాపార, ఉద్యోగాలలో అనుకూల పరిస్థితి.

తుల: ఆదాయానికి మించిన ఖర్చులు. బంధువులతో విభేదాలు. శ్రమాధిక్యం. పనుల్లో అవాంతరాలు. ఆలయాలు సందర్శిస్తారు. వృత్తి, వ్యాపారాలు సామాన్యంగా ఉంటాయి.

వృశ్చికం: ప్రయాణాలు రద్దు. ఆర్థిక ఇబ్బందులు. అనారోగ్యం. కుటుంబసమస్యలు. ఇంటాబయటా ఒత్తిడులు. వ్యాపారాలు, ఉద్యోగాలలో నిరుత్సాహం.

ధనుస్సు: నూతన పరిచయాలు. సభలు, సమావేశాలలో పాల్గొంటారు. బాకీలు వసూలవుతాయి. దైవదర్శనాలు. విందు వినోదాలు. వ్యాపార, ఉద్యోగాలలో గందరగోళం తొలగుతుంది.

మకరం: సోదరులు,సోదరీలతో సఖ్యత. విందువినోదాలు. యత్నకార్యసిద్ధి. చిన్ననాటి మిత్రుల కలయిక. కార్యసిద్ధి. వ్యాపారాలు లాభిస్తాయి. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు.

కుంభం: పనుల్లో ఆటంకాలు. రాబడికి మించి ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. ఆలయాలు సందర్శిస్తారు. బంధువుల నుంచి ఒత్తిడులు. వ్యాపార, ఉద్యోగాలు మందగిస్తాయి.

మీనం: ఎంతగా కష్టపడ్డా ఆశించిన ఫలితం కనిపించదు. ఆస్తి వివాదాలు. ఆర్థిక లావాదేవీల్లో ఒడిదుడుకులు. సోదరులతో విభేదాలు. వ్యాపార, ఉద్యోగాలలో సమస్యలు.

– సింహంభట్ల సుబ్బారావు

తిరుమల సమాచారం



- **సుదర్శనం :** రూ. 300 దర్శనం టికెట్లు ఈ నెల 22 నుంచి నంబంర్ 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్నాయి.
- **వసతి గదులు :** అక్టోబర్, నవంబర్ నెలల్లో అందుబాటులో ఉన్నాయి.
- **ఆర్జిత సేవలు :** ఈ టికెట్లు సెప్టెంబకః నెలలో అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకునే వారు గుర్తింపు కార్డును తప్పనిసరిగా తీసుకు రావలెను.
- **ఆర్జిత బ్రహ్మోత్సవం :** రోజూ మధ్యాహ్నం 1.30 గంటలకు – ఒకరికి రూ.200
- **అష్టదళ పాదపద్మారాధన :** ప్రతి మంగళ వారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.1250
- **సుప్రభాతం :** రోజూ ఉదయం 2.30 గంటలకు – ఒకరికి రూ.120
- **ఊంజల సేవ :** రోజూ మధ్యాహ్నం ఒంటి గంటకు – ఒకరికి రూ.200
- **వసంతోత్సవం :** రోజూ మధ్యాహ్నం 2.30 గంటలకు – ఒకరికి రూ.300
- **నిజపాదదర్శనం :** ప్రతి శుక్రవారం ఉదయం 5.30 గంటలకు – ఒకరికి రూ.200
- **విశేషపూజ :** ప్రతి సోమవారం ఉదయం 6.30 గంటలకు – ఒకరికి రూ.600
- **కల్యాణం :** రోజూ మధ్యాహ్నం 12 గంటలకు – జంటకు రూ.1000 తిరుమలలో వివాహం చేసుకునే వారు ముందుగా టీటీడీ ఈ–దర్శనం కౌంటర్ వద్ద నమోదు చేయించుకోవాలి. దర్శనం, గదులను 90 రోజులు ముందు నుంచి జారీ చేస్తారు. ఆర్జిత సేవల టికెట్లను 60 రోజుల ముందు నుంచి జారీ చేస్తారు.
- **కౌంటర్ పనిచేయు వేళలు :** ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు, తిరిగి 3 నుంచి సాయంత్రం 6 గంటల వరకు, ఫోన్ : 220172, ప్రతి మంగళవారం సెలవు

– చిలకలపూడి (మచిలీపట్నం)

తిరుమలలో శుక్రవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది. దర్శనం కోసం భక్తులు వేచి ఉండే వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లో 31 కంపార్టు మెంట్లూ నిండాయి.

సాయంత్రం 6 గంటలకు అందిన సమాచారం : గదుల వివరాలు:

ఉచిత గదులు	–ఖాళీ లేవు
రూ.50 గదులు	–ఖాళీ లేవు
రూ.100 గదులు	–ఖాళీ లేవు
రూ.500 గదులు	–ఖాళీ లేవు

సేవలు

సహస్రదీపాలంకరణ సేవ	– ఖాళీ లేవు
వసంతోత్సవం	–ఖాళీ లేవు
ఆర్జిత బ్రహ్మోత్సవణ్ణ	–ఖాళీ లేవు

విమాన వేళలు

గన్నవరం విమానాశ్రయం నుంచి విమానాలు బయలుదేరు వేళలు

న్యూఢిల్లీకి		
ఎయిరిండియా	09.05	ప్రతిరోజు
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
ఎయిరిండియా	20.40	ప్రతిరోజు
హైదరాబాద్‌కు		
స్పైస్‌జెట్	09.35	ప్రతిరోజు
ఎయిరిండియా	12.10	బుధవారం మాత్రమే
స్పైస్‌జెట్	14.40	బుధవారం మినహా
ఎయిరిండియా	17.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	17.35	ప్రతిరోజు
ట్రూజెట్	21.55	ప్రతిరోజు
బెంగళూరుకు		
స్పైస్‌జెట్	07.45	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మినహా
స్పైస్‌జెట్	20.10	ప్రతిరోజు
ఎయిరిండియా	15.50	గురు, శుక్ర, శని, ఆది
చెన్నైకు		
ట్రూజెట్	07.55	ప్రతిరోజు
స్పైస్‌జెట్	15.20	ప్రతిరోజు
స్పైస్‌జెట్	14.00	మంగళవారం మాత్రమే
విశాఖపట్నానికి		
ఎయిరిండియా	12.55	బుధవారం మినహా
ఎయిరిండియా	15.35	బుధవారం మాత్రమే
ఎయిరిండియా	19.25	గురు, శుక్ర, శని, ఆది
తిరుపతికి		
ఎయిరిండియా	09.55	బుధవారం మినహా అన్ని రోజులు

‘పల్లె నిద్ర’లో సమస్యల వెల్లువ



గ్రామస్తులతో మాట్లాడుతున్న వేణుగోపాలరెడ్డి

మచిలీపట్నం సబర్బన్ (మచిలీపట్నం) : శిథిలావస్థకు చేరుకున్న తుపాను రక్షిత భవనాన్ని కూల్చి, కొత్త భవనం నిర్మించాలని, రహదారి ఆక్రమణలు తొలగించాలని, డ్వాక్రా రుణ మాఫీ నగదు ఇప్పించాలని, గృహ నిర్మాణ పథకం బిల్లులు మంజూరు చేయాలని మండలంలోని తపసిపూడి గ్రామస్తులు అధికారులను వేడుకున్నారు. కలెక్టర్ బి.లక్ష్మీకాంతం ఆదేశాల మేరకు మండల ప్రత్యేక అధికారి, ఇన్‌చార్జి డీఆర్వో, ఎంయుడీఏ వైస్ చైర్మన్ ఎం.వేణు గోపాలరెడ్డి శుక్రవారం రాత్రి గ్రామంలో పల్లె నిద్ర చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు తమ సమస్యలను ఆనయకు ఏకరువుపెట్టారు. 30 ఏళ్ల క్రితం నిర్మాణం చేసిన తుపాను రక్షిత భవనం కూలేందుకు సిద్ధంగా ఉందని ఆందోళన వ్యక్తంచేశారు. సీఎం చంద్రబాబు ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన డ్వాక్రా రుణాల మాఫీ సక్రమంగా అమలు కాలేదని ఇద్దరు మహిళలు ఫిర్యాదు చేశారు. తొలి విడతగా రూ.3 వేలు తమ ఖాతాలోజమ కాలేదని వాపోయారు. ఎన్‌టీఆర్, పీఎంఏవై గృహ నిర్మాణ పథకాల్లో భాగంగా మంజూరైన ఇళ్లకు బిల్లులు సక్రమంగా మంజూరు కావడం లేదని చెప్పారు. తహసీల్దార్ బి.నారదముని, ఎంపీడీవో జి.వి.సూర్యనారాయణ, హౌసింగ్ ఏఈ వెంకటేశ్వరరావు, గ్రామ కార్యదర్శి అబ్దుల్ ఫరూక్ పాల్గొన్నారు.

వీఐపీ డైరీ

- రాష్ట్ర న్యాయ, యువజన సర్వీసులు, క్రీడా శాఖ మంత్రి కొల్లు రవీంద్ర శనివారం ఉదయం మచిలీపట్నం, అనంతరం రాజమండ్రి వెళ్తారు.
- బందరు పార్లమెంట్ సభ్యుడు, లోక్‌సభ ప్యానల్ స్పీకర్ కొనకళ్ల నారాయణరావు హైదరాబాద్‌లో ఉంటారు.
- జెడ్పీ చైర్‌పర్సన్ గద్దె అనూరాధ విజయవాడలో ఉంటారు.
- కలెక్టర్ బి.లక్ష్మీకాంతం విజయవాడలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు మచిలీపట్నంలో ఉంటారు.
- జాయింట్ కలెక్టర్–2 డి.మార్కండేయులు విజయవాడలో ఉంటారు.
- జెడ్పీ ఇన్‌చార్జి సీఈవో ఎన్.వి.వి.సత్య నారాయణ మచిలీపట్నంలో ఉంటారు.

– చిలకలపూడి (మచిలీపట్నం)

దుర్గగుడి సమాచారం



- తెల్లవారుజామున 3 గంటలకు ఆలయం తెరుస్తారు. అనంతరం దుర్గమ్మకు వస్త్రాలంకరణ సేవ చేస్తారు.
- తెల్లవారుజామున 4 గంటలకు ఖడ్గమాల పూజ, ఉదయం 6 గంటలకు యాగశాలలో నవగ్రహ హోమం నిర్వహిస్తారు.
- ఉదయం 6, 10.45, 4.45 గంటలకు త్రికాలార్చన పూజ జరుగుతుంది.
- ఉదయం 7 నుంచి 9 గంటల వరకు రుద్రహోమం, అనంతరం లక్ష కుంకుమార్చన, శ్రీచక్ర నవార్చన, శాంతి కల్యాణం, చండీహోమం జరుగుతాయి.
- ఉదయం 11 గంటలకు సౌభాగ్య ప్రదాయిని పూజ చేస్తారు.
- మధ్యాహ్నం 12 గంటలకు మహా నివేదన, సాయంత్రం 4 గంటలకు స్వర్ణ పుష్పార్చన, సాయంత్రం 6 గంటలకు పంచహారతులు సమర్పిస్తారు.
- రాత్రి 10 గంటలకు ఆలయాన్ని మూసి వేస్తారు.

– ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం)

చికెన్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ అండ్ ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ రైతు ధర	:	91, 99, 110
చికెన్ విత్ స్కిన్	:	176
చికెన్ విత్ స్కిన్‌లెస్	:	186

కోడి గుడ్ల ధరలు (నెక్)

రైతు ధర - 3.59

వాతావరణం

రానున్న 24 గంటల్లో మహారాష్ట్ర, తెలంగాణ, పశ్చిమ తీరప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. కర్ణాటక, ఒడిశా ఛతీస్‌గఢ్, కేరళ, మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో చిరుజల్లుల నుంచి ఓ మోస్తరు వర్షాలు కురవోచ్చు. గుజరాత్, రాజస్తాన్, పంజాబ్, హరియాణాల్లో పొడి వాతావరణం ఉంటుంది.

గుంటూరు/విజయవాడ వాతావరణం వాతావరణం

గరిష్టం కనిష్టం

28.0°/24.8°
27.7/25.4

జాతీయం

నగరం	గరిష్ట	కనిష్ట
ఢిల్లీ	37.8	29.0
కోల్‌కతా	31.8	29.0
బెంగళూరు	28.9	20.4
ముంబై	31.5	26.0
చెన్నై	34.1	22.2

పట్టణ వాతావరణం

పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట	పట్టణం/జిల్లా	గరిష్ట/కనిష్ట
చిత్తూరు	34.2/24.5	తాడేపల్లిగూడెం	29.4/24.7
తిరుపతి	34.2/24.5	విశాఖపట్నం	28.6/25.8
కడప	33.3/24.5	ఖమ్మం	28.1/19.6
నెల్లూరు	33.2/26.6	కాకినాడ	28.0/26.0
అనంతపురం	32.3/25.1	గుంటూరు	28.0/24.8
నల్లగొండ	31.2/25.6	మెదక్	27.8/21.8
ఒంగోలు	31.1/25.8	విజయవాడ	27.7/25.4
కర్నూలు	30.9/25.9	వరంగల్	27.6/24.5
మహబూబ్‌నగర్	29.7/24.5	ఆదిలాబాద్	27.0/22.6
శ్రీకాకుళం	29.5/25.5	కరీంనగర్	26.6/24.4
విజయనగరం	29.5/25.5	నిజామాబాద్	26.3/24.4
ఏలూరు	29.4/24.7	హైదరాబాద్	26.1/23.9
రాజమండ్రి	29.4/24.7	రంగారెడ్డి	26.1/23.9

బుల్లితెర

www.sakshi.com

SAKSHI TV

ఉ. 07.00 గంటల నుండి ప్రతి గంటకు సాక్షి న్యూస్ బులెటిన్

ఉ.06.30 నిరీక్షణ
ఉ.07.00 న్యూస్ 360
ఉ.07.30 కేఎస్ఆర్ లైవ్ షో
ఉ.09.00 రీజనల్ న్యూస్
ఉ.09.30 మ్యాగజీన్ స్టోరీ
ఉ.10.00 సాక్షి న్యూస్
ఉ.10.30 ఈట్ అవుట్
ఉ.11.30 పొలిటికల్ కారిడార్
మ.02.30 డాక్టర్స్ టైమ్
సా.04.30 మార్గం
సా.05.00 స్పీడ్ న్యూస్
సా.05.30 ఉర్దూ న్యూస్
రా.07.30 సరదాగా కాసేపు
రా.08.30 బతుకు చిత్రం
రా.09.00 న్యూస్ 360
రా.09.30 జ్యూక్ బాక్స్
రా.10.30 మూవీ మ్యాటర్స్


టీవీలో ఈరోజు సినిమాలు




జెమిని మూవీస్
ఉ.09.30 రాముడు భీముడు
మ.12.00 హరే రామ్
మ.03.00 సుబ్బు
సా.06.00 మురారి
రా.09.00 నేరస్థుడు



మూవీస్ నౌ
ఉ.07.00 అండర్ సీజ్ 2
ఉ.10.55 అండర్‌డాగ్
మ.02.45 మోడరన్ టైమ్స్
సా.04.30 ఫస్ట్ బ్లడ్
రా.09.00 శాన్ ఆండ్రియాస్




హెచ్‌బీవో
ఉ.06.00 టార్క్
మ.01.28 10,000 బి.సి.
మ.03.27 ఆర్మర్ ఆఫ్ గాడ్
రా.07.12 ద టక్సెడో
రా.09.00 ద అకౌంటెంట్



స్టార్ మూవీస్
ఉ.07.37 మెన్ ఇన్ బ్లాక్ 2
మ.12.18 ద అవెంజర్స్
మ.03.09 ఐరన్ మ్యాన్ 3
సా.05.51 కెప్టెన్ అమెరికా
రా.09.00 అవతార్



మా మూవీస్
ఉ.07.00 జ్యోతిలక్ష్మి
ఉ.09.00 ఆవారా
మ.12.00 ఎదురులేని మనిషి
మ.03.00 తూనీగ తూనీగ
సా.05.00 రఘువరన్ బీటెక్



జీ సినిమా
ఉ.08.03 ఘాతక్: ద డెస్ట్రాయర్
ఉ.09.55 యోధ నం.1
ఉ.10.59 చోరీ చోరీ చుప్‌కే చుప్‌కే
మ.02.30 మర్ద్
రా.11.30 దేరింగ్‌బాజ్ 2

‘దళితుల జోలికి వస్తే ఖబడ్దార్’



గుడ్లవల్లేరులో మంత్రి ఆదినారాయణరెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న దళిత సంఘాల నాయకులు

- మాల మహానాడు జిల్లాఅధ్యక్షుడు అన్వేష్
- మంత్రి ఆది దిష్టిబొమ్మ దహనం

గుడ్లవల్లేరు(గుడివాడ) : దళితుల జోలికి వస్తే మంత్రి ఆదినారాయణరెడ్డికి తగిన బుద్ధి చెబుతామని మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు మువ్వల అన్వేష్ హెచ్చరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో మంత్రి దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. తొలుత స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అన్వేష్ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 70 ఏళ్లు దాటుతున్నా దళితులకు మాత్రం స్వాతంత్ర్యం రాలేదన్నారు. అందుకు నేటి ప్రభుత్వాలతో పాటు వాటిలో పని చేసే మంత్రులే నిదర్శనంగా నిలుస్తున్నారన్నారు. మంత్రిని కదా... ఏది మాట్లాడినా సరిపోతుందన్న అహంకారంతో దళితులపై అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆది ఆ పదవికి అర్హుడు కాదన్నారు. దళితులంటే చదువుకోరు...శుభ్రంగా ఉండరు...వారు రాష్ట్రాభివృద్ధికి వీరే అడ్డంగా ఉన్నారని మంత్రి చేసిన అహంకార వ్యాఖ్యల్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బహిరంగంగా క్షమాపణ చెప్పకపోతే రాష్ట్రంలో తిరగకుండా అడ్డుకుంటామని హెచ్చరించారు. గతంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా ఎస్సీల పుట్టుకపై కూడా అనుచిత వ్యాఖ్యలు చేశాడని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో చిత్తుగా ఓడించేందుకు దళితులు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి వర్రే చిట్టిబాబు, గుడివాడ నియోజకవర్గ ఇన్‌చార్జి బేతాళ దేవసహాయం, నాయకులు సాంబయ్య, దారం నిరంజనరావు, దివి శ్రీనివాసరరావు, కారుమంచి బాల కోటేశ్వరరావు, గోత్రు వెంకటేశ్వరరావు, జంగం ఏడుకొండలు, రామ కృష్ణ, తోట లోకనాథం, డోకిపర్తి రాజు, అశోక్‌కుమార్, జంగం నవీన్, దళిత జేఏసీ నేతలు పాతూరి చంద్రశేఖర్, డి.నక్షత్రం పాల్గొన్నారు.

అంబేడ్కర్‌కు వినతిపత్రం

మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

విజయవాడ : ఎస్సీలను అవమానకర వ్యాఖ్యలు చేసిన మంత్రి ఆదినారాయణరెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ, ఎస్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు కాలే పుల్లారావు, కట్టా మల్లేశ్వర రావు డిమాండ్ చేశారు. మంత్రికి, ప్రభుత్వానికి మంచి బుద్ధి ప్రసాదించాలని కోరుతూ తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి శుక్రవారం క్షీరాభిషేకం చేసి వినతిపత్రాన్ని అందజేశారు. కాలే పుల్లారావు మాట్లాడుతూ రాజ్యాంగంపై ప్రమాణం చేసి రాజ్యాంగ విలువలు కాపాడతానని ప్రమాణం చేసిన తెలుగుదేశం ప్రభుత్వం అందుకు విరుద్ధంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాష్ట్రంలో ఎస్సీల మనోభావాలను దెబ్బ తీసేవిధంగా ఉన్నాయన్నారు. మంత్రిని భర్తరఫ్ చేయడంతో పాటు అట్రాసిటీ కేసులు నమోదు చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ ఎస్సీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మధిర ప్రభాకర్, బుదాల శ్రీను, తోకల శ్యామ్, కార్యదర్శి టి.సుందర ప్రసాద్, జిల్లా ప్రధాన కార్యదర్శి లేళ్లపూడి లాజర్, వేము దుర్గారావు, నగర ఎస్సీ సెల్ ప్రతినిధులు జె.శైలజ, కె.సుజాత, పోలిమెట్ల శరత్‌బాబు పాల్గొన్నారు.

కూల్చిన చోటే ఆలయాలు నిర్మిస్తాం



ధర్నా చౌక్‌లో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో మహాధర్నా

మహాధర్నాలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన శైవక్షేత్ర పీఠాధిపతి శివస్వామి

గాంధీనగర్(విజయవాడ సెంట్రల్) : కృష్ణా పుష్కరాల సందర్భంగా కూల్చివేసిన హిందూ దేవాలయాలను పునర్నిర్మించాలని శైవక్షేత్ర పీఠాధిపతులు శివస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆలయాలను పునర్నిర్మించాలని కోరుతూ విశ్వహిందూ పరిషత్, హిందూ ధర్మపరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ధర్నాచౌక్‌లో శుక్రవారం మహాధర్నా నిర్వహించారు. తొలుత స్వామిజీలు, హిందూ ధర్మపరిరక్షణ సమితి సభ్యులు సీతమ్మవారి పాదాల వద్ద నుంచి ధర్నా చౌక్ వరకు ర్యాలీ నిర్వహించారు. అలంకార్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. ధర్నాచౌక్‌లో శివస్వామి మాట్లాడుతూ ప్రభుత్వం ఆలయాల పునర్నిర్మాణం చేపట్టకపోతే ఎక్కడైతే ఆలయాలు కూల్చివేశారో అక్కడే తిరిగి నిర్మాణం చేపడతామని హెచ్చరించారు. దసరాలోగా ప్రభుత్వం ఆలయాల నిర్మాణంపై స్పష్టమైన ప్రకటన చేయాలని కోరారు. విశ్వహిందూపరిషత్ నగర ఉపాధ్యక్షుడు దుర్గాప్రసాదరాజు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోకపోతే భవిష్యత్‌లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదన్నారు. గోరక్షా ప్రముఖ్ యాదగిరిరావు, విశ్వహిందూ పరిషత్ నాయకుడు పాపయ్యశర్మ, హిందూ ధర్మపరిరక్షణ సమితి అధ్యక్షుడు కొనకళ్ల విద్యాధరరావు, వీహెచ్‌పీ రాష్ట్ర కోశాధికారి జీడీవీ ప్రసాదరావు, భారతీయ కిసాన్ సంఘ్ నాయకులు జలగం కుమారస్వామి, ఆరెస్సెస్ విభాగ్ కార్యదర్శి రామసాయి పాల్గొన్నారు.

తల్లీకూతురు ఆత్మహత్య



జ్యోతి



స్వాతి

మైలవరం : స్థానిక పొందుగల రోడ్డులోని సుగాలి కాలనీలో తల్లీకూతురు ఆత్మహత్య చేసుకున్న ఘటన శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక సుగాలి కాలనీకి చెందిన బాదవత్ జ్యోతి(48), ఆమె కుమార్తె స్వాతి(22) ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. స్వాతికి ఈ ఏడాది జూన్‌లో ఇబ్రహీంపట్నానికి చెందిన లారీ డ్రైవర్‌తో పెళ్లి చేసినట్లు బంధువులు తెలిపారు. 15 రోజులుగా స్వాతి తల్లి వద్దనే ఉంటోంది. తల్లీ కుమార్తె ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని చుట్టు పక్కల వారు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. కుటుంబ కలహాలే కారణంగా బంధువులు చెబుతున్నారు. పూర్తి వివరాలు తెలియరాలేదు. ఘటనా స్థలాన్ని సీఐ రామచంద్రరావు, ఎస్‌ఐ రామకృష్ణ పరిశీలించారు.

ఈడుపుగల్లు మసీదు వద్ద ప్రత్యేక బందోబస్తు

కంకిపాడు(పెనమలూరు) : ఈడుపుగల్లు మసీదు వద్ద పోలీసులు శుక్రవారం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా ఈడుపుగల్లు వద్ద ఉన్న మసిద్ ఏ అలి మసీదును ఇటీవల జాతీయ రహదారుల శాఖ, రెవెన్యూ అధికారుల పర్యవేక్షణలో రోడ్డు నిర్మాణ సంస్థ కూల్చివేసింది. 144వ సెక్షన్‌ను అమలులో ఉంది. మసీదు వద్ద నమాజ్‌కు అవకాశం ఇవ్వాలని జాయింట్ సీపీ రమణకుమార్‌ను ముస్లింలు కోరారు. సానుకూలంగా స్పందించి అనుమతి ఇచ్చారు. మరలా శుక్రవారం రావటంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. హైదరాబాద్ నుంచి 17 మంది ముస్లిం పెద్దలు మసీదు ప్రాంతానికి చేరుకుని ప్రత్యేక సమావేశం నిర్వహించారు. సమాచారంతో మసీదు వద్ద పోలీసులు ప్రత్యేక బందోబస్తు నిర్వహించారు. శాంతిభద్రతల సమస్య తలెత్తకుండా కంకిపాడు సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కే శ్రీధర్‌కుమార్, ఎస్‌ఐ హనీష్ పర్యవేక్షించారు.

శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం

సుముఖశ్చైకదంతశ్చ కపిలో గజకర్ణకః
లంబోదరశ్చ వికటో విఘ్నరాజో గణాధిపః
ధూమకేతుర్గణాధ్యక్షః ఫాలచంద్రో గజాననః
వక్రతుండ శ్శూర్పకర్ణో హేరంబః స్కందపూర్వజః
షోడశైతాని నామాని యః పఠే చ్ఛృణుయాదపి
విద్యారంభే వివాహేచ ప్రవేశే నిర్గమే తథా
సంగ్రామే సర్వకార్యేషు విఘ్నస్తస్య న జాయతే
ఓం శ్రీ గణేశాయనమః, ఓం గం గణపతయేనమః

భాద్రపద శుద్ధ చతుర్థి నాడు అనగా 25-8-2017న వినాయక చవితి.

సమస్త విఘ్నములకు నాయకులైన శ్రీ మహాగణపతి షోడశ గణపతులలో ఒకరు. శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఈయన శంఖు చక్రములు గదాధారుడై యుండటం విశేషం. ఈయనను దర్శించిన చేపట్టే సమస్త శుభకార్యములయందు విఘ్నములు తొలగిపోవును. చక్కని విద్యా ప్రావీణ్యత కలుగును, హృద్రోగములు నశించును.

కుండలినీ యోగము ప్రకారము షట్‌చక్రాలలో మొదటిదైన మూలాధార చక్రానికి అధిపతి వినాయకుడు. వినాయకునకు సిద్ధి, బుద్ధి అనేవారు భార్యలు. కనుకనే వినాయకుడు ఉన్నచోట సకల కార్యాలూ సిద్ధిస్తాయి. జ్ఞానం వికసిస్తుంది. ఇక కొరతేమున్నది. అందువలన ఏ పనైనా - పూజ కాని, పెళ్ళి కాని, గృహప్రవేశం గాని, ప్రారంభోత్సవం గాని, రచనారంభం గాని, పరీక్ష గాని, ఉద్యోగం గాని - వినాయకుని పూజతోనే మొదలవుతుంది.

అనేక ధార్మిక, లౌకిక కార్యక్రమాలలో వినాయకుని పూజించడం సర్వసాధారణం. ఏదైనా పూజ లేదా వ్రతం చేసేటప్పుడు ముందుగా వినాయకుని పూజిస్తారు గనుక అతనిని ‘ప్రథమపూజ్యుడు’ అంటారు. వినాయకుని బొమ్మ లేదా ప్రతిమ లేని గృహం అరుదు. ముందుగా వినాయకుని సంతోషపెడితే ఆటంకాలు రాకుండా కార్యసిద్ధి లభిస్తుందని,

డోకిపర్రు మహాక్షేత్రం



కష్టాలు దూరంగా ఉంటాయని, ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తుల నమ్మకం. వినాయకునికి అధికంగా లడ్డూలు వంటి నైవేద్యాలు సమర్పిస్తారు. పానకము, వడపప్పు, ఉండ్రాళ్ళు, పాలతాలికలు, పప్పులో ఉండ్రాళ్ళు, కుడుములు వంటి పదార్థాలు నివేదన చేస్తారు.

శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయమునకు అనుబంధ ఆలయము డోకిపర్రు మహాక్షేత్రములోని శ్రీ వరసిద్ధి వినాయకుని దేవాలయము. ఈ దేవాలయము 40 నుంచి 50 సంవత్సరములముందు ప్రతిష్ఠించిన దేవాలయము. ఈ దేవాలయమును శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానము దత్తతు తీసుకొని ఆలయమును పునరుద్ధరించి బాలాలయా ప్రతిష్ఠ చేసి స్వామి వారిని పునఃప్రతిష్ఠించి స్వామివారి దేవాలయమునకు ఒక కొత్త వెలుగును తెచ్చెను. నిత్యమూ స్వామివారికి దూప దీప నైవేద్యములు శ్రీ భూ సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానము ద్వారా నిర్వహించుచున్నారు.

శ్రీ వరసిద్ధి గణపతిని ప్రార్థించిన సర్వ అరిష్టములు నశించి, అన్ని కష్టముల నుండి విముక్తులై స్వామి వారి కృపతో అష్టైశ్వర్యములు ప్రాప్తించును.

శ్రీ మహాగణపతి స్వామి సన్నిధికి రండి!!
దర్శించండి!! తరించండి!! సర్వేజనః సుఖినోభవన్తు

శ్రీ భూసమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం, డోకిపర్రు మహాక్షేత్రం.

మీలోని ప్రతిభకు చక్కటి అవకాశం

కృష్ణాజిల్లాలోని పలు ఏరియాలలో
సేల్స్ ప్రమోటర్స్‌గా పనిచేయుటకు యువకులు కావలెను.

- అర్హతలు : కనీసం 10వ తరగతి పాసై ఉండవలెను
- వయస్సు : 19 నుండి 30 సం॥లోపు వారై ఉండాలి
- జీతభత్యాలు : రూ. 13,120/- + ట్రావెలింగ్ అలవెన్సు మరియు వసతి సదుపాయం
- అనుభవం : ఇతర దినపత్రిక సేల్స్ విభాగంలో పనిచేసిన వారు వివిధ కంపెనీలలో మార్కెటింగ్ రంగాలలో పనిచేసిన వారు మరియు కొత్తవారు కూడా దరఖాస్తు చేయవచ్చును

మార్కెటింగ్ రంగంపై ఆసక్తి ఉన్నవారు బయోడేటా 2పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ క్రింది చిరునామాను సంప్రదించండి.

- ఇంటర్వ్యూ తేది: 21-08-2017 సోమవారం, ఉ॥ 11 గం. నుండి మ॥ 2 గం.వరకు
- ఇంటర్వ్యూ జరుగు స్థలం: విజయవాడ :

ఫేజ్-2, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ. సెల్ : 89199 64619
మచిలీపట్నం : బుట్టాయిపేట సెంటర్, ఎల్ఐసి ఆఫీస్ ఎదురు.
గుడివాడ : బ్రహ్మ థియేటర్ ఎదుట, గుడివాడ.
నూజివీడు : చినగాంధీబొమ్మ సెంటర్, నూజివీడు
నందిగామ : విజయరామన్ హాస్పటల్ దగ్గర, పాత పోస్టాఫీస్ రోడ్, రైతుపేట. 8074462633
తిరువూరు : స్వాతి కంప్యూటర్స్, సినిమాహాల్ సెంటర్, మెయిన్‌రోడ్, 96408 29151

SAKSHI MEDIA GROUP
www.sakshi.com

అమరావతిలో పక్కా గృహాలకు దరఖాస్తు చేసుకునే లబ్ధిదారులకు అనుమానాలు విడటంలేదు. గృహ నిర్మాణానికి బ్యాంక్ రుణాలు ఇచ్చినా తిరిగి చెల్లించడం ఎలా?.. తాము ఏమి పనులు చేసి బకాయిలు చెల్లించాలి?.. ఇల్లు ఎలా ఉండబోతోంది.. ఇంత ఖర్చు చేసి నిర్మించిన ఇళ్లు నాణ్యత లేకుంటే పరిస్థితి ఏమిటి?.. ఇళ్ల నిర్మాణ పనులు ఎప్పటికి మొదలు పెడతారు?.. ఎప్పటిలోగా అప్పగిస్తారు?.. నాణ్యతలేని ఇళ్లు వద్దు అనుకుంటే చెల్లించిన సొమ్ము తిరిగి ఇస్తారా?.. ఇలా అనేక అనుమానాలు దరఖాస్తుదారులను వెంటాడుతున్నాయి. దీనికి అధికారుల నుంచి స్పష్టమైన ప్రకటన రాకపోవడంతో అయోమయం కొనసాగుతోంది.




తుళ్లూరు సీఆర్‌డీఏ కార్యాలయంలో జీ+త్రీ గృహాలకు దరఖాస్తులు ఇస్తున్న ఆశావహులు (ఫైల్)

జీ+త్రీ ఫ్లాట్లు..

అనుమానాలు ఫుల్లు!

- రాజధాని గ్రామాల్లో 5,024 ఇళ్లు నిర్మించనున్న ఏపీటిడ్‌కో సంస్థ
- సీఆర్‌డీఏ కార్యాలయాలకు చేరిన 5,550 దరఖాస్తులు
- అప్పు ఏంటో?.. ఎలా కట్టాలో? అర్థంకాక అయోమయం
- స్పష్టత ఇవ్వని అధికారుల ప్రకటనలు



అమరావతి గృహాలకు చెందిన ప్లాన్ మ్యాప్

తుళ్లూరు (తాడికొండ) : తుళ్లూరు సీఆర్డీఏ కార్యాలయం పరిధిలోని 27 రాజధాని గ్రామాల్లో నివేశన స్థలం, ఇళ్లు లేని నిరుపేదలకు జీ+త్రీ అపార్ట్‌మెంట్లలో స్థోమతను బట్టి సింగిల్ బెడ్‌రూం, డబుల్ బెడ్‌రూం ఫ్లాట్లు పొందేందుకు సీఆర్డీఏ దరఖాస్తులు ఆహ్వానించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రాజధాని గ్రామాల్లో 5,024 మందికి ఇళ్లు కట్టించేందుకు ఏపీటిడ్‌కో సంస్థకు ప్రభుత్వం బాధ్యతలు అప్పగించింది. దరఖాస్తుదారులు పూర్తి సమాచారంతో పాటు ఆధార్, రేషన్ కార్డు, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్‌లు, పాస్‌పోర్టు ఫొటో దరఖాస్తుతో పాటు సీఆర్డీఏ కార్యాలయంలో అందజేయాలి.

దరఖాస్తుల పరిశీలన ప్రారంభం

రాజధాని 27 గ్రామాల్లో కలిపి ఇళ్లు, నివేశన స్థలాలు లేని అర్హులు సుమారుగా 5,550 మంది ఈ నెల 7 నుంచి 17వ తేదీ వరకు సీఆర్‌డీఏ కార్యాలయాల్లో దరఖాస్తులు సమర్పించారు. ఈ దరఖాస్తులను శుక్ర, శనివారాల్లో పరిశీలించి ఈ నెల 21 నుంచి 23వ తేదీలో సీఆర్‌డీఏ కార్యాలయాల్లో లబ్ధిదారుల జాబితాలను విడుదల చేయడం జరుగుతుందని సీఆర్‌డీఏ ల్యాండ్ డైరెక్టర్ చెన్నకేశవులు చెబుతున్నారు. ఇదే క్రమంలో అభ్యంతరాలను స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 24వ తేదీ తుది జాబితాను ప్రకటించనున్నట్టు తెలిపారు.

మూడు రకాలుగా అమరావతి గృహాలు

మూడు రకాల ఇళ్లలో 300 (చదరపు అడుగులు) గృహానికి రూ.5.73 లక్షలు ఖర్చవుతుందని అధికారులు చెబుతున్నారు. దీనికిగానూ లబ్ధిదారుడి వాటా కింద రూ.500 చెల్లించాలని, బ్యాంక్ రుణం రూ.2 లక్షల 72 వేల 500 వస్తుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ.3 లక్షలు ఉచితంగా గృహ నిర్మాణం కోసం ఇవ్వడం జరుగుతుందని వివరించారు. మరో సింగిల్ బెడ్‌రూం ఫ్లాట్ 365 (చదరపు అడుగులు)గల గృహ నిర్మాణ వ్యయం రూ.6 లక్షల 60 వేలు అవుతుందని అధికారులు తెలిపారు. దీనికి లబ్ధిదారుడి వాటా రూ.50 వేలు ఉంటుందని రూ.3 లక్షల 10 వేలు బ్యాంక్ రుణం వస్తుందని అంటున్నారు. ఇదే క్రమంలో డబుల్ బెడ్ రూం ఫ్లాట్ 430 (చదరపు అడుగులు)గల గృహం రూ.7 లక్షల 43 వేలు నిర్మాణ వ్యయం అవుతుందని, దీనికి లబ్ధిదారుడి వాటా లక్ష రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రెండు రకాల సింగిల్ బెడ్‌రూం ఫాట్లు, ఒక రకం డబుల్ బెడ్ రూం ఫ్లాట్‌ను ఏపీటిడ్‌కో రూపకల్పన చేసింది. దీనికిగానూ కేంద్ర ప్రభుత్వం రూ.1.50 లక్షలు, రాష్ట్ర ప్రభుత్వం మరో రూ.1.50 లక్షలు లబ్ధిదారులకు ఇస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. మిగిలిన నిర్మాణ ఖర్చులు బ్యాంక్ నుంచి రుణంగా తీసుకొని కిస్తీల రూపంలో 5 నుంచి 25 ఏళ్లలోపు బకాయిలు తీర్చుకునేలా ఏపీటిడ్‌కో ఏర్పాట్లు చేస్తోంది.

దుర్గగుడిలో సామూహిక వరలక్ష్మి వ్రతం



వరలక్ష్మిగా దర్శనమిచ్చిన దుర్గమ్మ

ఇంద్రకీలాద్రి : శ్రావణ మాసం సందర్భంగా శుక్రవారం ఇంద్రకీలాద్రిపై సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని నిర్వహించారు. మహా మండపంలో ఆరో అంతస్తులోని అమ్మవారి ఉత్సవమూర్తి వద్ద ముత్తైదువులు వరలక్ష్మి వ్రతాన్ని ఆచరించారు. ఆలయ ఈవో సూర్యకుమారి, ధర్మకర్తల మండలి సభ్యులు కె.సూర్యలత, సీహెచ్.సాంబసుశీలాదేవి వ్రతంలో పాల్గొన్నారు. రూ.1500 టికెటు కొనుగోలు చేసిన ఉభయదాతలతో పాటు 380 మంది ముత్తైదువులు వ్రతాన్ని జరిపారు. శ్రావణ మాసం ఆఖరి శుక్రవారం కావడంతో ఇంద్రకీలాద్రిపై రద్దీ కనిపించింది. నూతన వధూవరులతో పాటు వారి కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున ఇంద్రకీలాద్రికి తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

ఓపెన్ ఫోరంలో 6 దరఖాస్తులకు అనుమతి



ఓపెన్ ఫోరంలో దరఖాస్తులు పరిశీలిస్తున్న అధికారులు

విజయవాడ : ఏపీ సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఓపెన్ ఫోరం కార్యక్రమంలో 6 దరఖాస్తులకు ప్రాథమిక అనుమతి మంజూరు చేశారు. భవనాలు, లేఅవుట్లు దరఖాస్తులను అధికారులు స్వయంగా పరిశీలించి అన్ని నిబంధనలు పాటించిన వారికి అప్పటికప్పుడే ప్రాథమిక అనుమతి మంజూరు చేశారు. మొత్తం 9 దరఖాస్తులు రాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 6 దరఖాస్తులకు అనుమతులు మంజూరు చేసి, మరో 3 దరఖాస్తులకు అదనపు సమాచారం కోరారు. వీటిలో భవనాల అనుమతుల కోసం 4 దరఖాస్తులురాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 3 దరఖాస్తులను ఆమోదించారు. ఒక దరఖాస్తుకు అదనపు సమాచారం కోరారు. రిలీజ్ ఆఫ్ మార్టిగేజ్ ఏరియా ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ కోసం 3 దరఖాస్తులు రాగా నిబంధనలకు అనుగుణంగా ఉన్న 2 దరఖాస్తులను ఆమోదించి సర్టిఫికెట్లను జారీ చేశారు. ఒక దరఖాస్తుకు అదనపు సమాచారం కోరారు. ప్రొవిజినల్ లేఅవుట్ల అనుమతుల కోసం ఒక దరఖాస్తు రాగా అదనపు సమాచారం కోరారు. ప్లాట్ల డివిజన్ కోసం 1 దరఖాస్తు రాగా ఆమోదించారు. కార్యక్రమంలో ఏపీ సీఆర్‌డీఏ డెవలప్‌మెంట్ ప్రమోషన్ విభాగం డైరెక్టర్ వి.రాముడు, జాయింట్ డైరెక్టర్లు కె.ధనుంజయ్‌రెడ్డి, బాలాజీ పాల్గొన్నారు.

ఈ–దగా యాప్‌తో నూలు దిగుమతి

ఎన్‌హెచ్‌డీసీ కార్పొరేషన్ విజయవాడ చీఫ్ మేనేజర్ గణేష్

పెడన : నూలు కావాల్సిన చేనేత కార్మికులు, సొసైటీలు ఈ–దగా యాప్ ద్వారా నూలును దిగుమతి చేసుకునే వెలుసుబాటు ఉందని నేషనల్ హ్యాండ్‌లూమ్ డెవలప్‌మెంట్ (ఎన్‌హెచ్‌డీసీ) కార్పొరేషన్ విజయవాడ చీఫ్ మేనేజర్ గణేష్ తెలిపారు. స్థానిక మార్కండేయ సొసైటీలో జరిగిన సమావేశంలో గణేష్ మాట్లాడుతూ స్మార్ట్‌ఫోన్ ద్వారా ఈ–దగా యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకున్న తరువాత చిరునామాను స్పష్టంగా నమోదు చేస్తే పార్శిల్ ద్వారా నూలు అందించడానికి వీలుంటుందన్నారు. నూలును కార్మికులకు సులభంగా అందించడానికి ఈ యాప్‌ను రూపొందించినట్లు వివరించారు. అసిస్టెంట్ మేనేజర్ ప్రభ తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంతి మందిరంగా యాగశాల!

- అధికారుల నిర్లక్ష్యంతో ఈ పరిస్థితి
- ప్రాధాన్యత కోల్పోతున్న యాగశాల



హోమగుండంపై కూర్చున్న భక్తులు



హోమగుండం వద్ద విడిచిన చెప్పులు



యాగశాలలో దేవతా విగ్రహాలు ఉంచే ప్రదేశంలో భక్తుల విశ్రాంతి

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమం) : దుర్గమ్మ దర్శనానికి విచ్చేసే భక్తులకు సేద తీరేందుకు దేవస్థానం సరైన వసతులు కల్పించకపోవడంతో యాగశాలే విశ్రాంతి మందిరమవుతోంది. ఎంతో పవిత్రంగా ఉండాల్సిన యాగశాల ఆలయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అపవిత్రమవుతోందనే వాదనలు వినిపిస్తున్నాయి. మహామండపం సమీపంలోని గోశాల వద్ద దేవస్థానం యాగశాల ఏర్పాటు చేసింది. ఈ యాగశాలలో దేవస్థానం తరుచూ హోమాలు, యాగాలు నిర్వహిస్తోంది. అయితే మిగిలిన కాలంలో యాగశాలను సరిగా పట్టించుకోకపోవడంతో భక్తులు తమ విశ్రాంతి మందిరంగా మార్చుకుంటున్నారు. సుదూర ప్రాంతాల నుంచి విచ్చేసిన భక్తులు 7 అంతస్తులు మెట్లు ఎక్కి అమ్మవారి దర్శనం పూర్తి చేసుకుని కిందకు దిగిన తర్వాత సరైన వసతి సదుపాయం లేదు. దీంతో మహా మండపం పక్కనే ఉన్న యాగశాలలోకి చేరి పిల్లాపాపలతో సేద తీరుతున్నారు. యాగశాలలో ఉత్సవ మూర్తులు, కలశ ప్రతిష్ట చేసే ప్రదేశంలో నిద్రపోతున్నారు. మరో వైపున హోమగుండాలపైనే కూర్చుంటూ, అక్కడే చెప్పులను విడిచి పెడుతున్నారు. సాధారణంగా యాగాలు, హోమాలు నిర్వహించే ప్రదేశంలోకి దేవస్థాన అర్చకులు మినహా ఇతరులను అనుమతించరు. అటువంటిది సాధారణ భక్తులు ఆ ప్రదేశంలోకి వెళ్లడమే కాకుండా అక్కడే చెప్పులు విప్పడం, సేద తీరడం చేస్తున్నారని, ఇటువంటి చర్యలను నిలుపుదల చేసేలా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుతున్నారు.

వ్రత వైభవం.. ఆధ్యాత్మిక పరిమళం



వరలక్ష్మి వ్రతంలో సుధారెడ్డి, విజయలక్ష్మి, సుమలత



- డోకిపర్రులో సామూహిక వరలక్ష్మి వ్రతం
- 5 వేల మంది మహిళా భక్తులతో ఆధ్యాత్మిక శోభ
- అలరించిన నృత్య ప్రదర్శనలు

డోకిపర్రు (గుడ్లవల్లేరు) : డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో చివరి శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మీదేవికి స్వామివారి దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్త, మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కృష్ణారెడ్డి సతీమణి సుధారెడ్డి, ఆలయ నిర్వాహకులు పురిటిపాటి వీరారెడ్డి సతీమణి విజయలక్ష్మి, పీవీ సుబ్బారెడ్డి సతీమణి సుమలత ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేదపండితుల ఆధ్వర్యంలో శతసహస్ర కలాశాభిషేకాలను జరిపారు. లక్ష్మి కుంకుమార్చనలో అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొన్నారు. భూదేవి అమ్మవారిని విశేష పుష్పాలతో అందంగా అలంకరించి వేదమంత్రోచ్చారణ నడుమ పండితులు పూజలు నిర్వహించారు. జిల్లా నలుమూలల నుంచి ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి 5 వేల మంది వరకు హాజరైన మహిళా భక్తులకు సుగంధ ద్రవ్యాలతో పాటు లక్ష్మీదేవి రూపును సుధారెడ్డి, విజయలక్ష్మి, సుమలత చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నృత్య ప్రదర్శనలు భక్తులను అలరించాయి. స్వామివారి ఆలయ ప్రాంగణం రంగురంగుల విద్యుద్దీపాలతో కనువిందు చేసింది.



సామూహిక వరలక్ష్మి వ్రతంలో మహిళా భక్తులు

'బార్' పంతం.. మహిళ జాగృతం!

- ప్రసాదంపాడులో బార్‌కు వ్యతిరేకంగా దళిత మహిళల ఆందోళనలు
- 48 రోజులుగా నిరసన కొనసాగింపు
- దళిత మహిళలపై అల్లరిమూకలతో దౌర్జన్యాలు
- అధికార పార్టీ మహిళా కార్పొరేటర్ పేరుతో బార్ లైసెన్స్



బార్ పెట్టిన ప్రాంతంలో ధర్నా చేస్తున్న స్థానికులు

ఆమె ప్రజాప్రతినిధి.. పేదల సమస్యల్ని పరిష్కరించాల్సిన ఆమె దళిత మహిళలతో కన్నీరు పెట్టిస్తోంది. ఆమె పేరుతో బార్ లైసెన్స్ తీసుకొని దళితవాడలో ఓపెన్ చేసింది. ఇళ్ల మధ్యకు బార్ రావడంతో తమ పచ్చని సంసారాలు ఛిన్నాభిన్నం అవుతాయని మహిళలు ఆందోళనకు దిగారు. 48 రోజులుగా బార్‌కు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్నారు. భయపెట్టాలని చూశారు.. డబ్బు ఆశ చూపారు.. అయినా ఆ మహిళల సంకల్పం సడలలేదు.

సాక్షి, అమరావతిబ్యూరో : నిబంధనల పేరు చెప్పి మద్యం షాపులు, బార్లు నివాసాల మధ్యకు వచ్చేశాయి. విజయవాడ రూరల్ ప్రాంతం ప్రసాదంపాడు జాతీయ రహదారి పక్కనే ఉండే బార్ స్థానిక దళితవాడకు చేరింది. జిల్లా మంత్రికి సమీప బంధువు, టీడీపీ మహిళా కార్పొరేటర్ పేరుతో ఉన్న బార్ కావడంతో గ్రామ పెద్దలతో పాటు అధికారులు స్థానిక మహిళల అభ్యంతరాలను పట్టించుకోలేదు. దళిత కాలనీలో నాలుగు చర్చిలు, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ స్కూల్, దేవాలయాలతో ఉండే ఆ ప్రాంతంలో బార్ ఏర్పాటు స్థానిక మహిళలకు ఆగ్రహం తెప్పించింది.

పట్టించుకోని అధికారులు

దళితవాడలో బార్ ముందస్తు ఏర్పాట్లనే మహిళలు అడ్డుకున్నారు. బార్ ప్రారంభం కాకముందే ఎక్సైజ్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. అయినా కూడా అధికార పార్టీ నేతలకు చెందినది కావడంతో దళిత మహిళల ఆవేదన అరణ్యరోదనగా మిగిలింది. బార్‌కు అనుమతి ఇవ్వడం షాపు ప్రారంభించడం చకచకా జరిగిపోయాయి. దీంతో స్థానిక అభ్యుదయ మహిళా మండలి సారథ్యంలో దళిత కాలనీలో మహిళలంతా ఏకమయ్యారు. 48 రోజులుగా రోజుకోవిధంగా విన్నూత తరహాలో నిరసనలు, ఆందోళనలు కొనసాగిస్తూనే ఉన్నారు.

పంతంతోనే..

పసాదంపాడులో దశాబ్దాలుగా అగ్రకుల పెత్తందారుల కనుసన్నల్లో పాలన సాగుతోంది. వారు ఏమి చేసినా అడ్డుచెప్పేవారే లేరు. దీంతో దళితకాలనీలో బార్ ప్రారంభించినా మమ్మల్ని ఎదిరించే ధైర్యం వారికి ఉండదని భావించారు. కానీ అక్కడ సీన్ రివర్స్ అయింది. దళిత మహిళలంతా ఏకం కావడంతో అధికార పార్టీ నేతలకు పంతం పెరిగింది. అక్కడే బార్ కొనసాగించాని పట్టుదలతో కోర్టు మెట్లు ఎక్కారు. న్యాయస్థానం సైతం ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోమని చెప్పినా వారు ఖాతరు చేయలేదు. పోలీసులతో బెదిరించారు.. మహిళలకు డబ్బులు ఎర వేసి, వారి పిల ...లకు ఉద్యోగాలు ఇప్పిస్తామని ఆశచూపారు.. కానీ వారు లెక్కచేయకపోవడంతో రౌడీ మూకలను రంగంలోకి దించి దౌర్జన్యాలు చేయించారు.

పోలీసులు కాపలా..

శాంతి భద్రతల విషయంలో సిబ్బంది కొరతతో ఇబ్బందిపడే పోలీసులు మాత్రం అధికార పార్టీ నేతల బార్‌కు కాపలా ఉండాల్సివస్తోంది. బార్ వద్ద గొడవలు జరుగుతాయేమోనని ముందస్తు చర్యల్లో భాగంగా పోలీసు పికెట్ ఏర్పాటు చేయడం గమనార్హం.

దళితులమని పట్టించుకోలేదు



ఇళ్ల మధ్య బార్‌ను వ్యతిరేకించడం నేరమా?. పోలీసులతో బెదిరించారు. 48 రోజుల పాటు మహిళలం ఆందోళన చేస్తుంటే ఒక్క అధికారి కూడా న్యాయం చేయలేదు. ప్రజాప్రతినిధులు పట్టించుకోలేదు. దళిత మహిళలు ఆందోళనలు ఎవరికీ పట్టవా?.

– మండల స్వర్ణ, అభ్యుదయ మహిళా మండలి అధ్యక్షురాలు

మహిళా కార్పొరేటర్ అయిఉండి..



మహిళా కార్పొరేటర్‌గా ఉండి సాటి మహిళల బాధలు పట్టించుకోవటం లేదు. కేవలం మద్యం వ్యాపారమే ముఖ్యమైనట్లుగా వారు వ్యవహరించడం దారుణం. నలభైఎనిమిది రోజులుగా మహిళలు రోడ్డెక్కి ఆందోళనలు చేస్తుంటే ఏ ఒక్కరూ న్యాయం చేయలేదు. దళిత మహిళంటే అధికారులకు అంత చులకనా?.

– దూరు జ్ఞానవతి, స్థానిక దళిత మహిళ

21న శివగిరిపై విశేష మహారుద్రాభిషేకం

మొగల్రాజపురం (విజయవాడ తూర్పు) : శివగిరిపై ఉన్న 32 అడుగుల పంచముఖ శివలింగానికి సోమావతి అమావాస్య సందర్భంగా ఈ నెల 21వ తేదీ ఉదయం 7.30 నుంచి 9 గంటల వరకు విశేష మహారుద్రాభిషేకం నిర్వహించనున్నట్లు శివగిరి వ్యవస్థాపకుడు మల్లికార్జునశర్మ ఒక ప్రకటనలో తెలిపారు. పంచామృతాలు, బిల్వ పత్రాలు, పారిజాతాలు, తెల్లజిల్లేడు లేదా తెల్ల గన్నేరు పూలు, చామంతి పూలతో రుద్రాభిషేకం జరుగుతుందని తెలిపారు. భక్తులు స్వయంగా పాల్గొని ఈ రుద్రాభిషేకం చేయవచ్చని, మహాశివరాత్రి రోజు చేసే శివారాధన కన్నా అధిక ఫలితం ఈ సోమావతి అమావాస్య రోజున శివుడ్ని పూజిస్తే కలుగుతుందని మల్లికార్జునశర్మ పేర్కొన్నారు. మహారుద్రాభిషేకాన్ని పేస్‌బుక్‌లో శివగిరి విజయవాడ లైవ్‌లో ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షించవచ్చన్నారు.

వరలక్ష్మీ.. నమోస్తుతే!

పెనుగంచిప్రోలు తిరుపతమ్మ ఆలయంలో శ్రావణశోభ



తిరుపతమ్మ ఆలయంలో వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్న మహిళలు, యువతులు

పెనుగంచిప్రోలు : అష్టైశ్వర్యాలు, పాడిపంటలు, పసుపు కుంకుమలతో నిండు నూరేళ్లు వర్ధిల్లేలా దీవించమని కోరుతూ మహిళలు అమ్మవారిని వేడుకున్నారు. పెనుగంచిప్రోలు శ్రీతిరుపతమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా నిర్వహించిన సామూహిక వరలక్ష్మీ వ్రతాల్లో సుమారు రెండు వేల మంది మహిళలు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. వేద పండితులు, పురోహితులు, ఆలయ ప్రధాన అర్చకులు వేద మంత్రోచ్ఛరణల నడుమ శాస్త్రోక్తంగా వ్రతాన్ని మహిళలచే వైభవంగా నిర్వహించారు. మహిళలు కేవలం కలశం మాత్రమే తెచ్చుకోగా వ్రతానికి కావాల్సిన పూజా సామాగ్రిని దేవస్థాన సిబ్బందే సమకూర్చారు. వ్రతాల్లో పాల్గొన్న మహిళలకు జాకెట్ ముక్క, పూజ చేసిన అమ్మవారి రూపు అందజేశారు. వ్రతం అనంతరం అందరికీ ప్రసాదాలు పంపిణీ చేశారు. ఆలయ ఈవో మంచనపల్లి రఘునాథ్, చైర్మన్ కర్ల వెంకటనారాయణ, డీఈ రమ, ఏఈవోలు మేడా గోపాలరావు, జంగం శ్రీనివాసరావు, పాలకవర్గ సభ్యులు, సిబ్బంది, పాల్గొన్నారు.

అభయమేదమ్మా..



వందలాది మంది అధికారులు.. పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు.. నిత్యం పర్యవేక్షించే సెక్యూరిటీ నిఘా.. ఇంతమంది ఉన్నా దుర్గగుడి భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..? అంటే అవుననే అనిపిస్తుంది. దుర్గగుడి వంటశాల నుంచి ఓ ప్రైవేట్ వివాహానికి వందమందికి సరిపడా భోజనం అక్రమంగా సరఫరా అయ్యింది. ఏ సెక్యూరిటీ అధికారి ఇదేంటని ప్రశ్నించకుండానే కొండ దాటింది. చివరికి సీసీ కెమెరాల్లో ఈ విషయం బయటపడింది. దీని వెనుక కథ ఎలా ఉన్నా.. ప్రస్తుతం భక్తుల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఓ వంటశాలకే పటిష్ట నిఘా పెట్టలేని అధికారులు భక్తులను ఏం కాపాడతారనే అనుమానాలు కలుగుతున్నాయి.

- దుర్గగుడి అధికారులూ.. భద్రతపై దృష్టిపెట్టండి
- వంటశాలపైనే నిఘా లేదు.. భక్తుల మాటేంటి?
- సెక్యూరిటీ సిబ్బంది ఎంతవరకు పనిచేస్తున్నారు?
- మధ్యాహ్నం ఒంటిగంట తరువాత పరిస్థితి ఏంటి?

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గగుడిపై నిఘా నేత్రాలు మసకబారుతున్నాయి. అమ్మ సన్నిధిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు దేవస్థానం భారీగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినా అక్రమాలు ఏమాత్రం ఆగట్లేదు. ఎస్పీఎఫ్ సిబ్బంది, పోలీసులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహిస్తుంటారు. ఏటా భద్రత ఏర్పాట్లకు దేవస్థాన అధికారులు రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. అయినా అంతా మొక్కుబడి తంతుగానే సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల నగలు, నగదు క్యూలైన్‌లో చోరీకి గురవుతున్నా అడ్డుకట్ట వేయలేని పరిస్థితి. తాజాగా అమ్మవారి నివేదనలు తయారుచేసే వంటశాలలో బయట ఓ వివాహ వేడుకకు వంటలు సిద్ధంచేసి పంపిన ఘటన చర్చనీయాంశమైంది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అనేక వ్యవహారాల్లో దేవస్థాన సిబ్బందితో సెక్యూరిటీ మిలాకత్ కావడం వల్లే ఇలా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

క్యూలైన్‌లో తనిఖీలు నిల్


అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ప్రతి భక్తుడినీ మెటల్ డిటెక్టర్ ద్వారానే క్యూలైన్‌లోకి అనుమతిస్తారు. ఆ భక్తుడి వెంట తెచ్చుకునే సామగ్రిని హ్యాండ్ డిటెక్టర్‌తో తనిఖీ చేయాలి. అయితే, కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ మాత్రమే క్యూలైన్‌లో తనిఖీలు చేస్తారు. ఆ తరువాత సెక్యూరిటీ సిబ్బంది కనిపించరు. ఎక్స్ సర్వీస్‌మెన్ నిర్వహించే ఈ విధులకు తగినంత మంది సిబ్బందిని నియమించడంలో అలయ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. గతంలో అమ్మవారి ఆలయానికి వచ్చేందుకు నాలుగైదు మార్గాలు ఉండగా, ప్రస్తుతం మహామండపం మీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉంది. అయినా సరే.. దేవస్థాన అధికారులు తనిఖీల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి.

నిత్యం చోరీలే..

భక్తులు అమ్మవారిని దర్శించుకోకుండానే నిలువు దోపిడీ సమర్పించుకోవాల్సి వస్తోంది. భక్తులు తమ నగదు, నగలను హ్యాండ్‌బ్యాగ్‌లలో భద్రపరుచుకున్నా వాటిని చాకచక్యంగా చోరీకి పాల్పడే ముఠాలు ఆలయ ప్రాంగణంలో తిరుగుతున్నా అటు పోలీసులు గానీ, ఇటు సెక్యూరిటీ సిబ్బంది గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. శుక్రవారం, పండుగ రోజుల్లో పర్సులు, నగదు చోరీలు జరుగుతూనే ఉన్నాయి.

సీసీ కెమెరాలు ఉన్నా.. ఉపయోగం సున్నా..

ఆలయంలో మొత్తం 70 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని నిరంతరం పర్యవేక్షించాల్సిన సిబ్బంది అలసత్వంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 20 మంది హోంగార్డులు, మరో 80 మంది ప్రైవేట్ సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిలో అనేక మందిని పలు విభాగాల్లో పనుల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.




హంసలదీవి సాగరతీరం శుక్రవారం సాయంత్రం సినీసంద్రమై... ఇటీవల విడుదలైన 'జయ జానకి నాయక' చిత్ర విజయోత్సవం ఇక... వైభవంగా నిర్వహించారు. దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత వి... రెడ్డి పర్యవేక్షణలో చిత్రం విజయోత్సవ సంబరాలను అభిమానుల ... జరిపారు. హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ పాల్గొని తనదైనశైలిలో డైలాగు... రినీ ఆకట్టుకున్నారు. హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అ... ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నటుడు జగప... భరితంగా ప్రసగింస్తూ ప్రేమ కంటే పరువే ముఖ్య... డైలాగ్‌కు అభిమానులు చప్పట్ల వర్షం కురిపించారు... నటించిన వాణీవిశ్వనాథ్, తరుణ్ అరోరా, నంద... సుబ్రహ్మణ్యం, భరణి ఈ వేడుకలో పాల్గొన్నార... యూనిట్‌కు అభిమానులు పూలవర్షంతో స్వాగతం ప... సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ లక్ష్మీ... త్రిపాఠి.. నటుల పేర్లుతో ప్రత్యేకం... జ్ఞాపికలను వారికి...

– కోడూ...

అభివాదం చేస్తున్న హీరో బెల్లంకొండ శ్రీను

ఛాయాచిత్రాలే



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం

భవానీపురం (విజయవాడ ప... నాలుగా నిలుస్తాయని శాసన... అన్నారు. ఫొటోగ్రాఫర్లు తావ... సాయంతో భద్రపరిస్తే వారి ... చెప్పారు. ఏపీ ఫొటోగ్రఫీ అక... న్నారు. ఏపీ ఫొటోగ్రఫీ అకా... తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జర... గించారు. భవిష్యత్‌లో తెలుగ...

శాసనసభ ఉప స...

రావాలని ఆకాంక్షించారు. న... మాట్లాడుతూ ఛాయాచిత్రాలు... వారమన్నారు. ప్రస్తుతం ఫొ... కుందని చెప్పారు. కళాశాలల్లో... ప్రవేశపెడితే యువత ఉపాధి... రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి... డుతూ కాలప్రవాహాన్ని కొన్ని... చిత్రాలేనన్నారు. అకాడమి ప్ర... అకాడమీ గురించి వివరించా...

...ు ఎగసిపడింది.
...్కడ అంగరంగ
...ుర్యాల రవీంద్ర
...కేరింతల మధ్య
...లు చెప్పి అంద
...ందచందాలతో
...తిబాబు ఉద్వేగ
...మంటూ చెప్పిన
... ఈ సినిమాలో
...ు, జయప్రకాష్,
...ు. తొలుత చిత్ర
...లికారు. శాసన
...్మీకాంతం, ఎస్పీ
...ంగా ముద్రించిన
...కి అందించారు.
...ారు (అవనిగడ్డ)

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. పక్కన బోయపాటి శ్రీను, బుద్ధప్రసాద్, బెల్లంకొండ శ్రీను





వాణీ విశ్వనాథ్



నటుడు భరణి



స్మైలీ.. సెల్ఫీ..

వైభవంగా వేడుక

అభిమానులకు జగపతిబాబు అభివాదం

భవితకు శాసనాలు

...శ్చిమ) : ఛాయాచిత్రాలే భావితరాలకు శాస
...సభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్
...ు తీసిన ఛాయాచిత్రాలను అకాడమి
...తరువాత వచ్చేవారికి ఉపయోగపడతాయని
...ాడమికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుంద
...డమీ స్వర్ణోత్సవాల సందర్భంగా శుక్రవారం
...గిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసం
...ు ఛాయాచిత్రకారులకు పద్మశ్రీ అవార్డు

...భాపతి మండలి బుద్ధప్రసాద్


...సాపురం ఎంపీ గోకరాజు గంగరాజు
...ు లేకపోతే వెయ్యేళ్లు వెనుకబడి ఉండే
...ోగ్రఫీ ఎంతో ప్రాముఖ్యత సంతరించు
...్లీ, యూనివర్శిటీల్లో ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా
...కి దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్
...సమితి సీఈవో విజయభాస్కర్ మాట్లా
...క్షణాలపాటు శాశ్వతం చేసేది ఛాయా
...ధాన కార్యదర్శి తమ్మా శ్రీనివాసరెడ్డి
...ు.



అవార్డు గ్రహీతలతో బుద్ధప్రసాద్, గోకరాజు గంగరాజు తదితరులు

అవార్డుల ప్రదానం

ఈ సందర్భంగా అకాడమీ కోశాధికారి రావూరి విజ్ఞానశర్మకు 'హానరరీ ఫెలో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమి అవార్డు–2017'ను, పద్మశ్రీ టి.కాశీనాథ్ మెమోరియల్ అవార్డును ఐఐపీసీ ఫౌండర్ డాక్టర్ ఓపీ శర్మకు, దత్తా కోప్‌కార్ మెమోరియల్ అవార్డును ఏపీపీఏ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవీంద్రనాథ్‌కు, డాక్టర్ భగవాన్‌దాస్ మెమోరియల్ అవార్డును కె.విశ్వేందర్‌రెడ్డికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాలక్ష్మి గ్రూప్ చైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, సీసీవీఏ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, అకాడమీ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం



ఆనంద యోగం



ఉచిత శిక్షణ శిబిరంలో యోగాసాధన

- దశాబ్దాలుగా ఉచిత యోగా శిక్షణ
- ఇప్పటివరకు 20వేల మందికి..
- ప్రత్యేకంగా నిలుస్తున్న నరసరావుపేటలోని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం

నరసరావుపేట ఈస్ట్ : యోగా.. ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఈ మాట మార్మోగిపోతోంది. ఆరోగ్యమంతమైన జీవనానికి ఇది చక్కటి మార్గం. ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న యోగాను దశాబ్దాలుగా ఉచితంగా నేర్పిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని శ్రీపట్టాభిరామస్వామి వారి దేవాలయంలో ఈ యోగాభ్యాసం జరుగుతోంది. ఎనిమిదేళ్ల నుంచి 80 సంవత్సరాల వరకూ అందరూ ఇక్కడ యోగా ఉచితంగా నేర్చుకుంటున్నారు. మంగళగిరి కేంద్రంగా యోగాచార్యులు ఆతుకూరి వెంకటేశ్వర యోగ గురూజీ ఆధ్వర్యంలో 1944లో ఇది ఏర్పాటైంది. నరసరావుపేటలో ఇప్పటివరకు 136 శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఒక్కో శిక్షణా శిబిరం 28 రోజుల పాటు జరుగుతుంది. ఈ శిబిరంలో 42 రకాల ఆసనాలు, ప్రాణాయామం, యోగ ముద్రలు, ఆరోగ్య సూత్రాలు, ఆధ్యాత్మిక ఉపదేశాలు ఇస్తారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఇక్కడ నేర్పించే యోగా ద్వారా ఉపశమనం కూడా లభించింది.

ఇక్కడ నేర్పించేవి..

ఉచిత యోగా శిక్షణలో యోగసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయి. శరీరం సమస్థితిలో ఉంటూ మనసు చెప్పిన అంశాన్ని తూచా తప్పకుండా పాటించేలా వివిధ రకాల ఆసనాలు నేర్పుతారు. ఈ ఆసనాల ద్వారా శారీరక రుగ్మతలను రూపుమాపే అవకాశం ఉంది. కంటిచూపు, థైరాయిడ్ లోపం, షుగర్ వ్యాధి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర దీర్ఘకాలిక రోగాలను సైతం యోగసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఒత్తిడిని తట్టుకునే శక్తితో పాటు దాదాపు 60 రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికిపైగా ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందారు.

ప్రతి సమస్యకు యోగాతో పరిష్కారం

మంగళగిరి యోగ కేంద్రంలో ఆవాస యోగ శిక్షణ తీసుకుని పట్టణంలోని కేంద్రాన్ని నిర్వహిస్తున్న కూనిశెట్టి వెంకటజనార్ధన గురూజీ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు. ఇక్కడి 14వ బ్యాచ్ సమయంలో తన భార్యను శిబిరంలో చేర్పించేందుకు వచ్చిన గురూజీ యోగా పట్ల ఆసక్తితో శిక్షణ తీసుకుని, 26వ బ్యాచ్ నాటికి తానే యోగా గురువై.. 110కి పైగా ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఉత్తమమైన జీవనానికి యోగ సాధన అత్యుత్తమ మార్గమని ఆయన చెబుతారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యను తన దృష్టికి తీసుకు వస్తారని, శిబిరం ముగిసే నాటికి దాని నుంచి విముక్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు. – కూనిశెట్టి వెంకటజనార్ధన్ గురూజీ



■ **Kids Special Education :** మీ పిల్లలకు చదవటం, వ్రాయటం, లెక్కలు గుర్తుపెట్టు కోవడం, వారికి ఏకాగ్రతను నేర్పబడును. డోర్నక ల్ రోడ్, VJA-2 ✆ 95333 36419 [B-584471]

■ **BACKLOGS? DETAINTED?** B.Tech, Diploma, Any Degree, P.G., Inter, 10th, D/B Pharmacy, Ph.D In 6months, Tutions : B.Tech, Diploma, Inter. ✆ 9014122266 [B-581145]

■ **Inter/Degree one sitting** Direct 10th B.E.,B.Tech., M.C.A., M.B.A.,B.Ed., M.Ed., B.A., B.Com.,Diploma & P.G. Cont : 81848 04474, 95738 86603. [P-73]

FOR SALE
PHARMACY COLLEGE EQUIPMENT FOR SALE
8790654937
9703760504

TRAINING

■ **ప్రభాస్ కాలేజ్ VJA : Distance లో** BA, B.Com., B.Sc., BBA, BHM, MA, M.Com. M.Sc., MHRM, MBA, MCA, BLiS, MLiS, UNIV. ఫీజు మాత్రమే. ఎగ్జామ్స్ Dec-2017✆0866-2532525, 94418 02525, [B-446]

COMPUTERS





FLAT FOR SALE

■ **VJA,** సింగ్‌నగర్, ఫ్లైవర్ ప్రక్కన పెట్రోలు బంకు వెనుక వైపు 2 & 3 B/R ఫ్లాట్స్ POP సీలింగ్, ఉడ్‌వర్క్, లిఫ్ట్, జనరేటర్, లోను సౌకర్యంతో అమ్మకం ✆ 77027 03975, 90143 53734 [B-456]

■ **MACHILIPATNAM 2 BHK, 3 BHK** Ready to Move in Flats at Affordable Prices Near Koneru Centre, Kojjilipet. ✆ 95534 75716. [B-609385]

■ **R.R. పేట & గొల్లపూడి ఆంధ్ర హాస్పిటల్ &** సోనోవిజన్ దగ్గరలో గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్న 2 & 3 B/R ఫ్లాట్స్ జనరేటర్, లిఫ్ట్, కార్ పార్కింగ్ తో అమ్మకం. ✆ 9182324844, 9553243777. [B-609294]

■ **Penamaluru - CRDA approved** ready to occupy 1266 Sft. E/F 2 BHK Flat at Srihari Gardens @ Rs. 2,700/- Sft. Cont: ✆ 70329 00579 [B-995]

■ **VIJ :** నిడమానురు మెయిన్ రోడ్డు అతి దగ్గర లో **2B/R** ఫ్లాట్ అమ్మకానికి గలదు. స్కూటర్ పార్కింగ్ మాత్రమే. బ్యాంకు లోన్ సౌకర్యం గలదు. రేటు: 26 **Laks** సంప్ర: 9701483087 [C-617237]

■ 2BHK, 4TH ఫ్లోర్ 1200+100 SFT పార్కింగ్, 20 Sq yards, land N/E SBI కాలనీ, సిద్ధార్థ నగర్, పర్నిష్డ్ Rs:45L CON: 7732099988, 8465961448 [C-617238]

■ **Gannavaram, Vijayawada, Sai Constru** ctions, 2 BHK DLX Flats, Ready to Occupy, CRDA Approval 100% Vaastu, Gated Comm. Cly. Ph: 9866721519, 8341975487. [HA-9432]

HOUSE FOR SALE

■ **విజయవాడ, పాయకాపురం, సుందరయ్యనగర్‌లో** 10 అడుగుల రోడ్డు, దక్షిణం ఫేస్, ప్లానింగ్‌తో 72 గజాలలో ఉన్న 2 అంతస్తుల బిల్డింగ్ అమ్మకం. 28 లక్షలు (స్పాట్ క్యాష్) ✆ 9154976487. [B-599204]

■ **కానూరు మహదేవపురం కాలనీ దగ్గర్లో** 140 Sq Yds W/F స్థలంలో న్యూ జి+1 ఇండివిడ్యువల్ బిల్డింగ్ అమ్మబడును. సంప్ర|| ✆ 9491001333. [B-609429]

■ **యనమలకుదురు, డొంకరోడ్డులో** 140 చ.గ. లలో తూర్పు ఫేసింగ్‌తో, గ్రౌండ్, ఫస్ట్ ఫ్లోర్స్ గల డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అమ్మకం. సంప్ర: ✆ 97016 96418, 8074843326. [B-601296]

PLOT FOR SALE

■ శ్రావణమాసం ఆఫర్ : 10 గ్రా|| గోల్డ్+ రిజి.ఫ్రీ. నున్నకి 5 కి.మీ. దూరంలో హైవేకి (150 మీటర్లు) దగ్గర్లో ప్లాట్స్. గజం 7200 విలువ చేసేది. కేవలం 4,300/-మాత్రమే✆ 9703767152,7416774365 [B-457]

■ కృష్ణాజిల్లా అమరావతికి దగ్గర కంచికచర్ల సమీపంలో చ||గ|| రూ. 2000 నుండి పూర్తి డెవలప్‌మెంట్‌తో ప్లాట్లు అమ్మకము. స్పాట్ రిజిస్ట్రేషన్. సంప్ర: ✆ 8143113399. [B-884180]

■ శ్రావణ మాసం ఆఫర్! 10గ్రా|| గోల్డ్ + రిజి|| ఫ్రీ. బందరు రోడ్డు-మంటాడ దగ్గర, బస్ రోడ్డు ఫేస్‌తో ఇంటి నిర్మాణ ప్లాట్లు & ఉరుటూరులో లోకాస్ట్ ఇంటి నిర్మాణ ప్లాట్లు. ✆ 8801803689. [B-599168]

■ **విజయవాడ బెంజి సర్కిల్‌కి కేవలం 6 కి.మీ.** దూరంలో అవనిగడ్డ బైపాస్‌రోడ్, ఇన్నర్ రింగ్‌రోడ్ దగ్గర ప్లాట్లు. చ||గ|| రూ. 4900/-, 8200/- మీ సొంతం. ✆ 95057 22843 [B-355]

■ **గొల్లపూడి, 183 చ||గ|| 20 లక్షలు,** 190 చ||గ|| 28 లక్షలు, 209 చ||గ|| 31 లక్షలు, 200 చ||గ|| 45 లక్షలు. సంప్ర: ✆ 8367001111. [B-599208]

■ **కేవలం 1,00,000/-కే ప్లాట్ స్వంతం చేసుకోండి** మిగిలినది సులభ వాయిదాలలో నెలకు 6,000/-లు (24 నెలలు) మైలవరం (చంద్రాల) నూజివీడు చ||గ|| 2,999/- ఈ ఆఫర్ కొద్ది రోజులు మాత్రమే. ✆ 99898 66935 [B-437]

■ **APరాజధానిలో**,SRM, VIT యూనివర్శిటీలకు చేరువలో CRDA అప్రూవల్ 114 ఎకరాల గేటెడ్ కమ్యూనిటి శ్రీ సిటి లే-అవుట్‌లో లోన్ సౌకర్యంతో విల్లాస్ & ఓపెన్ ప్లాట్స్‌పై 09490450177 [G-316]

■ **విజయవాడ దేవినగర్ DRWA No-24,** 84 Sqyds N/S Road, అన్నిడెవలప్‌మెంట్స్ తో PLOT అమ్మకమునకు కలదు సంప్ర: 9493244931 [H-595592]

TO-LET

■ **బందరు రోడ్డు రైల్వే రిజర్వేషన్ రోడ్డు** చివరన 1st & 2nd ఫ్లోర్‌లు ఒక్కొక్కటి 2550 చ||అ|| కలిగిన కమర్షియల్, ఆఫీసుల కొరకు & 3వ, 4 ఫ్లోర్‌లు నివాసమునకు అద్దెకు కలవు. ✆ 99638 63512, 97040 66313 [B-226]

TO-LET COMMERCIAL

■ **విజయవాడ బెంజికంపెనీ దగ్గర** NH ప్రక్కన శ్రీ రామ్‌నగర్ నందు 4200 Sft. గోడౌన్స్‌కు, కార్పొరేట్ ఆఫీసులకు అద్దెకు కలదు. ✆ 99080 46666, 97059 77715 [B-097]

BUILDING CONSTRUCTIONS

■ **కాంట్రాక్ట్ పద్ధతిలో ఇల్లు & ఇతర అన్ని రకముల** భవన నిర్మాణములు అత్యంత క్వాలిటీ మెటీరియల్‌తో అత్యంత ఆధునికముగా GF 1500/-, 1st F : 1300/-, 2nd F : 1400/- లకే చేయబడును. ✆ 89789 74468 [B-448]

ARCHITECH/ENGINEERS

■ **ఆన్‌లైన్ బిల్డింగ్ ప్లాను & అప్రూవల్స్** కార్పొరేషన్/CRDAపరిధిలో ఆన్‌లైన్అప్రూవల్ చేయించబడును. వాస్తు చూడబడును. Ln.N. సుధాకర్, Govt. ఆథరైజ్డ్ టెక్నికల్ పర్సన్ ✆ 93973 41745 [B-447]



■ **LED, LCD, ఫ్రిజ్‌లు, ACలు** అన్ని కంపెనీలు, సీనియర్ టెక్నీషియన్లతో మీ ఇంటి వద్దనే సర్వీస్ చేయబడును. స్పెషలిస్ట్ : LED, LCDలు, సోనీ ఎలక్ట్రానిక్స్ ✆ 74163 46036 [B-453]

BUSINESS OFFER



■ పెట్టుబడి పెట్టుకోగల్గి కంప్యూటర్ లేదా స్మార్ట్ ఫోన్ ఉన్నట్లయితే ప్రాజెక్ట్ వర్కు ద్వారా ప్రతినెలా అధిక ఆధాయం సంపాదించే అవకాశం. కరిముల్లా, CPT. 98485 07542, 84668 90923 [G-609588]

GOLD FINANCE



■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 99088 18688 [B-513]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట ధరకు కొనబడును. సంప్రదించండి. ✆ 70366 81069. [B-609466]



■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 81421 30517 [B-6185]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 95739 44799 [B-0059]

■ **బ్యాంకులు / సంస్థల నుండి తాకట్టు** పెట్టిన మీ బంగారాన్ని మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. సంప్రదించండి : ✆ 79933 17340 [B-6184]

■ **Gold Netic-** బంగారం బ్యాంకులో, ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి కొనబడును. మరియు మీపాత బంగారం కొనబడును. సంప్ర|| ✆ 9642796420, 9642796421 [O-595421]

HEALTH CARE



ఆయుర్వేదము

■ **జుట్టురాలుట, చుండ్రు, నొప్పులు, వాపులు, పైల్స్,** చర్మ, వాత సంబంధ వ్యాధులు, మూర్ఛ, స్త్రీ పురుష వ్యాధులు, ఉన్మాదం మొ|| ఎక్కడా తగ్గని వ్యాధులకు, మూలికా, నాటు వైద్యంకై సంప్ర ✆ 99636 67848 [B-609458]

WEIGHT LOSS

■ **5వారాలలో డైట్ లేకుండా 8-10 KG** ల బరువు, చేతులు,తొడలు,పొట్టసైజు, మలబద్ధకం, గ్యాస్ట్రిక్ ప్రాబ్లం, మోకాళ్ళ నొప్పులు తగ్గుతాయి. ఫోన్: 7386383627. [HA-14247]

జ్యోతిష్యాలయం




■ **శ్రీ సాయి జ్యోతిష్యాలయము. జ్యోతిష్యం అంటే** కంప్యూటర్, పుస్తకాలు చూసి చెప్పేది కాదు. పుట్టుకతో వచ్చిన హస్త, నుదుటిరేఖలు (తలరాతలు) బట్టి చెప్పేది. జ్యోతిష్యం స్త్రీ, పురుష. ✆ 94416 59274 [B-447]

BANQUET HALL



■ **Hotel Kosala: వివాహాది మరియు** ఇతర శుభకార్యములకు 5 Function / Conference Halls. 20-600 మంది వరకు కలవు. South India Shopping Mall ప్రక్కన, ఏలూరు రోడ్డు, విజయవాడ. ✆ 88855 32844, 88855 32877 [B-599170]



■ **Wanted Female teachers for** High School. Telugu, NS and Elementary & Kinder Garden, Machavaram Down, Vijayawada ✆ 80198 52592 [B-455]

■ **Wanted Primary (Nursery to 2nd** Class) Teachers. Fluency English & Study Teachers at Madhura nagar, VJA ✆ 97050 66878, 90104 52818 [B-454]

■ **విజయవాడ డబ్బావాలా కొరకు టూ** వీలర్ కలిగిన చురుకైన యువకులు కావలెను. Part Time only. జీతం + పెట్రోల్ ✆ 7893 640 640 [B-546]

■ **Wanted Receptionist &** Lecturers to teach B.Tech, Diploma, Inter All subjects vijayawada. ✆ 9014122266 [B-581146]

■ **ప్రముఖ రియల్ ఎస్టేట్ కంపెనీలో** పనిచేయుటకు M/F ఆఫీస్ ఇన్‌చార్జ్, అటెండర్స్, టెలీ కాలర్స్ కావలెను ✆ 92905 79585, 70132 95446 [B-1263]

■ **ప్రముఖ Idea షోరూం నందు పనిచేయుటకు** మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలీకాలర్స్ కావలెను. ఫిక్స్‌డ్ శాలరీ (or) కమీషన్ పద్ధతి కలదు ✆ 96669 86333, 8885 222 321 [B-599235]

■ **TMPL Solutions Require process** Associates with typing speed 40 wpm & Sales Associate for jio postpaid division min 1 yr exp. in Telecom post-paid product sale ✆ 70137 38882 [B-1239]

■ **విజయవాడ టైం హాస్పిటల్ దగ్గర్లో గల** ఆఫీస్ నందు 8 గం|| డ్యూటీ చేయుటకు అనుభవం గల సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. ✆ 95333 48491. [B-599180]

■ **కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో** మార్కెటింగ్ చేయుటకు లేడీ సేల్స్ మేనేజర్స్ కావలెను. Age : 18-35 yrs, (P/F Time) మంచి జీతం, వాహన సదుపాయం కలదు. Espionage Technologies ✆ 0866-6624959, 92462 92679 [B-451]

■ **ప్రముఖ సంస్థ నందు మార్కెటింగ్ చేయుటకు** ఎగ్జిక్యూటివ్స్, టెలీకాలర్స్ (M/F) Q: MBA, Degree, Age: 25 to 40Y. మంచి జీతం + ఇన్సెంటివ్స్. నో టార్గెట్స్. ✆ 91103 41480, 8367596843. [B-884219]

■ **Wanted Tally Persons, Sr.ఎకౌంటెంట్, ఆఫీస్ స్టాఫ్,** మార్కెటింగ్ స్టాఫ్, ప్యాకింగ్ బాయ్స్, హెల్పర్స్ కావలెను. స్టార్ కన్సల్టెన్సీ పటమట, బందరురోడ్డు, VJA ✆ 88855 58892 [B-480]

■ **మంచి జీతం వున్న జాబ్ కోసం ఎదురు** చూస్తున్నారా! Grow సంస్థ ద్వారా శిక్షణ మరియు ఉద్యోగ అవకాశాలు కల్పించబడును. సంప్ర|| ✆ 91777 63176, 90007 14836 [B-1748]

■ **రావ్ & రామ్ ఫర్నిచర్ సెంటర్ నందు** పనిచేయుటకు హెల్పర్స్, సేల్స్‌మెన్స్ కావలెను. లేపాక్షి ఎదుట, గాంధీనగర్, VJA-3 ✆ 92467 56569 / 2575829. [B-884456]

■ **అమరావతి హాస్పిటల్‌లో పనిచేయుటకు** ఒక ఫిమేల్ ల్యాబ్ టెక్నీషియన్ కావలెను. యనమలకుదురు లాకులు రోడ్డు, VJA. ✆ 93466 77816, 70132 66727. [B-599169]

■ **ఇంటి వద్దనే ఉండి చేసుకొనుటకు** Part Time / Full Time Works కలవు. Age Limit 18-30yrs. Contact: 90526 48657, 7799529013. [B-599175]

■ **మీ ఇంటివద్దనే ఉంటూ రికార్డ్స్ రైటింగ్** వర్క్స్ రాస్తూ అధికంగా సంపాదించుకోండి. వారం వారం పేమెంట్స్ Qlf : 10th ఆపైన, VJA ✆ 79938 21967, 88977 64285 [B-446]

■ **ప్రముఖ కంపెనీలో పనిచేయుటకు చదువుతో** నిమిత్తం లేకుండా మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్ M/F కావలెను. ఆకర్షణీయమైన జీతం + కమీషన్ ఇవ్వబడును. సంప్ర:94907 89174, 91332 95777 [G-597421]

■ **విజయవాడలోని ప్రముఖ సంస్థ నందు** 5.00 pm- 9.30 pm వరకు పార్ట్‌టైమ్‌తో పనిచేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cont: 97039 95405, 74162 23111 [G-597300]

■ **గుంటూరులోని ప్రముఖ కాలేజి నందు పని** చేయుటకు Male Asst Hostel incharges కావలెను. Salary మరియు Food And Accomidation కల్పించబడును. Temparares గా 6 Months work చేయుటకు interest ఉన్నవాళ్ళు కూడా సంప్రదించగలరు. Cell: 9494915576. Call Between: 9AM to 6PM [G-863]

■ **విజయవాడ ప్రజలకు కంపెనీలలో** పార్ట్/ఫుల్ టైం ఉద్యోగఅవకాశాలు కలవు. జీతం నెలకు 12 వేల నుండి 20 వేల వరకు. సంప్రదించండి: 9010532105. [T-845981]

■ **కృష్ణలంకలోని మా సంస్థ నందు పని** చేయుటకు స్త్రీలు(F) అభ్యర్థులు కావలెను. వః 30సం||లోపు, అః ఇంటర్, డిగ్రీ. సంప్ర|| 9676574931, 9966290782 [G-597424]

■ **Req: Security Guards for Vijayawada** Salary + room Cont: Lakshminarasimha Security Agency 9-4-24 SGR Colony Champapet, R.R.Dist. 7680998845 / 48. [H-595548]

■ **విజయవాడలో ప్రముఖ అడ్వటైజింగ్** ఏజెన్సీలో బిజినెస్ ఎగ్జిక్యూటివ్‌గా పనిచేయుటకు డిగ్రీ చదివి టూ వీలర్ కలిగిన 25సం||లోపు యువకులు కావలెను. జీతం:8,000 + T.A + D.A బ్యాచిలర్ వసతి సం.94914 14477. [P- 2585]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.





సాక్షి క్లాసిఫైడ్స్

సెల్: 99122 25442

సాక్షి దినపత్రికలో ప్రకటనలకై మీ ప్రాంతంలోని మా ప్రతినిధులను సంప్రదించండి

విజయవాడ,1 టౌన్ - 9505507331	ఉయ్యూరు - 9010577706	నందిగామ - 9010223734
భవానీపురం - 9010210386	చల్లపల్లి - 9912220545	జగ్గయ్యపేట - 9912220547
2 టౌన్ - 9010201611	గుడివాడ - 9951602865	మచిలీపట్నం - 9912220347
మొగల్‌రాజపురం - 9010131135	నూజివీడు - 9912220544	మచిలీపట్నం - 9912220543
బందరు రోడ్డు - 9010357744	గన్నవరం - 9010210382	కైకలూరు - 9951602985
పటమట - 9505507329	మైలవరం - 9912220546	తిరువూరు - 9951602938
పెనమలూరు - 9912220539		

Sf-2, 3nd Floor, గోటేటి అపార్ట్‌మెంట్స్, హోటల్ మురళీపార్చున్ రోడ్డు, లబ్బీపేట, విజయవాడ.

కేసు.. తుస్సు!

సాక్షి, అమరావతి బ్యూరో : దుర్గగుడిలో తాత్కాలిక ఉద్యోగాల భర్తీకి సంబంధించిన అక్రమాల వ్యవహారంలో తీగ లాగితే డొంకంతా కదిలింది. దుర్గగుడి అధికారులు పర్మనెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామని తమను మోసం చేశారని ఇద్దరు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వ్యవహారం వెలుగులోకి వచ్చింది. తమకు ఉద్యోగాలు ఇప్పిస్తామని రూ.5.50 లక్షలు వసూలు చేశారని బాధితులు చెప్పడంతో విచారణ చేపట్టిన పోలీసులకు విస్మయకర వాస్తవాలు వెలుగుచూశాయి.

నలుగురు ఉద్యోగులను పోలీసులు అరెస్టు చేసి విచారణ జరపడంతో పూర్తి బాగోతం ఆధారాలతో బట్టబయలైంది. గతంలో పనిచేసిన ఒక ఉన్నతాధికారే ఈ కేసులో సూత్రధారని ప్రాథమికంగా నిర్ధారించారు. మరోవైపు ఇంజినీరింగ్ విభాగంలోని అధికారి స్వయంగా వ్యవహారాన్ని నడిపించారని తేలింది. వారిద్దరితోపాటు మరో ముగ్గురు నలుగురు ఉద్యోగులు కీలకంగా వ్యవహరించారని, ఫిర్యాదు చేసిన ఇద్దరు బాధితుల నుంచే కాకుండా మరో 10 మంది నుంచి కూడా వారు వసూళ్లకు పాల్పడ్డారని తేలింది. ఒక్కొక్కరి వద్ద రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు దండుకున్నారని పోలీసులు గుర్తించారు. దాదాపు 100 మంది వరకు ఉన్న తాత్కాలిక ఉద్యోగుల నియామకంలో కూడా అవినీతికి పాల్పడినట్లు భావిస్తున్నారు. ఉద్యోగాల భర్తీలో జరిగిన అక్రమాలకు సంబంధించి సూత్రధారులైన ఉన్నతాధికారులపై పోలీసులు చర్యలకు ఉపక్రమించారు.

పోలీసులపై ఆలయ అధికారుల ఎదురుదాడి

జిల్లా కీలక నేత అండదండలు లభించడంతో ఆలయ అధికారులు పోలీసులపై ఎదురుదాడికి దిగడం ఆసక్తికరంగా మారింది. ఈ కేసులో అరెస్టయి బెయిల్‌పై విడుదల అయిన ఇద్దరు కింది స్థాయి ఉద్యోగులను దుర్గగుడి భద్రతాధికారి నర్సింహారావు బెదిరింపులకు గురిచేయడమే ఇందుకు నిదర్శనం. న్యాయస్థానం ఆదేశాల మేరకు సాగుతున్న కేసు విచారణలోని వ్యక్తులను ఆయన బెదిరించడం తీవ్రమైన అంశం. ఆలయ ఉన్నతాధికారుల సూచనల మేరకే ఆయన అలా వ్యవహరించారని సమాచారం.

కేసు విచారిస్తున్న పోలీసులకు ఆలయ సిబ్బంది సహకరించకుండా ఉండేందుకే ఇలా చేశారని తెలుస్తోంది. దీనిపై తీవ్రంగా స్పందించిన ఆ ఇద్దరు కిందిస్థాయి ఉద్యోగులు ఆలయ భద్రతాధికారిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే విచారణ కోసం పిలుస్తున్నా భద్రతాధికారి రావడం లేదని పోలీసులు చెబుతున్నారు. ఆయన సెలవుపై వెళ్లారని ఆలయ అధికారులు పోలీసులకు చెప్పారు. కేవలం రాజకీయ అండదండలు చూసుకునే ఆలయ అధికారులు ఈ కేసును నీరుగార్చేందుకు ఎదురుదాడికి దిగుతున్నట్లు స్పష్టమవుతోంది. జిల్లా కీలక నేత జోక్యంతో ఇంత వరకు ఉద్యోగాల కుంభకోణంలో సూత్రధారులపై ఉన్నతాధికారులపై చర్యలకు పోలీసులూ వెనుకాడుతున్నారు. అంతా కలిసి ఈ కేసును నీరుగార్చేందుకు యత్నిస్తున్నారని బాధితులు విమర్శిస్తున్నారు.

అధికార పార్టీ కీలక నేత అభయహస్తం

విచారణలో పోలీసుల జోరుకు బేజారెత్తిన వెంటనే జిల్లాకు చెందిన అధికార పార్టీ కీలక నేతను శరణుజొచ్చారు. వారికి ఆ నేత అభయహస్తం అందించారు. మరోవైపు ప్రస్తుత ఉన్నతాధికారి కూడా ఇతరత్రా కారణాలతో కీలక నేత ఆశ్రయం కోరారు. ప్రస్తుతంలో జరుగుతున్న ఇంజినీరింగ్, ఆభరణాల తయారీ పనుల్లో భారీ అవినీతి జరుగుతోందన్న ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో గతంలో పనిచేసిన ఉన్నతాధికారులు, ప్రస్తుత ఉన్నతాధికారులు ఏకమై కీలక నేతను ఆశ్రయించారు. ఉన్నతాధికారులతో ఒప్పందం కుదరడతో ఆ కీలక నేత రంగంలోకి దిగారు. ఈ కేసు విచారణను నెమ్మదించాల్సిందిగా పోలీసులకు పరోక్షంగా సంకేతాలు ఇచ్చారు. అంతే కేసు దర్యాప్తు వేగం తగ్గింది. కిందిస్థాయి ఉద్యోగులను అరెస్టు చేసి హడావుడి చేసిన పోలీసులు ఉన్నతాధికారుల విషయం వచ్చేసరికి జాప్యం చేస్తుండటమే ఇందుకు నిదర్శనమని బాధితులు ఆరోపిస్తున్నారు.

పోలీసుల అదుపులో ఎనిమిది మంది నిందితులు

సత్యనారాయణపురం(విజయవాడ సెంట్రల్) : టీడీపీ కార్పొరేటర్ ఇంట్లో నిర్వహిస్తున్న వ్యభిచారం కేసులో ఎనిమిది మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సీఐ ఎం.సత్యనారాయణ తెలిపిన వివరాలు.. అధికార పార్టీకి చెందిన ఓ కార్పొరేటర్‌కు సత్యనారాయణపురం సమీపంలోని ముత్యాలంపాడులో ఇల్లు ఉంది. ఆరు నెలల కిందట కొనుగోలు చేశాడు. ఆ ఇళ్ల ప్రసాదంపాడుకు చెందిన రావెళ్ల అన్నపూర్ణ(45)కు రెండు నెలల క్రితం అద్దెకు ఇచ్చాడు. అన్నపూర్ణకు అజిత్‌సింగ్‌నగర్ డాబాకొట్లకు చెందిన బొర్రా రామకృష్ణ (32)తో కొంత కాలంగా పరిచయం ఉంది. రామకృష్ణ మధ్యవర్తిత్వంతో వ్యభిచారం నడుపుతోంది. ఈ క్రమంలో గురువారం రాత్రి వ్యభిచారం జరుగుతున్నట్లుగా పోలీసులకు సమాచారం అందింది. సమాచారం అందుకున్న పోలీసులు దాడులు నిర్వహించగా నలుగురు యువతులు, విటులు, రామకృష్ణ, అన్నపూర్ణలను అదుపులోకి తీసుకున్నారు. విటుల్లో ఒకరైన శ్రీనివాస శర్మపై పటమట పోలీస్ స్టేషన్‌లో హత్యాచార కేసు, అన్నపూర్ణపై మాచవరం పోలీస్‌స్టేషన్‌లో 2014లో వ్యభిచారం చేస్తున్న నేరం ఉండటంలో ఇద్దరిపై రౌడీషీట్‌ను తెరవనున్నట్లు సీఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

21న పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్ల ధర్నా

చిలకలపూడి (మచిలీపట్నం) : సర్వశిక్షా అభియాన్ ద్వారా పనిచేస్తున్న పార్ట్ టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు ఈ నెల 21వ తేదీన ధర్నా చేస్తారని సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ దేవేంద్రరావు శుక్రవారం తెలిపారు. మచిలీపట్నంలోని ఎస్ఎస్ఏ కార్యాలయం వద్ద ఆ రోజు ఉదయం 10 గంటలకు ధర్నా జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని పార్ట్‌టైమ్ ఇన్‌స్ట్రక్టర్లు అందరూ తప్పక హాజరుకావాలని కోరారు.

50 కిలోల గంజాయి స్వాధీనం

సత్యనారాయణపురం (విజయవాడ సెంట్రల్) : గంజాయి అక్రమ రవాణా గుట్టును పోలీసులు రట్టు చేశారు. పశ్చిమగోదావరి జిల్లా నుంచి ఆటోలో విజయవాడకు తరలించిన 50 కిలోల గంజాయి, 300 గుట్కా ప్యాకెట్లను శుక్రవారం రాత్రి సత్యనారాయణపురం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బీఆర్‌టీఎస్ రోడ్డులోని శారద కళాశాల వద్ద సత్యనారాయణపురం పోలీసులు శుక్రవారం రాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. రాత్రి 9.30 గంటల సమయంలో రామవరప్పాడు నుంచి రైల్వే స్టేషన్ వైపు వెళ్తున్న ఆటోను తనిఖీల్లో భాగంగా ఆపారు. ఆటోలో ఉన్న వ్యక్తి కంగారు పడటంతో అనుమానం వచ్చి పోలీసులు తనిఖీ చేశారు. 50 కిలోల గంజాయి, 300 గుట్కా ప్యాకెట్లను ఆటోలో ఉండటాన్ని గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. తాడేపల్లిగూడెనికి చెందిన యువకుడు కె.సాయిమల్లికార్జున్‌ను అదుపులో తీసుకుని విచారణ చేస్తున్నారు. 50 కిలోల గంజాయి దొరకడంతో ఎంత కాలంగా అక్రమంగా రవాణా కొనసాగుతోంది? దీనిని ఎక్కడికి తరలిస్తున్నారనే దానిపై పోలీసులు కూపీ లాగుతున్నారు. నగరంలో విక్రయించేందుకు తీసుకొచ్చాడా? లేదా ఇతర ప్రాంతాలకు తీసుకెళ్తారా తెలుసుకునేందుకు సాయిమల్లికార్జున్‌ను ప్రశ్నిస్తున్నారు.

కరుణరసాత్మకం కరుణశ్రీ సాహిత్యం

విజయవాడ కల్చరల్ : కరుణరసాత్మకం కరుణశ్రీ సాహిత్యమని రసభారతి అధ్యక్షుడు పొన్నలూరి లక్ష్మణరావు అన్నారు. రసభారతిసాహితీ సంస్థ, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ సంస్థలు సంయుక్తంగా దుర్గాపురంలోని ఘంటసాల వెంకటేశ్వరరావు ప్రభుత్వ సంగీత నృత్య కళాశాలలో శుక్రవారం కరుణశ్రీ 106 జయంతి సభను వైభవంగా నిర్వహించాయి. సభకు అధ్యక్షత వహించిన లక్ష్మణరావు మాట్లాడుతూ కరుణశ్రీగా పేరుపొందిన జంధ్యాల పాపయ్య శాస్త్రి తెలుగు సాహిత్యంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. కరుణశ్రీ సాహిత్య రచనలో ఏ మాత్రం రాజీపడలేదన్నారు. ఆయన చేసిన కృషి నేటికీ చిరస్థాయిగా తెలుగు సాహిత్యంలో నిలిచిపోయిందని కొనియాడారు. స్వాతంత్ర్య పోరాటం సమయంలో ఆయన రచించిన దేశ భక్తి గీతాలు, యువతలో స్ఫూర్తిని నింపాయని పేర్కొన్నారు. (కరుణశ్రీ కావ్యసందేశం) డాక్టర్ జంధ్యాల పరదేశిబాబు, (కరుణశ్రీ స్త్రీ పాత్రలు) డాక్టర్ వి.నాగరాజ్యలక్ష్మి, (విజయశ్రీ) పింగళి వెంకటకృష్ణరావు, (అమర్ ఖ్యాయామ్) డాక్టర్ జంధ్యాల మహతీశంకర్, (దేశభక్తి కవిత) డాక్టర్ కావూరి సత్యవతి, (సామాజిక స్పృహ) డాక్టర్ గుమ్మా సాంబశివరావు, (కవితా నీరాజనం) డాక్టర్ జీవీ పూర్ణచంద్ ప్రసంగించారు. చివరిగా కరుణశ్రీ రచించిన పుష్పవిలాపం గీతాన్ని వలివేటి రాధాకృష్ణ శ్రావ్యంగా ఆలపించారు. కార్యక్రమాన్ని ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు నిర్వహించి కవి పండితులను సత్కరించారు. పలువురు సాహితీవేత్తలు, భాషాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న పొన్నలూరి లక్ష్మణరావు, వేదికపై డాక్టర్ గుమ్మా సాంబశివరావు, డాక్టర్ జంధ్యాల పరదేశిబాబు, ఇతర సాహితీవేత్తలు

- ఎందుకంటే వాళ్లు టీడీపీ నేతలు మరి
- వ్యభిచార గృహం, పేకాట్ క్లబ్‌ల నిర్వాహకులైనా అంతే..
- ఇదీ విజయవాడలో పరిస్థితి

కేసుల్లేవ్... చర్యల్లేవ్

సాక్షి, అమరావతి బ్యూరో :

'టీడీపీ నేతా!... అయితే ఒకే... కేస్ క్లోజ్'. అన్నట్లుగా తయారైంది విజయవాడలో పరిస్థితి. పేకాట క్లబ్‌ల నుంచి వ్యభిచార గృహాల వరకు టీడీపీ నేతల దందాలపై పోలీసులు ఉదాసీన వైఖరి అవలంబిస్తున్నారు. వాళ్లేం చేస్తారు పాపం. పోలీసులు దాడులు చేసిన మరుక్షణంలోనే టీడీపీ ప్రజాప్రతినిధుల నుంచి ఫోన్ వస్తుంది. పోలీసులకు విషయం బోధపడుతుంది. ఇంకేముందీ కేసు పక్కదారి పడుతుంది. విజయవాడలో సర్వసాధారణంగా మారిన తతంగం ఇదీ. తన ఇంటిలోనే వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నా ఓ కార్పొరేటర్‌పై కేసు లేదు... తన నివాసంలోనే పేకాట క్లబ్ నిర్వహిస్తున్న మరో టీడీపీ నేత మీదా సరైన చర్యలు లేనే లేవు. రాజధానిలో పోలీసులపై రాజకీయ ఒత్తిడికి నిదర్శనంగా నిలుస్తున్న తాజా ఉదంతాలు ఇవీ...

- విజయవాడలో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తూ అడ్డంగా దొరికిన టీడీపీ కార్పొరేటర్‌కు పోలీసులు రక్షాకవచంగా నిలుస్తున్నారు. వివాదాస్పదుడైన టీడీపీ ప్రజాప్రతినిధికి ఆ కార్పొరేటర్ ప్రధాన అనుచరుడు. కొంతకాలంగా ప్రజాప్రతినిధి తరఫున వ్యాపారవర్గాల నుంచి బలవంతపు వసూళ్లు, క్రికెట్ బెట్టింగ్ రాకెట్ నిర్వహిస్తున్నాడు. తాను సొంతంగా వ్యభిచార గృహం నిర్వహిస్తున్నాడు. సత్యనారాయణపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అతనికి రెండు అంతస్తుల ఇల్లు ఉంది. తన అనుచరుడు హరికృష్ణను ఆ వ్యభిచారగృహానికి పర్యవేక్షకుడిగా పెట్టారు. రియల్ ఎస్టేట్ ఆఫీసుపేరుతో అందులో వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నారు. గతంలో వ్యభిచార గృహాలు నిర్వహించిన వారు, లైంగికదాడి కేసుల్లో శిక్షలు పడినవారిని ఏజెంట్లుగా నియమించారు. వివిధ ప్రాంతాల నుంచి యువతులను తీసుకొస్తూ దర్జాగా వ్యభిచార గృహాన్ని నిర్వహిస్తున్నారు. ఈ సమాచారం అందిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి ఏజెంట్లను అదుపులోకి తీసుకున్నారు. కార్పొరేటర్ వెంటనే టీడీపీ ప్రజాప్రతినిధిని ఆశ్రయించారు. దాంతో ఆయన పోలీసు పెద్దలకు ఫోన్ చేసి ఈ కేసును పక్కదారి పట్టించాలని స్పష్టం చేసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. అప్పటికే విషయం బయటకు పొక్కడంతో కార్పొరేటర్‌ను కాపాడేందుకు వ్యూహాత్మకంగా వ్యవహరించారు. వ్యభిచార గృహం పర్యవేక్షకుడిగా ఉన్న హరికృష్ణను ఇంతవరకు అదుపులోకి తీసుకోలేదు. పైగా కార్పొరేటర్ ఇంటిని రియల్ ఎస్టేట్ ఆఫీసు కోసం హరికృష్ణ అద్దెకు ఇచ్చారని చెబుతున్నారు. తద్వారా ఈ కేసులో కార్పొరేటర్‌కు, ఆయన అనుచరుడు హరికృష్ణకు సంబంధంలేదని పరోక్షంగా తేల్చిచెప్పారు. కేవలం ఏజెంట్లు, యువతులపై కేసు నమోదు చేసి చేతులు దులిపేసుకోవాలన్నది పోలీసుల యోచనగా ఉంది.
- తన నివాసంలో పేకాట క్లబ్ నిర్వహిస్తున్న ఓ టీడీపీ నేతను కూడా పోలీసులు ఇదే రీతిలో కేసు నుంచి తప్పించారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ చైర్మన్ చలమలశెట్టి రామానుజయకు సన్నిహితుడైన టీడీపీ నేత ఈ పేకాట క్లబ్ నిర్వాహకుడు. టీడీపీ ప్రజాప్రతినిధితో కూడా సన్నిహిత సంబంధాలున్నాయి. ఆయన సత్యనారాయణపురం పోలీస్‌స్టేషన్‌కు సమీపంలోనే తన నివాసంలోనే రెండేళ్లుగా పేకాట క్లబ్ నిర్వహిస్తున్నారు. నగరానికి చెందిన వ్యాపారులు, బడాబాబులతో భారీగా పేకాట సాగిస్తున్నారు. దానిపై టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి జూదరులను అదుపులోకి తీసుకున్నారు. ఇంతలో టీడీపీ ప్రజాప్రతినిధి పోలీసులకు ఫోన్ చేసి మందలించినట్టు సమాచారం. దాడులు చేసే ముందు ఆ ఇళ్లు ఎవరిదో కూడా తెలుసుకోరా అని నిలదీసినట్లు తెలుస్తోంది.పోలీసులు చేసేదేమీ లేక తూతూ మంత్రంగా వ్యవహారాన్ని ముగించారు. ఈ దాడిలో స్వాధీనం చేసుకున్న నగదు విషయంలో కూడా పోలీసులు చెబుతున్నదానిపై సందేహాలున్నాయి. కేసును నీరుగార్చడానికి తక్కువ మొత్తాన్ని చూపించారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఆ టీడీపీ నేతను స్టేషన్‌కు పిలిపించి చిన్న కేసుగా నమోదు చేసి పంపేశారు. ఆ తరువాత ఆ విషయాన్నే వదిలేశారు. అదండీ సంగతి.

సీబీఎఫ్‌సీ నూతన చైర్మన్‌గా నియమితులైందెవరు?



ఎన్. విజయేందర్‌రెడ్డి
సబ్జెక్టు నిపుణులు,
హైదరాబాద్.

మాదిరి ప్రశ్నలు

1. ఐక్యరాజ్య సమితి సాధారణ సభ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు? (ఆయన 2017 సెప్టెంబర్‌లో బాధ్యతలు చేపట్టనున్నారు)
   1) మిరోస్లావ్ లాజ్ కాక్ (స్లొవేకియా)
   2) జాన్ కానన్ (చెక్ రిపబ్లిక్)
   3) హారీ హోల్కేరీ (ఫిన్లాండ్)
   4) రజాలీ ఇస్మాయిల్ (మలేసియా)
2. 2017 ఆగస్టు 11న సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ (సీబీఎఫ్‌సీ) నూతన చైర్మన్‌గా ఎవరు నియమితులయ్యారు?
   1) నరేంద్ర కోహ్లీ 2) ప్రసూన్ జోషి
   3) శ్యాం బెనగల్ 4) వివేక్ అగ్నిహోత్రి
3. 2017 జూన్‌లో ప్రసార భారతి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈవో)గా ఎవరు నియమితులయ్యారు?
   1) రాజీవ్ సింగ్ 2) సునీల్ అలఘ్
   3) శశిశేఖర్ వెంపటి
   4) అశోక్ కుమార్ టాండన్
4. 2017 జూన్ 2న నిర్వహించిన సెయింట్ పీటర్స్‌బర్గ్ ఇంటర్నేషనల్ ఎకనమిక్ ఫోరమ్‌కు అతిథి దేశంగా కింది వాటిలో దేన్ని ఆహ్వానించారు?
   1) అమెరికా 2) జపాన్
   3) భారత్ 4) సింగపూర్
5. 2017 జూలై 1న టెడ్రోస్ అధనోమ్ గెబ్రేసస్ ప్రపంచ ఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌గా బాధ్యతలు చేపట్టారు. ఆయన ఏ దేశానికి చెందినవారు?
   1) నైజీరియా 2) ఇథియోపియా
   3) ఈజిప్ట్ 4) అల్జీరియా
6. 2017 మేలో ఫోర్బ్స్ మేగజైన్ విడుదల చేసిన టాప్ టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో స్థానం దక్కించుకున్న ఏకైక భారతీయ కంపెనీ ఏది?
   1) రిలయన్స్ కేపిటల్
   2) ఇండియా బుల్స్ 3) హెచ్‌డీఎఫ్‌సీ
   4) బజాజ్ కేపిటల్
7. ఫోర్బ్స్ టాప్‌టెన్ గ్లోబల్ కన్స్యూమర్ ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీల జాబితాలో అగ్రస్థానం దక్కించుకున్న కంపెనీ?
   1) అమెరికన్ ఎక్స్‌ప్రెస్
   2) వీసా 3) మాస్టర్ కార్డ్
   4) కేపిటల్ వన్ ఫైనాన్షియల్
8. భారత్‌లో అత్యంత పొడవైన ధోలా-సాదియా వంతెనను (9.15 కి.మీ.) ఏ నదిపై నిర్మించారు?
   1) గంగ 2) గోదావరి
   3) నర్మద 4) బ్రహ్మపుత్ర
9. ఏటా ఏప్రిల్ 24వ తేదీని ఏ దినంగా నిర్వహిస్తారు?
   1) జాతీయ బాలికా శిశు దినోత్సవం
   2) సివిల్ సర్వీసెస్ దినోత్సవం
   3) జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం
   4) జాతీయ సాంకేతిక దినోత్సవం
10. 2017 మేలో ‘డేన్ డేవిడ్ పురస్కారం’ ఏ భారతీయ శాస్త్రవేత్తకు లభించింది?
    1) శ్రీనివాస్ కులకర్ణి
    2) సందీప్ చక్రబర్తి
    3) సోమ్‌నాథ్ భరద్వాజ్
    4) తను పద్మనాభన్
11. 2017 మేలో ఇరాన్ అధ్యక్షుడిగా రెండోసారి ఎవరు ఎన్నికయ్యారు?
    1) ఇబ్రహీం రైసీ 2) అహ్మదీ నెజాద్
    3) హసన్ రౌహానీ 4) అబ్దుల్ హమీద్
12. ఐక్యరాజ్యసమితి 2011-2020 దశాబ్దాన్ని ఏ విధంగా గుర్తించింది?
    1) అక్షరాస్యత దశాబ్ది
    2) జీవ వైవిధ్య దశాబ్ది
    3) పేదరిక నిర్మూలన దశాబ్ది
    4) నిరాయుధీకరణ దశాబ్ది
13. కేవలం ఐదు రోజుల వ్యవధిలో ప్రపంచంలోనే ఎత్తైన ఎవరెస్ట్ శిఖరాన్ని రెండుసార్లు అధిరోహించిన తొలి మహిళగా చరిత్ర సృష్టించిన పర్వతారోహకురాలు ఎవరు?
    1) అరుణిమా సిన్హా 2) బచేంద్రి పాల్
    3) సంతోష్ యాదవ్ 4) అన్షు జంసేన్‌పా
14. 2017 మేలో కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) వెల్లడించిన గణాంకాల ప్రకారం ఆదాయ వృద్ధిరేటులో అగ్రస్థానంలో నిలిచిన రాష్ట్రం?
    1) గుజరాత్ 2) పశ్చిమబెంగాల్
    3) ఆంధ్రప్రదేశ్ 4) తెలంగాణ
15. 44వ జీ 7 సదస్సును 2018లో ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) ఫ్రాన్స్ 2) జర్మనీ
    3) కెనడా 4) జపాన్





16. సూపర్ కాప్‌గా పేరొందిన కేపీఎస్ గిల్ ఇటీవల మరణించారు. ఆయన ఏ రాష్ట్ర మాజీ డీజీపీ?
    1) రాజస్థాన్ 2) జమ్ము-కశ్మీర్
    3) హరియాణా 4) పంజాబ్
17. అమెరికాలో అప్పీళ్ల కోర్టు న్యాయమూర్తిగా ఇటీవల నియమితుడైన భారతీయ అమెరికన్ ఎవరు?
    1) రో ఖన్నా 2) రాజా కృష్ణమూర్తి
    3) అమూల్ థాపర్
    4) వివేక్ మూర్తి
18. హిందూ మహాసముద్రంలో చాగోస్ దీవులపై ఏ రెండు దేశాల మధ్య దీర్ఘకాలికంగా ఆధిపత్య పోరు కొనసాగుతోంది?
    1) చైనా, జపాన్
    2) మాల్దీవులు, ఫ్రాన్స్
    3) శ్రీలంక, ఫ్రాన్స్ 4) మారిషస్, యూకే
19. 2017 మార్చి 31తో ముగిసిన ఆర్థిక సంవత్సరంలో భారత్‌లో అత్యంత లాభదాయక ప్రభుత్వ రంగ సంస్థ ఏది?
    1) ఐఓసీ 2) ఓఎన్‌జీసీ
    3) హెచ్‌పీసీఎల్ 4) బీపీసీఎల్
20. 2016-17లో ప్రైవేట్ రంగ కంపెనీల్లో అత్యధిక లాభదాయక కంపెనీ ఏది?
    1) టీసీఎస్ 2) రిలయన్స్ ఇండస్ట్రీస్
    3) విప్రో 4) ఇన్ఫోసిస్
21. జామియా మిలియా ఇస్లామియా విశ్వవిద్యాలయం తొలి మహిళా చాన్స్‌లర్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) సునయన సింగ్ 2) మీరా కుమార్
    3) నజ్మా హెప్తుల్లా 4) మీనాక్షి లేఖి
22. జాతీయ షెడ్యూల్డ్ కులాల కమిషన్ చైర్మన్‌గా ఇటీవల ఎవరు నియమితులయ్యారు?
    1) రాంశంకర్ కథేరియా
    2) ఎల్. మురుగన్ 3) కె. రాములు
    4) యోగేంద్ర పాశ్వాన్
23. మరియానో రజోయ్ ఏ దేశ ప్రధాని?
    1) ఫ్రాన్స్ 2) ఇటలీ
    3) స్పెయిన్ 4) ఇజ్రాయెల్
24. గోవును జాతీయ జంతువుగా ప్రకటించాలని ఏ హైకోర్టు సూచించింది?
    1) కేరళ హైకోర్టు
    2) అలహాబాద్ హైకోర్టు
    3) గుజరాత్ హైకోర్టు
    4) రాజస్థాన్ హైకోర్టు
25. 70వ కేన్స్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రతిష్టాత్మక ‘పామ్ డీ ఓర్’ పురస్కారాన్ని ‘ది స్క్వేర్’ చిత్రం గెలుచుకుంది. ఈ సినిమా ఏ దేశానికి చెందింది?
    1) ఇరాన్ 2) దక్షిణ కొరియా
    3) స్వీడన్ 4) పోలాండ్
26. 2016-17లో స్థూల దేశీయోత్పత్తి (జీడీపీ) ఎంత శాతంగా నమోదైంది?
    1) 7.1 2) 7.5
    3) 8.1 4) 8.2
27. 2017 జూన్ 1న పారిస్ వాతావరణ ఒప్పందం నుంచి వైదొలగుతున్నట్లు ప్రకటించిన దేశం ఏది?
    1) చైనా 2) అమెరికా
    3) జర్మనీ 4) మెక్సికో
28. తమిళనాడులో కుడంకుళం అణు విద్యుత్ ఉత్పత్తి కేంద్రంలోని 5, 6 యూనిట్ల నిర్మాణానికి ఇటీవల ఏ దేశం అంగీకరించింది?
    1) ఫ్రాన్స్ 2) యూకే
    3) జపాన్ 4) రష్యా
29. ఏ దేశ ప్రధాని అధికార నివాస భవనాన్ని ‘మంకోలా ప్యాలెస్’ అని పిలుస్తారు?
    1) కెనడా 2) అర్జెంటీనా
    3) ఐస్‌లాండ్ 4) స్పెయిన్
30. 2017 జూన్ 1న 18వ భారత్ - రష్యా వార్షిక సదస్సును రష్యాలోని ఏ నగరంలో నిర్వహించారు?
    1) మాస్కో 2) వ్లాదివోస్తాక్
    3) సెయింట్ పీటర్స్‌బర్గ్
    4) ఎకాతెరిన్‌బర్గ్
31. 2018 డిసెంబర్‌లో ఐక్యరాజ్య సమితి వాతావరణ మార్పు సదస్సును ఏ దేశంలో నిర్వహిస్తారు?
    1) పోలాండ్ 2) దక్షిణాఫ్రికా
    3) కొలంబియా 4) పెరూ
32. అమెరికాలో నిర్వహించిన 2017 స్క్రిప్స్ నేషనల్ స్పెల్లింగ్‌బీ పోటీల్లో విజేతగా నిలిచిన భారత సంతతికి చెందిన బాలిక?
    1) శ్రీనిధి గోపాల్ 2) అనన్య వినయ్
    3) కావ్య శివశంకర్
    4) మీరా దెథియా
33. 2017 మేలో మాస్కో గ్రాండ్ ప్రి చెస్ టోర్నమెంట్‌ను గెలుచుకున్న క్రీడాకారుడెవరు?
    1) పెంటేల హరికృష్ణ (భారత్)
    2) పీటర్ స్వీడ్లర్ (రష్యా)
    3) అనీష్ గిరి (నెదర్లాండ్స్)
    4) డింగ్ లీరెన్ (చైనా)
34. 2017 ఫెడరేషన్ కప్ ఫుట్‌బాల్ టైటిల్‌ను ఏ జట్టు గెలుచుకుంది?
    1) బెంగళూరు ఎఫ్‌సీ
    2) మోహన్ బాగాన్
    3) చర్చిల్ బ్రదర్స్ 4) చెన్నై సిటీ
35. 2017 మేలో నాలుగు దేశాల వన్డే టోర్నీలో ఏ దేశ మహిళా క్రికెట్ జట్టు విజేతగా నిలిచింది?
    1) దక్షిణాఫ్రికా 2) ఇంగ్లండ్
    3) భారత్ 4) ఆస్ట్రేలియా
36. 2017 సంవత్సరానికి ‘సియట్ ఇంటర్నేషనల్ క్రికెట్ ఆఫ్ ది ఇయర్’ అవార్డు గెలుచుకున్న భారత క్రీడాకారుడెవరు?
    1) విరాట్ కోహ్లీ
    2) రవిచంద్రన్ అశ్విన్
    3) రవీంద్ర జడేజా 4) చెతేశ్వర్ పుజార
37. 2017 మేలో మాల్దీవుల్లో నిర్వహించిన దక్షిణాసియా బాస్కెట్‌బాల్ చాంపియన్‌షిప్‌లో విజేతగా నిలిచిన జట్టు?
    1) నేపాల్ 2) భారత్
    3) బంగ్లాదేశ్ 4) శ్రీలంక
38. 2017 మేలో మొనాకో గ్రాండ్ ప్రి ఫార్ములా వన్ టైటిల్‌ను ఎవరు గెలుచుకున్నారు?
    1) సెబాస్టియన్ వెటెల్
    2) కిమీ రైకోనెన్
    3) లూయిస్ హామిల్టన్
    4) నికో రోస్‌బర్గ్
39. 2017 సుదిర్మన్ కప్ బ్యాడ్మింటన్ మిక్స్‌డ్ టీమ్ చాంపియన్‌షిప్ విజేత?
    1) చైనా 2) ఇండోనేసియా
    3) దక్షిణ కొరియా 4) భారత్
40. స్వదేశీ పరిజ్ఞానంతో తయారు చేసిన పృథ్వీ-2 క్షిపణిని ఇటీవల భారత సైన్యం విజయవంతంగా పరీక్షించింది. ఈ క్షిపణి ఎన్ని కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగలదు?
    1) 350 కి.మీ. 2) 500 కి.మీ.
    3) 700 కి.మీ. 4) 290 కి.మీ.

సమాధానాలు

1) 1	2) 2	3) 3	4) 3	5) 2
6) 3	7) 1	8) 4	9) 3	10) 1
11) 3	12) 2	13) 4	14) 4	15) 3
16) 4	17) 3	18) 4	19) 1	20) 2
21) 3	22) 1	23) 3	24) 4	25) 3
26) 1	27) 2	28) 4	29) 4	30) 3
31) 1	32) 2	33) 4	34) 1	35) 3
36) 2	37) 2	38) 1	39) 3	40) 1

స్వతంత్ర భారత తొలి మంత్రి వర్గం

ఇటీవల భారత్ 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకొంది. ఈ సందర్భంగా స్వతంత్ర భారత్‌లో తొలి కేబినెట్ మంత్రులు, వారు నిర్వహించిన శాఖలను పరిశీలిద్దాం.

1947 ఆగస్టు 15న జవహర్‌లాల్ నెహ్రూ ప్రధానిగా 14 మందితో కూడిన కేబినెట్ ఏర్పడింది.

జవహర్ లాల్ నెహ్రూ: ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు, కామన్వెల్త్ వ్యవహారాలు, శాస్త్రీయ పరిశోధన
సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్: ఉపప్రధాని, హోం, సమాచార ప్రసార శాఖ, రాష్ట్రాలు
రాజేంద్రప్రసాద్: ఆహారం, వ్యవసాయ శాఖ
మౌలానా అబుల్ కలాం ఆజాద్: విద్యాశాఖ
జాన్ మతాయ్: రైల్వే, రవాణా శాఖ
సర్దార్ బల్దేవ్ సింగ్: రక్షణ శాఖ
జగ్జీవన్ రామ్: కార్మిక శాఖ
సి.హెచ్. బాబా – వాణిజ్యం
రఫీ అహ్మద్ కిద్వాయ్: కమ్యూనికేషన్స్
రాజ్‌కుమారి అమృత్ కౌర్: ఆరోగ్యం
బి.ఆర్. అంబేడ్కర్: న్యాయశాఖ
ఆర్.కె. షణ్ముఖం చెట్టి: ఆర్థిక శాఖ
శ్యామప్రసాద్ ముఖర్జీ: పరిశ్రమలు
ఎన్.వి. గాడ్గిల్: గనులు, ఇంధనం



The synonym of Evidence is:



K. Lalitha Bai
Subject Expert

MODEL QUESTIONS

Directions (Q.No. 1 - 5): Read each sentence to find out whether there is any grammatical mistake /error in it. The error, if any, will be in one part of the sentence, mark the number of that part with error as your answer. If there is 'No error', mark (5) as your answer.

1. The arbitrary manner in which the Radcliffe Award drew up (1)/ the border lead to confusion and chaos (2)/ in determining what would be India (3)/ and what would be Pakistan. (4)/ No error (5)

2. The Central government has asked all firms to sell (1)/ Smartphone handsets in the country to share details of the processes they follow (2)/ to ensure there is no possibility (3)/ of data thefts or leakages from their devices. (4)/ No error (5)

3. The students of Tamil Nadu feel that the recent ordinance of the State government (1)/ to exempt Tamil Nadu from NEET this year (2)/ was merely political bargaining chip (3)/ which would affect the lives and careers. (4)/ No error (5)

4. The most frightening aspect of malnutrition (1)/ is that it was likely (2)/ to cause permanent damage (3)/ to the brain. (4)/ No error (5)

5. This summary highlight (1)/ some information (2)/ already included (3)/ in the prospectus. (4)/ No error (5)

Directions (Q.No. 6-10): Rearrange the following six sentences (A), (B), (C), (D), (E) and (F) in a proper sequence to form a meaningful paragraph and then answer the questions given below.

A) Five minutes from the Golden Temple, the Town Hall now houses the memories and history of the life and times that scarred two nations as they were born.

B) In the massively disruptive event that was the splitting of India and Pakistan in 1947.

C) August 17, 2017, is when the Museum begins its formal existence, for it is 70 years to the date that the process of partition was announced in 1947, rendering millions homeless and nationless overnight.

D) A strange amnesia and loss and lack of memory appear to be partly addressed by the Partition Museum, now formally open in Amritsar.

E) The trauma has diminished in memory for newer generations of Indians and Pakistanis even as it continues to be a life changing, nightmare inducing thought for those who lived through it.

F) Eighteen million lives were disrupted, people died, women were raped, plundered, displaced, and in many cases, dehumanized.

6. What is the FIRST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

7. What is the THIRD sentence after rearrangement?
1) A 2) B 3) C 4) E 5) F

8. What is the FOURTH sentence after rearrangement?
1) A 2) B 3) D 4) E 5) F

9. What is the FIFTH sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

10. What is the LAST sentence after rearrangement?
1) A 2) B 3) C 4) D 5) F

Directions (Q.No 11-15): Each question below has a blank/ two blanks, each blank indicating that something has been omitted. Choose the word/ set of words from the five options for each blank that best fits the meaning of the sentence as a whole.

11. The ____ of the museum have now received ____documents.
1) curators, ample
2) caretakers, deficit
3) warden, surplus
4) steward, additional
5) guardian, extra

12. A parade of prominent Republicans and US ally Britain also ____ Trump, leaving him increasingly ____after his comments on Tuesday.
1) censure; remote
2) chided; lonely
3) scolded; inaccessible
4) reproach; secluded
5) rebuked; isolated

13. He would face ____ action for ____ in anti-party activities if he goes ahead with his protest.
1) stern, inviting
2) disciplinary; indulging
3) rigorous; propagating
4) violent; performing
5) necessary; getting

14. The Indian Medical Association has sent a three-member team to ____the BRD hospital ____and submit a report.
1) probe; irregularity
2) examine; victims
3) investigate; fatalities
4) inspect; loss
5) study; wounds

15. The speaker ____ his presentation by narrating jokes.





1) invigorated 2) vitalized
3) fatigued 4) exhausted
5) delivered

Directions (Q.No. 16 - 20) Read the following passage carefully and answer the questions given below it. Certain words have been printed in bold to help you locate them while answering some of the questions.

Given the widespread acceptance of the image of the ocean depths as **serene** and undisturbed, it is surprising that researchers initially greeted the **evidence** for powerful deep-sea storms and dynamic currents with disbelief. The earliest arguments in support of the **existence** of such powerful deep-sea currents were based on models of ocean circulation derived from hydrodynamic theory. Because the density of cold water is greater than that of warm water, cold water tends to sink. Thus, near the poles, the chilly water sinks, in theory, this sinking should create powerful, regular deep-sea currents flowing from the poles toward the warm equatorial regions.

16. The topic narrated in the passage is about ____
1) Ocean circulation
2) Corroboration
3) Deep sea currents
4) Theory of dynamics
5) Oceanography

17. Which statement is true according to the passage?
a) Deep-sea storms and dynamic currents came as a rude shock to the researchers.
b) Earlier arguments in support were ruled out.
1) Only a 2) Only b
3) Both a & b 4) Neither a nor b
5) Either a or b

18. The synonym of Evidence is:
1) Induction 2) Seduction
3) Procrastination 4) Stimulation 5) Confirmation

19. The antonym of Serene is:
1) Bustling 2) Tranquil
3) Pristine 4) Immaculate
5) Content

20. The antonym of Existence is:
1) Reality 2) Survival
3) Continuation
4) Extinction 5) Fossil

Directions: (Q.No. 21- 25) Which of the phrases (1), (2), (3), and (4) given below each sentence should replace the phrase underlined in the sentence to make it grammatically correct? If there is no error mark (5) No correction required as your answer.

21. Devotees of Salman <u>Rushdie's maintained that his writing has</u> all the qualities found in the highest order of Indian writers.
1) Rushdie's maintained that his writing have
2) Rushdie's maintained that his writing had
3) Rushdie maintained that his writing has
4) Rushdie maintained that his writing had
5) No correction required

22. Drinking milk enriched with vitamin D may significantly <u>reduce the risk of rickets and also aid for</u> sufferers of heart disease.
1) reduce risk of rickets and aid for
2) reduces the risk of rickets and also aid for
3) reduce the risk of rickets and aid
4) reduce the risk of rickets and aid for
5) No correction required

23. Many of these environmentalists proclaim <u>to save nothing less than</u> the planet itself.
1) to save nothing lesser than
2) that they are saving nothing lesser than
3) to save nothing less
4) that they save nothing less than
5) No correction required

24. Generally, in the fine print of insurance documents <u>lies the clauses that make a fool</u> out of the gullible consumer.
1) lies the clause that make a fool
2) lie the clauses that makes a fool
3) lie the clauses that make a fool
4) lies the clauses that makes fools
5) No correction required

25. The expedition did not enter the Himalayas because it believed that <u>to do it endangers</u> the team and might cause fatal injuries.
1) doing so would endanger
2) to do it is endangering
3) doing is endanger
4) doing it endangers
5) No correction required

Directions (Q.No. 26-35): In the following passage there are blanks, each of which has been numbered. These numbers are printed below the passage and against each, five words/ phrases are suggested, one of which fits the blank appropriately. Find out the appropriate word/ phrase in each case and mark your answer.

The Union Cabinet has ___ (26) a new policy for expanding and___ (27) metro rail services in cities across India. This is the first such policy document ____(28) by the Centre ___ (29) metro rail operations began in Delhi in 2002. The 14-page document approved on Wednesday has seven key points, of which the ___ (30) significant is the one on funding pattern. The policy gives a ___(31) boost to private players by making private participation __(32) for all the three funding options - be it a public-private partnership (PPP) model with central ___(33) under the Viability Gap Funding scheme of the Finance Ministry, a grant ___(34) the Centre under which 10% of the project cost would be given as a lump sum, or a 50:50 ___(35) sharing model between the Central and State governments.

26. 1) approved 2) accepted
3) standard 4) agreed
5) official

27. 1) adapting 2) regulating
3) flexible 4) variable
5) changing

28. 1) prepared 2) arranged
3) equipped 4) organized
5) ready

29. 1) while 2) for 3) as
4) since 5) from

30. 1) many 2) most 3) much
4) very 5) all

29. 1) robust 2) tough 3) big
4) strong 5) healthy

32. 1) binding 2) enforced
3) forced 4) compelling
5) mandatory

33. 1) assurance 2) supervision
3) prejudice 4) assistance
5) forceful

34. 1) of 2) for 3) with
4) from 5) since

35. 1) partner 2) equity
3) associate 4) pair
5) just

KEY

1) 2	2) 1	3) 3	4) 2	5) 1
6) 4	7) 2	8) 4	9) 1	10) 3
11) 1	12) 5	13) 2	14) 3	15) 1
16) 3	17) 1	18) 5	19) 1	20) 4
21) 4	22) 3	23) 4	24) 3	25) 1
26) 1	27) 2	28) 1	29) 4	30) 2
31) 3	32) 5	33) 4	34) 4	35) 2

మణిపాల్‌లో నూతన విభాగం ప్రారంభం



తాడేపల్లి రూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని మణిపాల్ హాస్పిటల్‌లో శుక్రవారం ఎమర్జెన్సీ, డేకేర్ యూనిట్ ప్రారంభమైంది. అసెంబ్లీ స్పీకర్ డాక్టర్ కోడెల శివప్రసాదరావు, ఆరోగ్యశాఖామంత్రి కామినేని శ్రీనివాస్ హాజరై నూతన విభాగాన్ని ఆరంభించారు. ఈ విభాగంలో అత్యాధునిక పరికరాలు, అత్యవసర ప్రొసీజర్స్‌కు చిన్న ఆపరేషన్ థియేటర్‌తో 12 పడకలు ఉన్నాయి. డేకేర్ ప్రొసీజర్స్‌కు 9 పడకలు, ఎండోస్కోపీ, కొలనుస్కోపీ, బ్రోన్‌కోస్కోపీ మొదలైన ప్రొసీజర్స్ సరిపోయే ఎండోస్కోపీ సూట్స్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎమర్జెన్సీ, ట్రామాకేర్ సౌకర్యాల అవసరాలను సరియైన సమయంలో గుర్తించి ఏర్పాటు చేసిన మణిపాల్ హాస్పిటల్స్ వారిని అభినందిస్తున్నానని తెలిపారు. స్పీకర్ కోడెల శివప్రసాదరావు మాట్లాడుతూ అత్యవసర కేసులలో సడలని ఏకాగ్రత, ఉన్నతమైన వైద్యరక్షణ, సత్వర చర్యలు అవసరమవుతాయని చెప్పారు. మణిపాల్ హాస్పిటల్ విజయవాడ యూనిట్ హెడ్ డాక్టర్ కంటిపూడి సుధాకర్ మాట్లాడుతూ మణిపాల్ హాస్పిటల్స్ విజయవాడ, గుంటూరు నగర వాసులకు అత్యుత్తమైన సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రామా, ఎమర్జెన్సీ ఇన్‌చార్జి డాక్టర్ శ్రీనివాసన్, చీఫ్ ఆఫ్ క్లినికల్ సర్వీసెస్ డాక్టర్ మనోజ్‌కుమార్, పలువురు ఆస్పత్రి వైద్యులు పాల్గొన్నారు.

అగ్రిగోల్డ్ బాధితులతో కలిసి పోరాటం

అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు అజయ్‌కుమార్



రేపల్లె రూరల్ : అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాడతామని సీపీఐ జిల్లా కార్యదర్శి, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ జిల్లా గౌరవాధ్యక్షుడు జంగాల అజయ్‌కుమార్ పేర్కొన్నారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో శుక్రవారం అగ్రిగోల్డ్ అండ్ కస్టమర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అజయ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గత మార్చిలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేస్తామని హామీనిచ్చి నేటి వరకు సమస్యను పరిష్కరించకపోవటం శోచనీయమన్నారు. న్యాయం కోసం బాధితులతో కలిసి శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి అనంతపురంలోని హిందూపురం వరకు చైతన్య యాత్ర నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ యాత్ర ఈ నెల 28న రేపల్లె పట్టణానికి చేరుకుంటుందని తెలిపారు. ఏరియా కార్యదర్శి జి.బాలాజీ, పట్టణ కార్యదర్శి కన్నెగంటి రమేష్‌బాబు, అగ్రిగోల్డ్ ఏజెంట్స్ కమిటీ నాయకులు బి.దేవీవరప్రసాద్, మోహిద్దీన్, గోపిరాజు పాల్గొన్నారు.

అదనంగా భూసేకరణకు సన్నాహాలు..



ఎయిర్‌పోర్టు విస్తరణ భూములు

గన్నవరం :

అంతర్జాతీయ విమానాశ్రయ విస్తరణలో భాగంగా రైతుల నుంచి మరో 200 ఎకరాల భూములను సేకరించేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. ఎయిర్ పోర్టు భవిష్యత్తు అవసరాలతో పాటు రన్‌వే విస్తరణ వల్ల ఇళ్లు కోల్పోతున్న నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద ప్లాట్లు, గృహ నిర్మాణాలు చేపట్టేందుకు అదనంగా భూసమీకరణ చేయనున్నారు. రెండు దశల్లో ఎయిర్‌పోర్టును అంతర్జాతీయ ప్రమాణాలతో విస్తరించేందుకు ప్రభుత్వం ఇప్పటికే కేసరపల్లి, అజ్జంపూడి, బుద్ధవరం, దావాజిగూడెం, చిన్నఅవుటపల్లి, పెద్దఅవుటపల్లి గ్రామాల్లో సుమారు 690 ఎకరాలు సేకరించింది. ఈ విస్తరణ వల్ల దావాజిగూడెం, బుద్ధవరం, రాజీవ్‌నగర్‌కాలనీ పరిధిలో సుమారు 200 వరకు ఇళ్లు పోతున్నాయి. దీనికి సంబంధించి సర్వే నిర్వహించిన అధికారులు సుమారు 450 కుటుంబాలకు ఆర్అండ్ఆర్ ప్యాకేజీ కింద గృహాలు, ప్లాట్లు కేటాయించాలని గుర్తించారు. ఈ మేరకు చిన్నఅవుటపల్లి గ్రామ పరిధిలో 50 ఎకరాల భూమిని కూడా సేకరించారు. అయితే నిర్వాసిత కుటుంబాల సంఖ్య పెరుగుతుండడంతో సదరు భూమి సరిపోదనే ఆలోచనలో అధికారులు ఉన్నారు. దీనికితోడు ప్రభుత్వం సేకరించిన భూములు గ్రామానికి దూరంగా ఏలూరు కాల్వ పక్కనే ఉండడంతో అక్కడికి వెళ్లేందుకు నిర్వాసితులు అంగీకరించడం లేదు. వీరితో పాటు అల్లాపురం, దావాజిగూడెం గ్రామాల పరిధిలో రన్‌వే విస్తరణలో పోతున్న రియల్ ఎస్టేట్ వెంచర్లలోని సుమారు 170 మందికి చెందిన ప్లాట్లు పోతున్నాయి. ల్యాండ్ పూలింగ్‌లో రాజధాని ప్రాంతంలో ప్లాట్లు తీసుకునేందుకు నిరాకరించిన ప్లాట్ల యాజమానులు ఎయిర్‌పోర్టు పరిసరాల్లోనే స్థలానికి బదులు స్థలం కేటాయించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. కోర్టు కూడా వీరికి అనుకూలంగా తీర్పు ఇవ్వడంతో స్థలాలు కేటాయించేందుకు, నిర్వాసితులకు గృహ నిర్మాణానికి అదనపు భూసేకరణ చేయాలనే ఆలోచనలో ప్రభుత్వ యంత్రాంగం ఉంది. దీనికి తోడు ఎయిర్ పోర్టులో కార్గో అవసరాల నిమిత్తం అదనంగా భూమి సేకరించాలనే ప్రతిపాదనలు కూడా ఉన్నాయి.

- విమానాశ్రయ విస్తరణకు మరో 200 ఎకరాలు
- మార్కెట్లో ప్రస్తుత ధర ఎకరం రూ.50 లక్షల నుంచి 75 లక్షలు
- 'ల్యాండ్ పూలింగ్' నేపథ్యంలో ఎకరం రూ.1.25 కోట్ల నుంచి రూ.1.40 కోట్ల వరకు కొనుగోలు చేస్తున్న కార్పొరేట్ శక్తులు

ఆ మూడు గ్రామాల మధ్యే

మండల కేంద్రమైన గన్నవరానికి సమీపంలో ఉండే విధంగా అల్లాపురం, దావాజిగూడెం, బుద్ధవరం గ్రామాల మధ్య 200 ఎకరాలను సేకరించేందుకు అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు. గతంలో చేపట్టిన ల్యాండ్ పూలింగ్ పద్ధతిలోనే ఈ గ్రామాల్లోని రైతుల నుంచి భూములను సేకరించాలనే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అదనపు భూసేకరణ గురించి ప్రభుత్వం అధికారికంగా ప్రకటించకపోయిన ప్పటికి ఆ దిశగా ప్రయత్నాలు మాత్రం ప్రారంభించారు. త్వరలో ఆర్డీవో నేతృత్వంలో అధికారుల కమిటీ సదరు భూములను గుర్తించనున్నట్లు సమాచారం. అయితే ఆయా గ్రామాల్లోని రైతులు కూడా భూసమీకరణ పద్ధతిలో భూములు ఇచ్చేందుకు ఆసక్తి చూపుతున్నారు. సాధారణంగా ఈ గ్రామాల్లో భూముల ధరలు ఎకరం రూ. 50 లక్షల నుంచి 75 లక్షల వరకు ఉన్నాయి. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో రాజధాని ప్రాంతంలో ప్లాట్లు తీసుకునే వారు ఎయిర్ పోర్టు సేకరణ భూములను రూ. 1.25 కోట్లు నుంచి రూ. 1.40 కోట్లు వరకు కొనుగోలు చేస్తున్నారు. దీనితో కొన్ని కార్పొరేట్ శక్తులు రంగంలోకి దిగి ఆయా గ్రామాల్లో రైతుల నుంచి తక్కువ ధరకు భూములు కొనుగోలు చేసేందుకు ఇప్పటి నుంచే ప్రయత్నాలు ప్రారంభించాయి. అయితే అదనపు భూసమీకరణపై ప్రభుత్వం త్వరలో నిర్ణయం ప్రకటించే అవకాశం ఉందని తెలుస్తోంది.

స్థలానికి బదులు స్థలం కేటాయించాలి

ఎయిర్ పోర్టు విస్తరణలో అల్లాపురం గ్రామ పరిధిలోని తన ప్లాట్ పోతుంది. ల్యాండ్ పూలింగ్ పద్ధతిలో ప్రభుత్వం అమరావతి రాజధాని ప్రాంతంలో కేటాయించే అతితక్కువ విస్తీర్ణంతో కూడిన ప్లాట్ గృహ నిర్మాణానికి ఏమాత్రం సరిపోదు. అందుకే స్థలానికి బదులు అదే ప్రాంతంలో స్థలం కేటాయించాలని కోరుతున్నాం.

– రావులపాటి రాఘవరావు, ప్లాట్ యాజమాని

ఉన్నతాధికారుల పరిశీలనలో ఉంది

అదనంగా భూములను సేకరించే విషయం ఉన్నతాధికారుల పరిధిలో ఉంది. ఇంకా తమకు శాఖ పరమైన ఆదేశాలేమి రాలేదు. ఆర్డీవో సూచనల మేరకు భూసమీకరణ ప్రక్రియ అనేది జరుగుతుంది.

–ముత్యాల శ్రీనివాస్, ఇన్‌చార్జి తహసీల్దార్

డయాలసిస్ విభాగం ఆరంభం

ఆస్పత్రి అభివృద్ధిపై అధికారులతో మంత్రి కామినేని సమీక్ష



డయాలసిస్ యూనిట్ ప్రారంభించి రోగులతో మాట్లాడుతున్న మంత్రి కామినేని శ్రీనివాస్

గుంటూరు మెడికల్ : గుంటూరు ప్రభుత్వ సమగ్ర ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన డయాలసిస్ వైద్య విభాగాన్ని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కిడ్నీ రోగులకు పెన్షన్ రూ.2,500 ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. డయాలసిస్ వైద్య విభాగంలో 19 మెషిన్లతో కార్పొరేట్ తరహాలో వైద్య సేవలను అందిస్తున్నారని తెలిపారు.

ఆస్పత్రి అభివృద్ధిపై చర్చ..

తొలుత ఆస్పత్రి సూపరింటెండెంట్ చాంబర్‌లో ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో మంత్రి డాక్టర్ కామినేని సమీక్ష నిర్వహించారు. ముఖ్యమంత్రి ఆస్పత్రి అభివృద్ధి కోసం గతేడాది రూ.4 కోట్లు ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకున్న విషయంపై సభ్యులు ప్రస్తావించగా ఆర్థికశాఖ అధికారులతో మాట్లాడి నిధులు త్వరగా వచ్చేలా చేస్తానని హామీ ఇచ్చారు. ఆస్పత్రిలో నర్సింగ్ సిబ్బంది కొరతపై త్వరలోనే రాష్ట్ర వ్యాప్తంగా వెయ్యి మంది స్టాఫ్‌నర్సుల నియామకాలకు అనుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ఎంసీహెచ్ వార్డు నిర్మాణ పనులు ప్రారంభంలో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు మీడియా ప్రశ్నించగా సమాధానం చెప్పలేక దాటవేశారు. త్వరలోనే టైమ్ బాండ్ పదోన్నతులు వైద్యులకు ఇస్తున్నట్లు ప్రకటించారు. మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు చేయించుకున్న వారిని మంత్రి కామినేని పరామర్శించారు. మోకీళ్ల ఆపరేషన్లకు నిధులు మంజూరు చేసినందుకు, లేటరల్ ఎంట్రీ ద్వారా అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ఉద్యోగాలు ఇచ్చినందుకు పలువురు వైద్యులు, వైద్యుల సంఘం నేతలు, ఆస్పత్రి అధికారులు మంత్రి కామినేని శ్రీనివాస్‌ను ఘనంగా సన్మానించారు. డీఎంఈ డాక్టర్ సుబ్బారావు, అకడమిక్ డీఎంఈ డాక్టర్ బాబ్జి, గుంటూరు వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుబ్బారావు, సూపరింటెండెంట్ డాక్టర్ రాజునాయుడు, ఏపీఎంఎస్ఐడీసీ చైర్మన్ లక్ష్మీపతి, జాయింట్ కలెక్టర్–2 ముంగా వెంకటేశ్వరరావు, ఏపీమెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ రాజారావు, హెచ్‌డీఎస్ కో చైర్మన్ చుక్కా ఏసురత్నం, సభ్యులు డాక్టర్ బాబురావు, డాక్టర్ మురళీబాబురావు తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాల సెస్సు బకాయి రూ. 200 కోట్లు

ప్రభుత్వ గ్రంథాలయాల రాష్ట్ర సంచాలకురాలు పార్వతి

సత్తెనపల్లి :

రాష్ట్రంలో గ్రంథాలయాల సెస్సు బకాయిలు రూ.200 కోట్లు ఉన్నాయని ప్రభుత్వ గ్రంథాలయాల సంచాలకులు పి.పార్వతి చెప్పారు. శుక్రవారం గుంటూరు జిల్లా సత్తెనపల్లి వచ్చిన ఆమె విలేకరులతో మాట్లాడారు. కార్పొరేషన్లు, పురపాలక సంఘాలు, స్థానిక సంస్థల నుంచి 8 శాతం సెస్సు రూపేణా గ్రంథాలయాలకు జమ కావాల్సి ఉందన్నారు. ఈ సెస్సు రూ. కోట్లల్లో బకాయిలు పడటం వల్లన గ్రంథాలయాలు అభివృద్ధికి నోచుకోవడంలేదని తెలిపారు. గుంటూరు కార్పొరేషన్ నుంచి రూ.16 కోట్లు, జిల్లాలోని పురపాలక సంఘాలు, స్థానిక సంస్థల నుంచి మరో రూ.6 కోట్లు బకాయిలు ఉన్నాయన్నారు.


త్వరలో విజయవాడలో హ్యూమన్ గ్రంథాలయాలు..

హ్యూమన్ గ్రంథాలయాలు ఇప్పటి వరకు మెట్రోపాలిటన్ సిటీల్లో మాత్రమే ఉన్నాయని, త్వరలో విజయవాడలో ఏర్పాటు చేయనున్నామన్నారు. అంతేగాక రాష్ట్రంలోని 13 జిల్లా కేంద్రాల్లోని గ్రంథాలయాల్లో హ్యూమన్ గ్రంథాలయాలకు ఒక వింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. నవంబర్ 14 నుంచి 21 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు జరుగనున్నాయన్నారు. ఈ సారి పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో విద్యార్థులు, ఉపాధ్యాయులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందిస్తామని చెప్పారు. ఎక్కువ మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటే ఆ పాఠశాలలను ఎంపిక చేసి మొదటి మూడు స్థానాలు దక్కించుకున్న పాఠశాలలకు రూ. 50 వేలు, రూ.25 వేలు, రూ. 15 వేలు విలువ చేసే పుస్తకాలు అందిస్తామన్నారు. రాష్ట్రంలో మొత్తం 2,300 గ్రంథాలయాలు ఉన్నాయన్నారు. విద్యార్థి దశలో పిల్లలు టీవీలకు, సెల్‌ఫోన్లకు ఆకర్షితులై చిన్న తనంలోనే బీపీ, షుగర్, ఉబకాయం వంటి వాటి బారిన పడుతున్నారన్నారు. వారికి పాఠశాలలో, సెలవుల్లో గ్రంథాలయాల్లో పుస్తకాలు చదవడం అలవాటు చేయాలని తెలిపారు.



మాట్లాడుతున్న పి.పార్వతి

ఈ రెండు బొమ్మల మధ్య ఉన్న 5 తేడాలను గుర్తించండి



నాన్నా చెప్పవా?

శనిగ్రహపు వలయాలు ఎంత మందంగా ఉంటాయి?



మన సౌరమండలంలో భూమి తరువాత చాలా అందంగా కనిపించే గ్రహం శనిగ్రహమని కొందరు అంటుంటారు. ఈ గ్రహపు అందమంతా దీని వలయాల్లోనే ఉంది అనడంలో సందేహం లేదు. సౌరమండలంలో రెండవ అతి పెద్ద గ్రహమైన శని సూర్యుడి నుంచి సుమారు 887 కోట్ల మైళ్ల దూరంలో ఉంది. ఇది సూర్యుడి చుట్టూ ఒక పరిభ్రమణం పూర్తిచేయడానికి 291/2 సంవత్సరాల సమయం తీసుకుంటుంది. ఈ గ్రహపు వ్యాసం74,000 మైళ్లు. అది మన భూమి వ్యాసంకన్నా 9 రెట్లు ఎక్కువ. 95 భూగోళాల ద్రవ్యరాశితో ఉండే ఈ మహా గ్రహానికి సైజుకి తగినట్లుగానే 60కి పైగా ఉపగ్రహాలు కూడా ఉన్నాయి. శని గ్రహం చుట్టూ ఈ ఉపగ్రహాలేగాక ... ఓ చిన్న గులకరాయి సైజు మొదలుకొని ఓ పెద్ద ఇల్లంత సైజు దాకా ఉండే లక్షలాది శకలాలు కూడా పరిభ్రమిస్తూ ఉన్నాయి. గిర గిరా తిరుగుతూ ఉండే ఈ శకలాలన్నీ కలసి మనకు అందమైన వలయాల్లాగా కనిపిస్తుంటాయి. శని గ్రహం చుట్టూ కనిపించే ఈ వలయాల్లోని ఖగోళ శకలాలు అడ్డంగా 1,70,500 మైళ్లదాకా వ్యాపించి ఉంటే, నిలువుగా కేవలం 10 మైళ్ల మందంతో మాత్రమే ఉన్నాయి. గతంలో ఎన్నడో శని గ్రహానికి చెందిన ఉప గ్రహాల్లో రెండు గాని, లేదాఅంతకన్నా ఎక్కువగాని పరస్పరం ఢీ కొట్టుకోవడం వల్ల ఈ శకలాలు రూపొంది ఉండవచ్చని శాస్త్రజ్ఞులు భావిస్తున్నారు.

గుర్తించండి

కింద ఇచ్చిన బొమ్మల పేర్లు పక్కన ఇచ్చిన గళ్లలో ఎక్కడ ఉన్నాయో గుర్తించండి.

root
hike
nail
lizard
donkey
crayon
chicken
cracker

k	r	l	i	z	a	r	d	z
r	n	e	k	c	i	h	c	g
e	d	q	a	h	i	z	z	n
k	a	x	e	s	z	k	d	o
c	x	m	e	c	t	n	o	y
a	s	s	k	a	o	a	n	a
r	r	u	i	n	o	i	k	r
c	e	w	h	w	r	l	e	c
k	f	o	r	x	q	u	y	d

దారి చూపండి

క్యారట్ లోపలి నుంచి గేటు బయటికి రావడానికి అక్కడ ఉన్న మూడు దారుల్లో నుండి ఏ దారిలో రావాలో దారి చూపండి.





ఇక్కడ వస్తున్న వ్యక్తి పౌండ్ నుండి బయటకు వచ్చే దారి చూపండి.

మీకు తెలుసా?



ఢాకా నగరంలో చదరపు కిలోమీటర్‌కు 44,500 జనసాంద్రత ఉంటుంది. ఈ భూమిపై అత్యంత రద్దీగా ఉండే నగరం ఢాకా




ఈజిప్టుకన్నా సూడాన్‌లో ఎక్కువ పిరమిడ్‌లు ఉన్నాయి




ఆస్తిని కాపాడుకోవడంకోసం ఎవరినైనా చంపడానికి టెక్సాస్‌లో చట్టం అనుమతిస్తుంది

అంకెలు కలపండి.. రంగులు వేయండి



కింద ఇచ్చిన బొమ్మను రెండవ భాగం పూరించండి.



రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో ప్రయోగాత్మంగా సర్వేకు సంబంధించిన రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నారు. ఇందులో భాగంగా కలెక్టరేట్ కార్యాలయంలోని ల్యాండ్ అండ్ సర్వే కార్యాలయంలో ఏడీ కెజియా కుమారి ఆధ్వర్యంలో డిజిటల్ ల్యాబ్‌ను ఏర్పాటు చేశారు. దీంతో గ్రామంలోని ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన ఫీల్డ్ మ్యాపులు, డిజిటల్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతారు. తాజాగా 'మీ భూమి మీకోసం'కు సంబంధించి వెబ్ ల్యాండ్‌లో 10(1), 1బి ఉన్నట్లే, అన్‌లైన్‌లో విలేజి మ్యాపులభించడం దీని ప్రత్యేకత.

అన్‌సర్వే సెటిల్ విలేజీలపై
కసరత్తు

- గుంటూరు జిల్లాలో 20681.43 ఎకరాల గుర్తింపు
- విలేజి ప్లాన్, క్షేత్ర స్థాయిలో పరిస్థితులను సర్వే చేస్తున్న అధికారులు
- డిసెంబరు నాటికి పూర్తి చేసే దిశగా ప్రణాళిక
- గుంటూరు జిల్లాలో ప్రయోగాత్మకంగా 10 గ్రామాల్లో డిజిటల్ సర్వే

సాక్షి, అమరావతి బ్యూరో:

గుంటూరు జిల్లాలో ఎన్నో ఏళ్లుగా అపరిష్కృతంగా ఉన్న అన్‌సర్వే విలేజీలపై అధికారులు దృష్టి సారించారు. ఇప్పటికే గ్రామాల్లో భూములు సాగు చేసుకుంటున్న పలువురు రైతులు కలెక్టరేట్ కార్యాలయం చుట్టూ తిరుగుతూ పలుసార్లు న్యాయం చేయాలని వేడుకున్నారు. 1975 సంవత్సరం నుంచి ఈ సమస్య పెండింగ్‌లోనే ఉంది. భూములు సాగు చేసుకొంటున్న రైతులకు హక్కులు లేకపోవడంతో, పంట రుణాలతో పాటు ప్రభుత్వ పథకాల లబ్ధి పొందే వీలు లేకపోవడంతో, అక్కడ సాగు చేసుకుంటున్న లబ్ధిదారులు పలు ఇబ్బందులు పడ్డారు.ఈ నేపథ్యంలో ఈ సర్వేను ఎలాగైనా పూర్తి చేయాలని అధికారులు నిర్ణయించారు. ఈ సర్వే ద్వారా క్షేత్రస్థాయిలో ఉన్న భూమి వివరాలు, అనుభవదారులు వంటివి గుర్తించనున్నారు. దీనిద్వారా గుర్తించిన లబ్ధిదారులకు ప్రభుత్వం హక్కు పత్రాలను ఇచ్చే యోచనలో ఉన్నట్టు సమాచారం. జిల్లాలో పది గ్రామాల్లో అన్ సెటిల్డ్ సర్వే భూములు దాదాపు 20,681.43 ఎకరాలుగా ఉన్నట్టు అధికారులు గుర్తించారు. ఇందులో నూజెండ్ల మండలం కొండ్రపోలులో 2,304.06 ఎకరాలు, అచ్చంపేట మండలం కొంగటివారిపాలెంలో 1385.16 ఎకరాలు, నూజెండ్ల మండలంలోని నూజెండ్ల పల్లె, అగ్రహారంలలో 344.9 ఎకరాలు, కారంపూడి మండలంలోని సింగరుట్ల అగ్రహారం 3699.00 ఎకరాలు, నూజెండ్ల మండలం తిమ్మాపురంలో 1834 ఎకరాలు, బొల్లాపల్లి మండలంలోని గుమ్మనంపాడులో 5,966 ఎకరాలు, ఈపూరు మండలం అంగలూరులో 1260 ఎకరాలు, నూజెండ్ల మండలం వి.అప్పాపురం 2071 ఎకరాలు, నరసరావుపేట మండలం లింగంగుంట్లలో 1817.23 ఎకరాలు అన్ సర్వే భూములు ఉన్నట్టు అధికారులు తెలిపారు.



డిజిటలైజేషన్ ప్రక్రియలో నిమగ్నమైన రెవెన్యూ ఉద్యోగి

ప్రయోగాత్మకంగా డిజిటలైజేషన్

రాష్ట్రంలో ఏ జిల్లాలోనూ ఇంకా ఈ ప్రక్రియ అందుబాటులోకి రాలేదు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో దీనికి ప్రత్యేకంగా విభాగం ఏర్పాటు చేశారు. వీరు గ్రామంలోని ప్రతి సర్వే నంబరుకు సంబంధించిన ఫీల్డ్ మ్యాపులు ,డిజిటల్ చేసి ఆన్‌లైన్‌లో ఉంచుతారు. గ్రామంలో ఏదైనా సర్వే నంబరుకు సంబంధించి ఫీల్డ్ మ్యాపు లభించకపోతే దానిని రీ కన్‌స్ట్రక్షన్ చేసి, అప్‌డేట్ చేస్తున్నారు. ఈ డిజిటలైజేషన్ పూర్తయితే సరిహద్దు వివరాలతో పాటు, పొలాల్లో రాళ్లు తీసి వేసిన వెంటనే గుర్తించే అవకాశం ఉంది. దీని ద్వారా కొంతవరకు సర్వే సమస్యలు పరిష్కారం అయ్యే అవకాశం ఉంది.జిల్లాలో ఆన్‌లైన్‌లో విలేజ్ మ్యాప్‌లు డిజిటలైజేషన్ ఇప్పటికే పది గ్రామాల్లో పూర్తి చేశారు. గింజుపల్లి, పొనుగుపాడు కండ్రిక, రెంటపాళ్ళ, పెద్ద అగ్రహారం, చిన్న అగ్రహారం, పలుదేవర్లపాడు, కంతేరు మడుగు కండ్రిక, జూపాడు, ఉట్టిపాడు, పెదమద్దూరు, నరుకుళ్ళపాడు గ్రామాలు ఉన్నాయి.

సర్వే రికార్డులు డిజిటలైజేషన్

జిల్లాలో అన్ని సర్వే రికార్డులను డిజిటలైజేషన్ చేస్తున్నాం. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జిల్లాలో 10 గ్రామాలకు సంబంధించి సర్వే రికార్డులను డిజిటలైజేషన్ చేసి అన్‌లైన్‌లో ఉంచేందుకు సిద్ధం చేశాం. విలేజి మ్యాపులతో పాటు, అన్నిఫీల్డ్ మ్యాపులు అన్‌లైన్ అందబాటులో ఉంచేందుకు సర్వే సిబ్బంది కసరత్తు చేస్తున్నారు.

– క్రితికా శుక్లా, జాయింట్ కలెక్టర్

సనాతన ధర్మం విలువలు కాపాడుకోవాలి



గో-సంజీవి-ఆవులు-ఎడ్లు - సుళ్ళు- పుస్తకాలను ఆవిష్కరిస్తున్న మంత్రి మాణిక్యాలరావు

విజయవాడ కల్చరల్ : భారతీయ సనాతన ధర్మం విలువలు కాపాడుకోవాలని దేవాదాయ శాఖామంత్రి పైడికొండ మాణిక్యాలరావు వివరించారు. రైతునేస్తం పబ్లికేషన్స్ సంస్థ డాక్టర్ ములగలేటి శివరామ్ రచించిన గోసం-జీవిని, ఆవులు-ఎడ్లు-సుళ్ళు పుస్తకాల ఆవిష్కరణ సభ హోటల్ శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో శుక్రవారం నిర్వహించింది. పుస్తకాలను ఆవిష్కరించిన మంత్రి మాట్లాడుతూ నేటి యువత ఆధునిక సౌకర్యాలు, అలవాట్లు, ఇతర సంప్రదాయాల వైపు మొగ్గుచూపుతోందని ఆది దేశానికి, వ్యక్తులకు క్షేమకరం కాదన్నారు. ప్రభుత్వ పరంగా ప్రతి దేవాలయంలో గోశాలలు నిర్వహిస్తున్నామని. ప్రతి చిన్న దేవాలయంలోకూడా ఆవులను పోషించే కార్యక్రమం చేపట్టామన్నారు. సామాజిక, ఆధ్యాత్మికవేత్త సత్యవాణి మాట్లాడుతూ గోవు పరమ పూజ్యనీయమైదని వివరించారు. గోవు ప్రాధాన్యత యువతకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇస్కాన్ ప్రతినిధి కీర్తిరాజ్‌దాస్ మాట్లాడుతూ ఇస్కాన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా గోశాలలు, నిర్వహిస్తున్నామన్నారు. పుస్తక రచయిత డాక్టర్ ములగలేటి శివరాం దంపతులను మంత్రి ఘనంగా సత్కరించారు. ఉదయం రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు, గోఅభిమానులు, పశువైద్యులు అతిథులుగా ఒంగోలు జాతి పశుపోషకుల సమావేశం–ఒంగోలు జాతి అభివృద్ధిపై సదస్సును నిర్వహించారు.

ఏపీలో బీజేపీ బలోపేతానికి కృషి

మంత్రి మాణిక్యాలరావు



సమావేశంలో మాట్లాడుతున్న మాణిక్యాలరావు

భవానీపురం(విజయవాడ) : ఆంధ్రప్రదేశ్‌లో బీజేపీ బలపడే విధంగా కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు అన్నారు. సూర్యారావుపేటలోని భారతీయ జనతా పార్టీ నగర కార్యాలయంలో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అమిత్ షా పర్యటించిన ప్రతి రాష్ట్రంలో బీజేపీ అఖండ విజయం సాధించిం దన్నారు. అదే స్ఫూర్తితో ఈ నెల 28, 29, 30 తేదీల్లో విజయవాడలో జరుగనున్న అమిత్ షా పర్యటనను విజయవంతం చేయాలన్నారు. మాజీ మంత్రి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ అమిత్ షా నగరానికి వస్తున్న సందర్భంలో జరిగే ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశానికి అధ్యక్షత వహించిన యువమోర్చా రాష్ట్ర అధ్యక్షుడు ఎస్.విష్ణువర్ధనరెడ్డి మాట్లాడుతూ వేలాదిమంది యువకులతో గన్నవరం ఎయిర్‌పోర్ట్ నుంచి విజయవాడ వరకు బైక్ ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలకాలని కోరారు. సమావేశంలో సంఘటన కార్యదర్శి జి.రవీంద్రరాజు, యువమోర్చా జాతీయ కార్యవర్గ సభ్యుడు రమేష్‌నాయుడు, ప్రధాన కార్యదర్శులు దయాకర్ రెడ్డి, నీలకంఠం తదితరులు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కొనే సత్తా మనకు లేదు

అభిప్రాయం వెల్లడించిన పలువురు ఇంజినీరింగ్ నిపుణులు



వర్క్‌షాపులో మాట్లాడుతున్న ఇంజనీరింగ్ నిపుణుడు డాక్టర్ శీవల్స కొలధయార్

విజయవాడ : విపత్తులను ఎదుర్కొనే సత్తా భారతీయ నగరాలకు లేదని పలువురు నిపుణులు అభిప్రాయపడ్డారు. సీఆర్‌డీఏ కార్యాలయంలో శుక్రవారం అమృత యూనివర్శిటీ, ఏపీపీఆర్‌డీఏ సంయుక్తంగా ఏర్పాటుచేసిన అర్బన్ ఇంజినీరింగ్, కన్‌స్ట్రక్షన్ ఆటోమేషన్ అండ్ సస్టెయినబిలిటీ వర్క్‌షాపులో అర్బన్ ఇంజినీరింగ్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ రంగాల్లో నిష్ణాతులు ప్రసంగించారు. విపత్తుల నిర్వహణ, రవాణా గ్రీన్ కవర్, సస్టెయినబిలిటీ, కన్‌స్ట్రక్షన్, డిజైన్ రంగాల్లో భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న సవాళ్లను వర్క్‌షాపులో చర్చించారు. సివిల్ ఇంజనీరింగ్ నిపుణుడు డాక్టర్ శ్రీవల్స కొలాధయార్ మాట్లాడుతూ భారతీయ నగరాలు ఎదుర్కొంటున్న అతిపెద్ద విపత్తులలో వరదలు, భూకంపాలు ఉన్నాయన్నారు. ప్రమాదం చాలా ఎక్కువగా ఉన్నప్పటికి ఎదుర్కొనేందుకు దేశం సిద్ధంగా లేదన్నారు. భారతీయ నగరాల్లో విపత్తు పునరుద్ధరణపరంగా 10కు 4 రేటింగ్ మాత్రమే ఉందన్నారు. నగర ప్రణాళికలో ప్రజల భాగస్వామ్యం కచ్చితంగా ఉండడంతో పాటు, అన్ని వర్గాల ప్రజలు ఈ విపత్తులను తగ్గించేందుకు అత్యుత్తమ మార్గాలను తమ ప్రణాళికలో జోడించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ వర్క్‌షాప్‌లో పరిశ్రమ నిష్ణాతులు, విద్యావేత్తలు, సివిల్ ఇంజినీరింగ్ నిపుణులైనటువంటి డాక్టర్ స్పైరోస్ సౌకాంతాస్–పూర్వ ప్రొఫెసర్, ఏథెన్స్ యూనివర్సిటీ, గ్రీస్, ప్రీకాస్ట్, స్ట్రక్చరల్ ఇంజినీరింగ్‌లో ప్రపంచ ప్రసిద్ధ కన్సల్టెంట్ భాను గెజ్జల, ఫౌండర్ అండ్ ఎండీ, బిమ్‌గ్రా ఎఫ్ఎక్స్, స్వాతి పుచ్చలపల్లి , ఫౌండర్ డైరెక్టర్ టేర్రా విరిడిస్‌తో పాటు అమృత యూనివర్శిటీలో సివిల్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ అనిల్‌కుమార్ శర్మ, డాక్టర్ రాహుల్ టీఎం, డాక్టర్ ఎ.శివసేన రెడ్డి పాల్గొన్నారు.

దసరా ఉత్సవాలకు ఏర్పాట్ల పరిశీలన



ఇంద్రకీలాద్రి(విజయవాడ) : సెప్టెంబర్ 21వ తేదీ నుంచి ఇంద్రకీలాద్రిపై ప్రారంభమయ్యే దసరా ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్ల గురించి శుక్రవారం దేవస్థాన ఇంజినీరింగ్ విభాగం అధికారులు, పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాయింట్ సీపీ రమణకుమార్, డీసీపీ క్రాంతిరాణా టాటా, వెస్ట్ ఏసీపీ రామకృష్ణ, వన్‌టౌన్ సీఐ కాశీ విశ్వనాథ్‌లతో పాటు దుర్గగుడి ఈఈ భాస్కర్ ఆలయ ప్రాంగణంలో ఉత్సవాల ఏర్పాట్ల గురించి చర్చించారు.

ముగిసిన సేంద్రియ, నర్సరీ ఎక్స్‌పో

లబ్బీపేట(విజయవాడ) : ఉద్యానశాఖ ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ ఇనిస్టిట్యూట్ ప్రాంగణంలో నాలుగు రోజుల పాటు నిర్వహించిన సేంద్రియ నర్సరీ ఎక్స్‌పో శుక్రవారం ముగిసింది. ఈ ఎక్స్‌పోలో సేంద్రియ పంటల సాగు, నర్సరీ మొక్కలకు సంబంధించి 140 స్టాల్స్‌ను ఏర్పాటు చేసారు. సేంద్రియ పంటలసాగుకు అవసరమైన యంత్రపరికరాలకు సంబంధించిన స్టాల్స్‌ను ప్రదర్శనలో ఉంచారు. ఈ ప్రదర్శనను మంగళవారం రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి యనమల రామకృష్ణుడు ప్రారంభించగా, గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలపై అవగాహన

రాష్ట్రంలో ఉద్యాన పంటలను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన ఔత్సాహిక రైతులను ఇక్కడకు తీసుకువచ్చి వాటిపై అవగాహన కలిగించారు. ఇలా రాష్ట్రంలోని 13 జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో రైతులను ఉద్యానశాఖ ఆధ్వర్యంలో తీసుకు వచ్చారు.వారికి వివిధ రకాల పంటలను సాగుచేయడం ఎలా, వాటి ద్వారా లభించే ఆదాయం. ఇతర అంశాలపై అవగాహన కలిగించారు.

ఆకట్టుకున్న స్టాల్స్

సేంద్రియ నర్సరీ ఎక్స్‌పోలో కడియం, బెంగళూరు ప్రాంతాల నుంచి వచ్చిన నర్సరీ యాజమాన్యాలు ఏర్పాటుచేసిన స్టాల్స్ ఆకట్టుకున్నారు. వాటిలో విభిన్న రకాల గులాబీలతో పాటు ఇంటి అలంకరణ మొక్కలను కొనుగోలు చేసేందుకు నగర ప్రజలు అమితాసక్తి చూపారు. ఈ ప్రదర్శనను నాలుగు రోజుల పాటు ఉద్యానశాఖ కమిషనర్ చిరంజీవి చౌదరి పర్యవేక్షించగా, కాన్ఫడరేషన్ ఆఫ్ ఇండియన్ ఇండస్ట్రీ ప్రతినిధులు సైతం పాల్గొన్నారు. ఎక్స్‌పోలో ఉత్తమ ప్రదర్శనలకు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

పసుపు పంటకు తాటాకు తంట

కంకిపాడు(పెనమలూరు) :

వాణిజ్య పంటల్లో పచ్చబంగారం (పసుపు) సాగు ముఖ్యమైంది. ప్రస్తుత సీజన్‌లో పంట మొక్క దశలో ఉంది. ఈ దశలోనే పైరుకి తాటాకు తెగులు ఆశించింది. తెగులు ఉధృతి ఎక్కువైతే ప్రభావం పంట దిగుబడులపై పడుతుంది. సకాలంలో తెగులును గుర్తించి నివారణ చర్యలు తీసుకోవాలని

- మొక్కదశలోనే వ్యాపించిన తాటాకు తెగులు
- దిగుబడులపై రైతుల్లో ఆందోళన
- సస్యరక్షణ చర్యలతో తెగులు నివారణ సాధ్యం

సూచిస్తున్నారు కంకిపాడు ఉద్యాన శాఖ అధికారి పీ శ్రీలక్ష్మి. తెగులు నిర్మూలనలో నిర్లక్ష్యం కనబరిస్తే నష్టం తప్పదంటున్నారు. రైతులు చేపట్టాల్సిన చర్యలను ఆమె 'సాక్షి'కి వివరించారు.

జిల్లాలోని కంకిపాడు, పెనమలూరు, తోట్లవల్లూరు, మోపిదేవి, పలు లంక గ్రామాల్లోనూ, పశ్చిమ కృష్ణాలోనూ పసుపు సాగు చేపట్టారు. ఈ ఏడాది సుమారు ఐదు వేల ఎకరాలకు పైగా సాగు చేస్తున్నట్లు అంచనా. కసూ_రి, కడప, మైదుకూరు, టేకూరుపాడు, విత్తన రకాలను సాగుకు వినియోగించారు. పసుపు విత్తడం దాదాపుగా పూర్తయ్యింది. ప్రస్తుతం రెండు నెలల వయస్సు పంట పొలాల్లో ఉంది.

'తాటాకు' తెగులు..

ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో పంటను తాటాకు తెగులు ఆశించింది. అడపా దడపా కురుస్తున్న వర్షాలకు వాతావరణంలో తేమ శాతం నెలకొని ఉండటంతో తెగులు పైరును పూర్తిగా ఆశించి నష్టాన్ని కలిగిస్తోంది. పసుపు దుంప ఊరటానికి సిద్ధమవుతోంది. ఈ సమయంలో తెగులు ఆశించటం వలన పంట దిగుబడులు తగ్గే ప్రమాదం ఉంది. మొక్క దశలో పంట ఉండగానే తాటాకు తెగులు ఆశించటంతో రైతులు ఆందోళనకు చెందుతున్నారు.



కంకిపాడులో సాగులో ఉన్న పసుపు పంట, (ఇన్‌సెట్‌లో) పంటకు ఆశించిన తాటాకు తెగులు

నిర్లక్ష్యం చేయొద్దు



సాగు ప్రారంభ దశలోనే ఉంది. ఈ తరుణంలోనే పంటకు తాటాకు తెగులు ఆశించింది. నిర్లక్ష్యం చేస్తే తెగులు పంటను పూర్తిగా ఆశించే అవకాశం ఉంది. మొక్కలు చనిపోయి దిగుబడులు తగ్గుతాయి. పెట్టుబడులు నష్టపోయే ప్రమాదం ఉంది. రైతులు సకాలంలో నివారణ చర్యలు తీసుకుంటే, దిగుబడులు ఆశించిన మేరకు పొందేందుకు ఆస్కారం ఉంది.

– పీ శ్రీలక్ష్మి, ఉద్యాన శాఖ అధికారి, కంకిపాడు

తెగులు లక్షణాలు ఇవీ..

- ✔ తాటాకు తెగులును రైతులు ప్రాథమికంగానే గుర్తించాలి.
- ✔ పసుపు ఆకులుపై పసుపు రంగు మచ్చలు ఏర్పడి తరువాత అవి కాఫీ పొడి రంగులోకి మారుతాయి.
- ✔ వలయాలుగా ఆకులపై మచ్చలు ఏర్పడతాయి.
- ✔ ఉధృతి పెరిగే కొద్దీ తెగులు పూర్తిగా ఆకు మొత్తం వ్యాపిస్తుంది.
- ✔ తెగులు వ్యాప్తితో మొక్క ఎదుగుదలకు అవసరమైన పోషకాలు అందకుండా పోతాయి.
- ✔ క్రమేపి మొక్క ఎండిపోయి చనిపోతుంది.
- ✔ తెగులును సకాలంలో గుర్తించకపోతే నష్టం చాలా ఎక్కువగా ఉంటుంది. పంట దిగుబడులు గణనీయంగా పడిపోతాయి.

నివారణ ముఖ్యం..

సకాలంలో తెగులు ఉధృతిని గుర్తించి నివారణ చర్యలు చేపట్టాలి.

- ✔ తెగులు నివారణకు మాంకోజెబ్ 2.50 గ్రాములు పంటపై పిచికారీ చేసుకోవాలి.
- ✔ లేదా కార్బండిజమ్ 2.5 గ్రాములు లీటరు నీటిలో కలిపి పైరుపై పిచికారీ చేసుకోవాలి.
- ✔ పిచికారీ చేసిన మందు ఆకులను పట్టుకుని ఉండేలా గమ్ స్ప్రేయింగ్ చేసుకోవాలి. దీని ద్వారా తెగులును సమూలంగా నిర్మూలించుకోవచ్చు.
- ✔ ప్రతి 15 రోజులకో పర్యాయం పంటపై పిచికారీ చేసుకోవటం ద్వారా తెగులును పూర్తి స్థాయిలో నివారించుకోవటం సాధ్యమవుతుంది.
- ✔ తెగులు వ్యాప్తి చెందే పరిస్థితులు ఉన్నందున రైతులు ముందస్తుగానే సస్యరక్షణ చర్యలు చేపడితే పంటను కాపాడుకోవచ్చు.

నకిలీ ఇంజన్, టూటీ ఆయిల్ స్వాధీనం

భవానీపురం(విజయవాడ వెస్ట్) : నకిలీ ఇంజన్ ఆయిల్, టూటీ ఆయిల్ తయారు చేస్తున్న కంపెనీలపై టాస్క్‌ఫోర్స్, భవానీపురం పోలీసులు శుక్రవారం దాడులు చేశారు. స్థానిక దర్గా ప్లాట్స్‌లో కృష్ణలంకకు చెందిన సానికొమ్ము వెంకటరెడ్డి శ్రీవెంకటసాయి ఎంటర్‌ప్రైజస్ పేరుతో ప్యాకింగ్ చేస్తున్నాడు. అయితే అవన్నీ నకిలీలని సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ఏవీఆర్‌పీబీ ప్రసాద్ దాడి చేశారు. ఏసీపీ ప్రసాద్ మాట్లాడుతూ వాహనాలలో వినియోగించి తీసేసిన ఆయిల్ (మడ్డి ఆయిల్)ను ఆటోనగర్ తదితర ప్రాంతాల్లో కొనుగోలు చేసి, దాని రంగు మారేందుకు పౌడర్‌ను ఆ మడ్డి ఆయిల్‌లో కలుపుతున్నారని తెలిపారు. ఈ విధంగా తయారు చేసిన నకిలీ ఆయిల్‌ను తూర్పు గోదావరి జిల్లా, విశాఖకు సరఫరా చేస్తున్నారని చెప్పారు. రామకృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి ఈ కంపెనీలను నడుపుతున్నట్లు తేలింది. వెంకటరెడ్డి కంపెనీలో రూ.3.50 లక్షలు, రామకృష్ణారెడ్డి కంపెనీలో రూ.6 లక్షలు, తిరుపతిరెడ్డి కంపెనీలో రూ.2.50 లక్షల సరుకు (మెషనరీతో) స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు పరారీలో ఉన్నారు. కాగా గతంలో ఇదే ప్రాంతంలో నకిలీ ఇంజన్ ఆయిల్ తయారుచేసే కంపెనీపై పోలీసులు దాడిచేసి పట్టుకున్నారు. దాడుల్లో సీఐ శ్రీనివాసరావు, ఎస్ శ్రీనివాస్, ఏఎస్‌ఐ టి.వెంకటేశ్వరరావు, భవానీపురం పీఎస్ సీఐ కాగిత శ్రీనివాసరావు, ఎస్‌ఐ అబ్దుల్ సలాం పాల్గొన్నారు.



నకిలీ ఇంజన్ ఆయిల్‌ను పరిశీలిస్తున్న టాస్క్‌ఫోర్స్ ఏసీపీ ప్రసాద్

రాతి క్వారీల్లో నిబంధనలకు తిలోదకాలు

కంచికచర్ల(నందిగామ) : రాతి క్వారీల్లో అవకతవకలు బయటపడ్డాయని డైరెక్టర్ ఆఫ్ మైన్స్, సేఫ్టీ అధికారి విజయకుమార్ తెలిపారు. మండలం పరిటాల సమీపంలోని దొనబండ రాత్రి క్వారీలను శుక్రవారం తనిఖీ చేశారు. పరిటాలలో 97 రాతి క్వారీలున్నాయని వాటిలో ఎక్కువ శాతం నిబంధనలు ఉల్లఘించినట్లు పేర్కొన్నారు. క్వారీల్లో బ్లాస్టింగ్‌లకు సంబంధించిన మెటీరియల్‌లను ఆథరైజ్డ్ కలిగి ఉన్న లైసెన్స్‌దారుల నుంచి దిగుమతి చేసుకోవాలని, నైపుణ్యంతో కూడిన అనుభవం కలిగి సర్టిఫికెట్ కలిగి ఉన్న వ్యక్తితో బ్లాస్టింగ్ చేయించాలన్నారు. కేవలం 7 1/2 మీటర్ల మేర బ్లాస్టింగ్ చేయాలని, 20మీటర్ల పైబడి బ్లాస్టింగ్‌లు చేస్తున్నారని తెలిసిందన్నారు. బ్లాస్టింగ్ చేసే సమయంలో రూప్‌లకు అనుమతులు లేవని 6 ఎం.ఎం సైజ్ బెంచ్‌లను ఏర్పాటు చేయాలని అంతేకాకుండా వాహనం నడిచేందుకు కూడా మరో 6మీటర్ల బెంచ్‌లను ఏర్పాటు చేయాలన్నారు. బ్లాస్టింగ్ చేసే వ్యక్తి కొండ పైనుంచి కిందకు వచ్చేలా బెంచ్‌లను ఏర్పాటు చేయాలిగాని కిందనుంచి పైకి వెళ్లకూడదని అన్నారు. ముఖ్యంగా ఏఏ సమయాల్లో బ్లాస్టింగ్ చేసేది ముందుగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేయాలని, సమయపాలన కూడా పాటించాలని, బ్లాస్టింగ్ చేసే సమీపంలోని అందరికీ తెలియజేయాల్సి ఉందన్నారు. ప్రతి ఒక్క క్వారీకి మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్, మేట్లను నియమించాలని కాని ఏ ఒక్క క్వారీలో కూడా మేనేజర్‌లు లేరని తమ విచారణలో తేలిందన్నారు. అనుమతులు లేకుండా క్వారీలు నడిపితే రద్దు చేస్తామన్నారు. కార్మికులకు హెల్మెట్, స్టీల్‌తో కూడిన ప్రొటెక్షన్ బూట్లు, చేతులకు తొడుగులు, అంబులెన్స్‌లు కలిగి ఉండాలన్నారు. 97 రాతి క్వారీల్లో ఇప్పటికే 30 మంది కాంట్రాక్టర్‌లకు నోటీసులు ఇచ్చినట్లు చెప్పారు. నిర్వాహకుల నుంచి సరైన సమాధానం రాకుంటే తక్షణమే లైసెన్స్‌లను రద్దు చేస్తామని హెచ్చరించారు. అనంతరం క్వారీలోని కార్మికులను విచారించారు. తనిఖీలు చేసిన వారిలో మైన్స్ సేఫ్టీ డిప్యూటీ డైరెక్టర్లు ఏ రాంబాబు, ముఖేష్‌కుమార్ సిన్హా , సీనియర్ సర్వేయర్ శ్రీనివాస శర్మ, నందిగామ మైనింగ్ సర్వేయర్ శ్రీధర్, అసిస్టెంట్ జియాలజిస్ట్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

- కార్మికులకు అందుబాటులో లేని సేఫ్టీ మెజర్‌మెంట్స్
- క్వారీల్లో అనేక అవకతవకలు
- డైరెక్టర్ మైన్స్ సేఫ్టీ అధికారి విజయకుమార్



దొనబండా రాతి క్వారీలను పరిశీలిస్తున్న డైరెక్టర్ ఽ మైన్స్ సేఫ్టీ అధికారి విజయకుమార్, కమిటీ సభ్యులు

సాగునీటి కోసం ఆందోళన వద్దు

- నేటి నుంచి కేఈబీ కెనాల్‌కు 1200 క్యూసెక్కులు
- సబ్సిడీపై ఇంజన్లు, రెయిన్ గన్లు అందజేత
- జిల్లాలో లక్ష గృహ నిర్మాణాలు
- కలెక్టర్ లక్ష్మీకాంతం

పులిగడ్డ(అవనిగడ్డ) : సాగునీటి కోసం రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, నేటి నుంచి కేఈబీ కెనాల్‌కు అదనంగా 1,200 క్యూసెక్కుల సరఫరా చేస్తున్నట్లు కలెక్టర్ బి.లక్ష్మీకాంతం చెప్పారు. మండల పరిధిలోని పులిగడ్డలో ఇరిగేషన్ అతిథిగృహంలో కలెక్టర్ శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. జిల్లాలో 2.75 లక్షల హెక్టార్లో వరి సాగు లక్ష్యం నిర్దేశించుకోగా ఇప్పటి వరకూ 85 శాతం వరినాట్లు వేసినట్లు చెప్పారు. నిన్నటి వరకూ కేఈబీ కెనాల్‌కు 8వేల క్యూసెక్కులు సాగునీటిని సరఫరా చేయగా, 9,200 క్యూసెక్కులకు పెంచినట్లు చెప్పారు. సాగునీటి ఎద్దడి దృష్ట్యా ఆయిల్ ఇంజన్లపై ఆంక్షలు విధించలేదని చెప్పారు. సాగునీటి ఇబ్బందులుంటే, రైతులు ముందుకొస్తే సబ్సిడీపై ఆయిల్ ఇంజన్లు, రెయిన్‌గన్లను సరఫరా చేసేందుకు సిద్ధంగా ఉన్నట్టు కలెక్టర్ చెప్పారు. పంట కాలువల్లో ఎక్కడా సాగునీటిని నిల్వ చేయొద్దని, సాగునీటి సరఫరాను పర్యవేక్షించేందుకు ఈఈతో కూడిన ప్రత్యేక బందాలను నియమించామన్నారు. డీఈలు ప్రతిరోజూ సాగునీటి సరఫరా పరిస్థితిని తనకు తెలియజేసేలా చర్యలు తీసుకున్నామని చెప్పారు. జిల్లాలో ఎన్‌టీఆర్ గృహ నిర్మాణ పథకం ద్వారా లక్ష గృహనిర్మాణాలు చేపట్టేందుకు ప్రత్యేక ప్రణాళికను సిద్ధం చేసినట్టు కలెక్టర్ చెప్పారు. ఆయన వెంట ఆర్డీఓ సాయిబాబు ఉన్నారు.

నేడు ఫొటోగ్రఫీ డే సందర్భంగా..

దివ్య 'యోగం'



తపస్సు చేసే యోగుల తల చుట్టూ ఓ దివ్య తేజస్సు సాక్షాత్కరిస్తుందంటారు. విజయవాడ కృష్ణానది వద్ద యోగా సాధన చేస్తున్న వీరి చుట్టూ కూడా సూర్యుడు ఇలా వెలుగు చక్రాన్ని సృజించాడు. ఫొటో : వీరభగవాన్ తెలగరెడ్డి, విజయవాడ

ఏమని వర్ణించనూ..



సుప్రభాత సూర్యకిరణాలు తాకి మేఘాలు బంగారు వర్ణంలో మెరిసిపోతుండగా, 'ఇదిగో వస్తున్నా..' అంటూ సూర్యుడు కొబ్బరి చెట్ల చాటు నుంచి నెమ్మదిగా సాక్షాత్కరించాడు. విజయవాడలో కనిపించిన అరుదైన చిత్రమిది.. ఫొటో : రూబెన్, బెసాలియెల్, విజయవాడ

గువ్వల గ్రూప్ మీటింగ్



గువ్వలు గ్రూప్ మీటింగ్ పెట్టుకుంటున్నట్టుగా ఉంది కదూ ఈ చిత్రం చూస్తుంటే.. మచిలీపట్నంలో ఓ చెట్టుపై కనిపించిన ఈ ఫొటో పక్షుల్లో ప్రేమానురాగాలకు చిహ్నంగా నిలిచింది. ఫొటో : అజీజ్, మచిలీపట్నం

జాబిల్లి.. ఒక్కటై రావాలి



కారుమబ్బుల కౌగిలిలో, అంబరం సంబరపడుతున్న వేళ.. నెలరాజు నిండైన రాకతో ఈ పిట్టలు పరవశించిపోయాయి. పసందైన రేయిలో కదలాడుతున్న చిరుగాలిలో ఒక్కటిగా ఆటలాడుకున్నాయి. ఫొటో : కందుల చక్రపాణి, విజయవాడ



జీవన పోరాటం.. ఆకలి ఆరాటం..


ఒకరిది జీవన పోరాటం.. మరొక జీవిది ఆకలి కోసం ఆరాటం.. పొట్టకూటి కోసం ఈ మత్స్యకారుడు ప్రమాదకర ప్రాంతంలో చేపల కోసం ఆశగా వెతకగా, పొట్ట నింపుకునేందుకు ఒక్క చేపయినా దొరక్కపోదా.. అంటూ ఆ శునకం ఆర్తిగా చూసింది. ఇబ్రహీంపట్నం ఫెర్రి వద్ద కనిపించిన దృశ్యమిది. ఫొటో : మను విశాల్, విజయవాడ

ఆర్తి.. తీరె దాహార్తి



మినరల్ వాటర్ లేనిదో దాహం తీరదనుకుందో ఏమో ఈ కోతి.. ఎక్కడి నుంచో ఓ బాటిల్ తెచ్చి దాహార్తి తీర్చుకుంది. విజయవాడలో ఓ చెట్టు నీడన కనిపించిన చిత్రమిది.

ఫొటో : విజయకృష్ణ, విజయవాడ



డైనోసార్ర్ర్ర్...

చూస్తుంటే అభయారణ్యం వదిలి జనారణ్యంలోకి డైనోసర్ వచ్చినట్టుంది కదూ.. అయితే, మీరు పొరబడినట్టే. భవానీపురంలోని సైన్స్ సెంటర్‌లో ఏర్పాటుచేసిన విగ్రహం ఇది. నిజంగా డైనోసర్‌లా ఉంది కదూ..

ఫొటో : కిషోర్, విజయవాడ

ఫాస్టెస్ట్ రన్నర్‌గా మణికందరాజ్



విజయవాడ స్పోర్ట్స్ : ఆల్ ఇండియా రైల్వే ఫాస్టెస్ రన్నర్‌గా మణికందరాజ్ నిలిచారు. విజయవాడ డివిజన్ ఉద్యోగైన మణికందరాజ్ తిరుచ్చి (తమిళనాడు)లో ఈనెల 17 నుంచి 19వ తేదీ వరకూ జరిగిన ఆల్ ఇండియా రైల్వే అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ 100 మీటర్ల పరుగులో 10.30 సెకన్ల వ్యవధిలో లక్ష్యాన్ని చేరుకుని చాంపియన్‌గా నిలిచాడు. ఆల్ ఇండియా రైల్వేస్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్‌లో వరుసగా ఐదోసారి ఫాస్టెస్ట్ రన్నర్‌గా నిలవడం విశేషం. అలాగే, దక్షిణ మధ్య రైల్వేకు ప్రాతినిధ్యం వహించిన మణికందరాజ్ 4–100 మీటర్ల రిలేలో కూడా రజత పతకం సాధించాడు. ఈ సందర్భంగా మణిఖంద రాజ్‌ను డీఆర్ఎం ఆర్.ధనుంజనేయులు, ఏడీ ఆర్ఎం కె.వేణుగోపాలరావు, స్పోర్ట్స్ ఆఫీసర్ ఎస్ఆర్ గాంధీ, డివిజనల్ స్పోర్ట్స్ వెల్ఫేర్ ఇన్ స్పెక్టర్ ఎన్.అర్జునరావు అభినందించారు. ఇదే చాంపియన్‌షిప్‌లో విజయవాడ డివిజన్ అథ్లెట్లు కేఎన్‌బీవీ చైతన్య, సౌమ్య, అఖిల, కార్తీక పాల్గొన్నారు.

క్రీడలతో ఆరోగ్యానికి భరోసా

- శాప్ ఓఎస్‌డీ పి.రామకృష్ణ
- ముగిసిన ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ బ్యాడ్మింటన్, టీటీ పోటీలు



విజేతలకు బహుమతి ఇస్తున్న శాప్ ఓఎస్‌డీ రామకృష్ణ

విజయవాడ స్పోర్ట్స్ : నిత్యం పని ఒత్తిడిలో ఉండే ఉద్యోగులు క్రీడల్లో పాల్గొంటే వారి ఆరోగ్యంపై భరోసా ఉంటుందని స్పోర్ట్స్ అథరిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (శాప్) ఓఎస్‌డీ పి.రామకృష్ణ అన్నారు. రెండు రోజులుగా స్థానిక దండమూడి రాజగోపాలరావు ఇండోర్ స్టేడియంలో జరిగిన ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీల ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న రామకృష్ణ పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయస్థాయి ఎల్ఐసీ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. అధ్యక్షత వహించిన ఎల్ఐసీ సౌత్ సెంట్రల్ జోన్ రీజనల్ మేనేజర్ కేవీపీపీ నర్సింహం ప్రసంగించారు. మచిలీపట్నం డివిజన్ మార్కెటింగ్ మేనేజర్ డీఆర్‌కేఆర్ శివరామ్, పీఅండ్ ఐఆర్ మేనేజర్ ఎల్.తారకరామ్, ఎస్.రామనాథ్‌బాబు పాల్గొన్నారు. పోటీలకు చీఫ్ రిఫరీలుగా టి.కృష్ణప్రసాద్, బి.శ్రీనివాస్ వ్యవహరించారు.

విజేతలు వీరే..

బ్యాడ్మింటన్ పురుషుల విభాగంలో కె.కిషోర్‌కుమార్ (హైదరాబాద్), ఎన్.నాగవినాయక్ (హైదరాబాద్), మహిళల్లో కె.శ్రీదేవి (హైదరాబాద్), కేఎల్ జ్యోతి (మైసూర్) వరుసగా మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. టేబుల్ టెన్నిస్ పురుషుల విభాగంలో ఎస్ఎస్ కనాడే (బెల్గాం), ఏవీఎస్ సింగరాజు (రాజమండ్రి), మహిళల విభాగంలో సీఎం దస్తాని (హైదరాబాద్), యు.అనిత (ఉడిపి) వరుసగా మొదటి రెండు స్థానాలు పొందారు. వీరితో పాటు మరో 23 మంది క్రీడాకారులు జాతీయ స్థాయికి అర్హత సాధించారు.

'సాక్షి' ఆధ్వర్యంలో భీమవరంలో క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక



భీమవరం: క్షత్రియ వధూవరుల వివాహ పరిచయ వేదిక సెప్టెంబర్ 3వ తేదీన భీమవరంలోని శ్రీ అల్లూరి సీతారామరాజు సేవా సమితి, A.S.R. నగర్, భీమవరంలో నిర్వహించనున్నారు. క్షత్రియ సామాజిక వర్గంలో వివాహ సంబంధాలు చూసుకోవడం సులభతరం చేయడానికి ఈ పరిచయ వేదిక మీకు ఎంతో ఉపయోగకరం. తమ పిల్లల వివాహ సంబంధాల కోసం ఈ వేదికలో పాల్గొనాలనుకునే తల్లిదండ్రులు ఆగస్టు 29వ తేదీలోపు సాక్షి కార్యాలయంలో వధూవరుల వివరాలు, ఫొటోతోపాటు రూ. 1300/–లు చెల్లించి నమోదు చేసుకోవలెను. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారికి వధూవరుల ఫొటో, వివరాలతో ఉన్న **CD** అందజేయబడుతుంది. మరిన్ని వివరాలకు సంప్రదించవలసిన **ఫోన్ నంబరు: 9010203717.**

'సాక్షి' ఏజెంట్‌గా చేరండి... ఆర్థికంగా ఎదగండి...
భాగస్వామ్యమునకు ఇదే మా ఆహ్వానం
పత్రికలో... వార్తల సేకరణ మరియు ప్రచురణ ఒక ఎత్తయితే..
ఆ పత్రికను జనం చెంతకు చేర్చడము మరో యజ్ఞం...
నియమ నిబంధనలు :
1) డిపాజిట్ రుసుము చెల్లించగల స్తోమత కలిగి ఉండాలి.
2) స్థానికులు అయి ఉండాలి. 3) ప్రతి నెలా బిల్ సక్రమంగా చెల్లించగలగాలి.
4) పేపర్ ఆలస్యము లేకుండా చందా దారులకు అందజేయగలగాలి.
ఫోన్ : 1800 270 1083 (ఉ. 7.00 గం.ల నుండి రా॥ 8.00 గం.ల వరకు)
వివరాల కొరకు పైన ఇవ్వబడిన ఫోన్ నెంబర్ ద్వారా మమ్మల్ని నేరుగా సంప్రదించండి.
థర్డ్ పార్టీల ద్వారా పంపబడిన అప్లికేషన్స్ స్వీకరించబడవు.
ఈ ప్రకటన ! ఏజెన్సీ ప్రాతినిధ్యం లేని ప్రాంతాలకు మాత్రమే...

కృష్ణాజిల్లా | శనివారం | ఆగస్టు | 19 | 2017
సాక్షి

అభయమేదమ్మా..



వందలాది మంది అధికారులు.. పదుల సంఖ్యలో సీసీ కెమెరాలు.. నిత్యం పర్యవేక్షించే సెక్యూరిటీ నిఘా..

ఇంతమంది ఉన్నా దుర్గగుడి భద్రత ప్రశ్నార్థకంగా మారిందా..? అంటే అవుననే అనిపిస్తుంది. దుర్గగుడి వంటశాల నుంచి ఓ ప్రైవేట్ వివాహానికి వందమందికి సరిపడా భోజనం అక్రమంగా సరఫరా అయ్యింది. ఏ సెక్యూరిటీ అధికారి ఇదేంటని ప్రశ్నించకుండానే కొండ దాటింది. చివరికి సీసీ కెమెరాల్లో ఈ విషయం బయటపడింది. దీని వెనుక కథ ఎలా ఉన్నా.. ప్రస్తుతం భక్తుల భద్రతపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఓ వంటశాలకే పటిష్ట నిఘా పెట్టలేని అధికారులు భక్తులను ఏం కాపాడతారనే అనుమానాలు కలుగుతున్నాయి.

- దుర్గగుడి అధికారులూ.. భద్రతపై దృష్టిపెట్టండి
- వంటశాలపైనే నిఘా లేదు.. భక్తుల మాటేంటి?
- సెక్యూరిటీ సిబ్బంది ఎంతవరకు పనిచేస్తున్నారు?
- మధ్యాహ్నం ఒంటిగంట తరువాత పరిస్థితి ఏంటి?

ఇంద్రకీలాద్రి (విజయవాడ పశ్చిమ) : దుర్గగుడిపై నిఘా నేత్రాలు మసకబారుతున్నాయి. అమ్మ సన్నిధిలో భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు దేవస్థానం భారీగా సీసీ కెమెరాలు ఏర్పాటుచేసినా అక్రమాలు ఏమాత్రం ఆగట్లేదు. ఎస్‌పీఎఫ్ సిబ్బంది, పోలీసులతో పాటు ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బంది 24 గంటలూ విధులు నిర్వహిస్తుంటారు. ఏటా భద్రత ఏర్పాట్లకు దేవస్థాన అధికారులు రూ.కోట్లలో వెచ్చిస్తున్నారు. అయినా అంతా మొక్కుబడి తంతుగానే సాగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. భక్తుల నగలు, నగదు క్యూలైన్‌లో చోరీకి గురవుతున్నా అడ్డుకట్ట వేయలేని పరిస్థితి. తాజాగా అమ్మవారి నివేదనలు తయారుచేసే వంటశాలలో బయట ఓ వివాహ వేడుకకు వంటలు సిద్ధంచేసి పంపిన ఘటన చర్చనీయాంశమైంది. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న అనేక వ్యవహారాల్లో దేవస్థాన సిబ్బందితో సెక్యూరిటీ మిలాకత్ కావడం వల్లే ఇలా జరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

క్యూలైన్‌లో తనిఖీలు నిల్

అమ్మవారి దర్శనానికి నిత్యం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. ప్రతి భక్తుడినీ మెటల్ డిటెక్టర్ ద్వారానే క్యూలైన్‌లోకి అనుమతిస్తారు. ఆ భక్తుడి వెంట తెచ్చుకునే సామగ్రిని హ్యాండ్ డిటెక్టర్‌తో తనిఖీ చేయాలి. అయితే, కేవలం ఉదయం నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకూ మాత్రమే క్యూలైన్‌లో తనిఖీలు చేస్తారు. ఆ తరువాత సెక్యూరిటీ సిబ్బంది కనిపించరు. ఎక్స్ సర్వీస్‌మెన్ నిర్వహించే ఈ విధులకు తగినంత మంది సిబ్బందిని నియమించడంలో అలయ అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారు. గతంలో అమ్మవారి ఆలయానికి వచ్చేందుకు నాలుగైదు మార్గాలు ఉండగా, ప్రస్తుతం మహామండపం మీదుగానే రాకపోకలు సాగించాల్సి ఉంది. అయినా సరే.. దేవస్థాన అధికారులు తనిఖీల విషయంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థంకాని పరిస్థితి.

నిత్యం చోరీలే..

భక్తులు అమ్మవారిని దర్శించుకోకుండానే నిలువు దోపిడీ సమర్పించుకోవాల్సి వస్తోంది. భక్తులు తమ నగదు, నగలను హ్యాండ్‌బ్యాగ్‌లలో భద్రపరుచుకున్నా వాటిని చాకచక్యంగా చోరీకి పాల్పడే ముఠాలు ఆలయ ప్రాంగణంలో తిరుగుతున్నా అటు పోలీసులు గానీ, ఇటు సెక్యూరిటీ సిబ్బంది గానీ పట్టించుకున్న దాఖలాలు లేవు. శుక్రవారం, పండుగ రోజుల్లో పర్సులు, నగదు చోరీలు జరుగుతూనే ఉన్నాయి.

సీసీ కెమెరాలు ఉన్నా.. ఉపయోగం సున్నా..

ఆలయంలో మొత్తం 70 సీసీ కెమెరాలు ఉన్నాయి. వీటిని నిరంతరం పర్యవేక్షించాల్సిన సిబ్బంది అలసత్వంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. 20 మంది హోంగార్డులు, మరో 80 మంది ప్రైవేట్ సెక్యూరిటీ విధులు నిర్వహిస్తున్నారు. అయితే, ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందిలో అనేక మందిని పలు విభాగాల్లో పనుల కోసం ఉపయోగిస్తున్నట్లు తెలుస్తోంది.

హంసలదీవి సాగరతీరం శుక్రవారం సాయంత్రం సినీసంద్రమై ఎగసిపడింది. ఇటీవల విడుదలైన 'జయ జానకి నాయక' చిత్ర విజయోత్సవం ఇక్కడ అంగరంగ వైభవంగా నిర్వహించారు. దర్శకుడు బోయపాటి శ్రీను, నిర్మాత మిర్యాల రవీంద్ర రెడ్డి పర్యవేక్షణలో చిత్రం విజయోత్సవ సంబరాలను అభిమానుల కేరింతల మధ్య జరిపారు. హీరో బెల్లంకొండ సాయిశ్రీనివాస్ పాల్గొని తనదైనశైలిలో డైలాగులు చెప్పి అందరినీ ఆకట్టుకున్నారు. హీరోయిన్ ప్రగ్యా జైస్వాల్ తన అందచందాలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. నటుడు జగపతిబాబు ఉద్వేగ భరితంగా ప్రసగింస్తూ ప్రేమ కంటే పరువే ముఖ్యమంటూ చెప్పిన డైలాగ్‌కు అభిమానులు చప్పట్ల వర్షం కురిపించారు. ఈ సినిమాలో నటించిన వాణీవిశ్వనాథ్, తరుణ్ అరోరా, నందు, జయప్రకాష్, సుబ్రహ్మణ్యం, భరణి ఈ వేడుకలో పాల్గొన్నారు. తొలుత చిత్ర యూనిట్‌కు అభిమానులు పూలవర్షంతో స్వాగతం పలికారు. శాసన సభ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్, కలెక్టర్ లక్ష్మీకాంతం, ఎస్పీ త్రిపాఠి.. నటుల పేర్లుతో ప్రత్యేకంగా ముద్రించిన జ్ఞాపికలను వారికి అందించారు.

– కోడూరు (అవనిగడ్డ)

మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం. పక్కన బోయపాటి శ్రీను, బుద్ధప్రసాద్, బెల్లంకొండ శ్రీను





వాణీ విశ్వనాథ్



నటుడు భరణి



సెల్ఫీ.. సెల్ఫీ..

వైభవంగా వేడుక

అభివాదం చేస్తున్న హీరో బెల్లంకొండ శ్రీను

అభిమానులకు జగపతిబాబు అభివాదం

ఛాయాచిత్రాలే భవితకు శాసనాలు



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం

భవానీపురం (విజయవాడ పశ్చిమ) : ఛాయాచిత్రాలే భావితరాలకు శాసనాలుగా నిలుస్తాయని శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. ఫొటోగ్రాఫర్లు తాము తీసిన ఛాయాచిత్రాలను అకాడమి సాయంతో భద్రపరిస్తే వారి తరువాత వచ్చేవారికి ఉపయోగపడతాయని చెప్పారు. ఏపీ ఫొటోగ్రఫీ అకాడమికి ప్రభుత్వం తోడ్పాటునందిస్తుందన్నారు. ఏపీ ఫొటోగ్రఫీ అకాడమీ స్వర్ణోత్సవాల సందర్భంగా శుక్రవారం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొని ప్రసంగించారు. భవిష్యత్‌లో తెలుగు ఛాయాచిత్రకారులకు పద్మశ్రీ అవార్డు

శాసనసభ ఉప సభాపతి మండలి బుద్ధప్రసాద్

రావాలని ఆకాంక్షించారు. నరసాపురం ఎంపీ గోకరాజు గంగరాజు మాట్లాడుతూ ఛాయాచిత్రాలు లేకపోతే వెయ్యేళ్లు వెనుకబడి ఉండేవారమన్నారు. ప్రస్తుతం ఫొటోగ్రఫీ ఎంతో ప్రాముఖ్యత సంతరించుకుందని చెప్పారు. కళాశాలల్లో, యూనివర్శిటీల్లో ఫొటోగ్రఫీ ఓ కోర్సుగా ప్రవేశపెడితే యువత ఉపాధికి దోహదపడుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి సీఈవో విజయభాస్కర్ మాట్లాడుతూ కాలప్రవాహాన్ని కొన్ని క్షణాలపాటు శాశ్వతం చేసేది ఛాయా చిత్రాలేనన్నారు. అకాడమి ప్రధాన కార్యదర్శి తమ్మా శ్రీనివాసరెడ్డి అకాడమీ గురించి వివరించారు.




అవార్డు గ్రహీతలతో బుద్ధప్రసాద్, గోకరాజు గంగరాజు తదితరులు

అవార్డుల ప్రదానం

ఈ సందర్భంగా అకాడమీ కోశాధికారి రావూరి విజ్ఞానశర్మకు 'హానరరీ ఫెలో ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫొటోగ్రఫీ అకాడమి అవార్డు–2017'ను, పద్మశ్రీ టి.కాశీనాథ్ మెమోరియల్ అవార్డును ఐఐపీసీ ఫౌండర్ డాక్టర్ ఓపీ శర్మకు, దత్తా కోప్‌కార్ మెమోరియల్ అవార్డును ఏపీఏ వైస్ ప్రెసిడెంట్ ఎం.రవీంద్రనాథ్‌కు, డాక్టర్ భగవాన్‌దాస్ మెమోరియల్ అవార్డును కె.విశ్వేందర్‌రెడ్డికి ప్రదానం చేశారు. కార్యక్రమంలో మాలక్ష్మి గ్రూప్ చైర్మన్ వై.హరిశ్చంద్రప్రసాద్, సీసీవీఏ సీఈవో ఈమని శివనాగిరెడ్డి, అకాడమీ అధ్యక్షుడు ఎం.వెంకటేశ్వరరావు, ఆంధ్ర ఆర్ట్స్ అకాడమీ ప్రధాన కార్యదర్శి గోళ్ల నారాయణరావు పాల్గొన్నారు.



50ఏళ్ల కిందట ఫిలిం కెమెరాతో తీసిన ఛాయాచిత్రం



ఆనంద యోగం



ఉచిత శిక్షణ శిబిరంలో యోగాసాధన

- దశాబ్దాలుగా ఉచిత యోగా శిక్షణ
- ఇప్పటివరకు 20వేల మందికి..
- ప్రత్యేకంగా నిలుస్తున్న నరసరావుపేటలోని శ్రీవెంకటేశ్వర యోగా సేవా కేంద్రం

నరసరావుపేట ఈస్ట్ : యోగా.. ఇప్పుడు ప్రపంచదేశాల్లో ఈ మాట మార్మోగిపోతోంది. ఆరోగ్యమంతమైన జీవనానికి ఇది చక్కటి మార్గం. ప్రస్తుతం అందరి దృష్టిని ఆకర్షిస్తున్న యోగాను దశాబ్దాలుగా ఉచితంగా నేర్పిస్తున్నారు. శ్రీవెంకటేశ్వర యోగ సేవా కేంద్రం ఆధ్వర్యంలో నరసరావుపేటలోని శ్రీపట్టాభిరామస్వామి వారి దేవాలయంలో ఈ యోగాభ్యాసం జరుగుతోంది. ఎనిమిదేళ్ల నుంచి 80 సంవత్సరాల వరకూ అందరూ ఇక్కడ యోగా ఉచితంగా నేర్చుకుంటున్నారు. మంగళగిరి కేంద్రంగా యోగాచార్యులు ఆతుకూరి వెంకటేశ్వర యోగ గురూజీ ఆధ్వర్యంలో 1944లో ఇది ఏర్పాటైంది. నరసరావుపేటలో ఇప్పటివరకు 136 శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఒక్కో శిక్షణా శిబిరం 28 రోజుల పాటు జరుగుతుంది. ఈ శిబిరంలో 42 రకాల ఆసనాలు, ప్రాణాయామం, యోగ ముద్రలు, ఆరోగ్య సూత్రాలు, ఆధ్యాత్మిక ఉపదేశాలు ఇస్తారు. దీర్ఘకాలిక రోగాలతో బాధపడే వారికి ఇక్కడ నేర్పించే యోగా ద్వారా ఉపశమనం కూడా లభించింది.

ఇక్కడ నేర్పించేవి..

ఉచిత యోగా శిక్షణలో యోగసనాలు, ప్రాణాయామం, ధ్యానం, ఆధ్యాత్మిక ప్రసంగాలు ఉంటాయి. శరీరం సమస్థితిలో ఉంటూ మనసు చెప్పిన అంశాన్ని తూచా తప్పకుండా పాటించేలా వివిధ రకాల ఆసనాలు నేర్పుతారు. ఈ ఆసనాల ద్వారా శారీరక రుగ్మతలను రూపుమాపే అవకాశం ఉంది. కంటిచూపు, థైరాయిడ్ లోపం, షుగర్ వ్యాధి, కీళ్ల నొప్పులు, వెన్నునొప్పి తదితర దీర్ఘకాలిక రోగాలను సైతం యోగసనాల ద్వారా నయం చేసుకోవచ్చు. ఒత్తిడిని తట్టుకునే శక్తితో పాటు దాదాపు 60 రకాల వ్యాధుల నుంచి విముక్తి పొందే అవకాశం ఉంది. ఇప్పటివరకు దాదాపు 20వేల మందికిపైగా ఈ కేంద్రం ద్వారా శిక్షణ పొందారు.

ప్రతి సమస్యకు యోగాతో పరిష్కారం

మంగళగిరి యోగ కేంద్రంలో ఆవాస యోగ శిక్షణ తీసుకుని పట్టణంలోని కేంద్రాన్ని నిర్వహిస్తున్న కూనిశెట్టి వెంకటజనార్ధన గురూజీ ఎందరికో మార్గదర్శకంగా నిలిచారు. ఇక్కడి 14వ బ్యాచ్ సమయంలో తన భార్యను శిబిరంలో చేర్పించేందుకు వచ్చిన గురూజీ యోగా పట్ల ఆసక్తితో శిక్షణ తీసుకుని, 26వ బ్యాచ్ నాటికి తానే యోగా గురువై.. 110కి పైగా ఉచిత శిక్షణా శిబిరాలు నిర్వహించారు. ఉత్తమమైన జీవనానికి యోగ సాధన అత్యుత్తమ మార్గమని ఆయన చెబుతారు. శిబిరానికి హాజరయ్యే ప్రతి ఒక్కరూ ఏదో ఒక సమస్యను తన దృష్టికి తీసుకు వస్తారని, శిబిరం ముగిసే నాటికి దాని నుంచి విముక్తి పొందుతారని ఆయన పేర్కొన్నారు. – కూనిశెట్టి వెంకటజనార్ధన్ గురూజీ